VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

700725

రవి ఆర్ట్ థియేటర్సు వారి రక్తకన్నీరు
23-11-60 విజయవాడ
షహెన్‌షా మహల్‌లో
25-11-60 మొదలు
గుంటూరు [illegible]గారి హాలులో
వివరములకు రవి ఆర్టు థియేటర్సు,
89/2 గోపాలరెడ్డిరోడ్ విజయవాడ 2

విశాలాంధ్ర

6 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 193
సంపుటి 10] విజయవాడ * 23 నవంబరు 1960 బుధవారం * సంచిక [236

గుణము [illegible] ఉపయోగించు
సంజీవ [illegible]
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
నరముల బలవృద్ధి టానిక్
ఆరోగ్యమును వృద్ధిపరచును
[illegible]

'నిరాయుధీకరణే నేటి ప్రపంచంలో అత్యావశ్యక సమస్య'

విదేశ వ్యవహారాలపై లోక్‌సభ చర్చను ఆరంభిస్తూ ప్రధాని నెహ్రూ ప్రసంగం

నెహ్రూ-చౌ-ఎన్‌లైల సమావేశం జరిగే ఆశలేదు:

బర్మా ప్రధాని యూనూ ప్రకటన

రంగూన్, నవంబరు 21

వచ్చే జనవరి మాసంలో జరిగే బర్మా స్వాతంత్ర్య దినోత్సవాలసందర్భంలో భారత-చైనా ప్రధానులు నెహ్రూ, చౌ-ఎన్-లైలు సమావేశమయే అవకాశం లేదని బర్మా ప్రధాని యూ-నూ నేడిక్కడ తెలియజేశారు

ప్రధాని యూనూ ఢిల్లీ నుంచి విమానంలో నేడిక్కడికి వచ్చిన సందర్భంలో పత్రికలవారితో మాట్లాడుతూ పై విషయం తెలిపారు యూనూ ఢిల్లీలో వున్నప్పుడు ప్రధాని నెహ్రూతో సంప్రదించారు ప్రధాని నెహ్రూ, బర్మా స్వాతంత్ర్య దినోత్సవాలకు రావడం సాధ్యపడకపోవచ్చునని ప్రధాని యూ-నూ అన్నారు. బర్మా స్వాతంత్ర్య దినోత్సవాలకు హాజరయ్యే 300 మంది గల చైనా ప్రతినిధి వర్గానికి చౌ ఎన్ లై నాయకత్వం వహించనున్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాలకు హాజరు కావలసిందిగా తాను ప్రధాని నెహ్రూను ఆహ్వానించినదీ లేనిదీ యూనూ చెప్పలేదు అయితే నెహ్రూ ఎప్పుడో ఒకప్పుడు రంగూన్ వస్తారని మరో బాండుంగ్ సమావేశం జరిగే అవకాశం లేదని కూడా ఆయన అన్నారు.

లోక్‌సభలో సరిహద్దు సమస్యపై ప్రశ్నలు

న్యూఢిల్లీ, నవంబరు 21

భారత చైనా సరిహద్దు సమస్యపై ఒక సభ్యుని ప్రశ్నపై జరిగిన చర్చా సందర్భంలో ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ వాజ్‌పాయి ఇలా అన్నారు

భారత ఆకాశ సరిహద్దును చైనా విమానాలు అతిక్రమించలేదని చైనా ప్రభుత్వం తెలియజేస్తూనే అలాంటి విమానాలు సరిహద్దు అతిక్రమించితే కూల్చి పారవేయవచ్చునని వారు సవాల్ చేశారు. ఈ సవాల్‌ను ఎదుర్కొనేందుకు భారతప్రభుత్వం ఎలాంటిచర్యను తీసుకొంటుంది?

(ఈ వార్తలో తొలిభాగం నిన్న యిచ్చాము మిగతాది నేడిస్తున్నాము సం)

నెహ్రూ: 'మా విమానం కాంపోతే దాన్ని కిందకు దించివేయవచ్చునని మనకు చైనావారు తెలియజేశారు దాని అర్థమేమిటంటే ఆ విమానాలు చైనావారివి కావని ధృవపరచడం. అలాంటి విమానాలు కూల్చివేస్తే వారు సంతోషపడతారు. ఆ పని చేయవచ్చు అయితే అంత సులభమైందేమీ కాదు వీలున్నప్పుడల్లా తప్పనిసరిగా చేస్తారు

రాత్రి సమయాల్లో ఆకాశ సరిహద్దు అతిక్రమణలను కనిపెట్టడం కష్టతరం మెరుపులాగ ఒకటి రెండు సెకండ్ల కాలం ఆకాశంలో వెలుతురు కనిపిస్తుంది. వెంటనే అది పోతుంది. పరిశోధనసమయాల్లో మంటలతో కూడిన విమానాలు ఎగురుతుంటాయి. అనేక చోట్ల విమానాలున్నట్టు కనిపిస్తుంది.

ఈ విధమైన విమానాలను క్రిందకు దించడం కష్టమని ప్రధాన మంత్రి అన్నారు. వాటిని దించలేపోయినా కనీసం మన విమానాలతో అడ్డడానికైనా వీలుందా?

నెహ్రూ: ఆ ప్రయత్నం మనంచేయవచ్చు. అయితే అన్ని సమయాల్లో మనం జయప్రదమౌతామనే హామీ లేదు.

ద్వివేది: మనవాదనలన్నింటినీ చైనా తిరస్కరించింది అలాంటప్పుడు ఇకొంత గట్టిచర్యను తీసుకోవడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?

శ్రీ కృష్ణమీనన్: గత సెప్టెంబరు 18వ తేదీన చైనా హెలికాప్టరు భారత ఆకాశ సరిహద్దు అతిక్రమించి [illegible]సందుకు వ్యతిరేకంగా భారతప్రభుత్వం నిరసన తెలిపింది. ఆ విషయం శ్వేతపత్రంలో ప్రచురించాము. మనం పంపిన లేఖకు చైనా ఇప్పటివరకూ సమాధానం పంపలేదు.

వాజ్‌పాయి: ఇలాంటి అతిక్రమణలు జరగకుండా చేయటానికి నిరసన పత్రాలు పంపడంతోబాటు మరే యితరచర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది?

నెహ్రూ: వాటిని కూల్చివేయడం తప్ప మరో మార్గం లేదు.

రామ్ సుభాగ్ సింగ్ అడిగిన మరో ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు

విమానాలు తైవాన్ నుండిగాని, బాంకాక్ నుండిగాని వచ్చి వుండాలని [illegible] తెలియజేశారు. ఈ ప్రాంతాలనుండి విమానాలువస్తే బర్మా మీదుగా వచ్చివుండాలి ఆ విమానాలు చైనా భూభాగాన్ని, అస్సాంలో కొంత భూభాగాన్ని కూడ దాటివుండాలి. కాని అస్సాంలో ఈ విమానాలు కనిపించినట్లులేదు

శాంతియుత సహజీవనం అంటే...

రష్యా ఫిన్లండ్ సంబంధాలు నిదర్శనమని కృశ్చేవ్

మాస్కో, నవంబరు 21

రష్యా ఫిన్లండు సంబంధాలు శాంతియుత సహజీవనానికి నిదర్శనమని మాస్కో స్టేషన్‌కు ఫిన్నిష్ అధ్యక్షుడు కెక్కోనెన్ వచ్చినప్పుడు క్రుశ్చేవ్ అన్నారు కెక్కోనెన్ నాల్గురోజులు సోవియట్‌లో పర్యటన చేస్తారు ఇక్కడ ఉండగా రెండుదేశాల మధ్య వర్తక ఒడంబడికపై సంతకాలు జరుగుతాయి

ఫిన్లండ్ అధ్యక్షునికి స్వాగతమివ్వడానికి వచ్చిన వారిలో కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారు

గుంటూరుట్రావెలర్స్ బంగళాలో దుర్ఘటన

పట్టణ మున్సిపల్ కమిషనర్ చచ్చిపడివున్న వైనం

గుంటూరు, నవంబరు 21

గుంటూరు మ్యునిసిపల్ స్పెషల్ ఆఫీసరూ, కమిషనరూ అయిన జి. రామారావు ఇవాళ ఉదయం ట్రావెలర్సు బంగాళాలో చనిపోయి పడివున్నారు

గతరాత్రి రామారావుగారు బంగళాకు వెళ్ళారనీ, ఉదయం పై అంతస్తుకు కాపలావాడు వెళ్ళి చూడగా ఆయన చనిపోయి పడివున్నాడనీ తెలుస్తుంది కొన్ని ఖాళీ సీసాలు కూడా దగ్గర పడివున్నాయి శవాన్ని వెంటనే పరీక్షకై ఆస్పత్రికి తీసుకువెళ్ళారు పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు పట్టణంలో అనేక అభివృద్ధి ప్రణాళికలకు రామారావుగారు కారకులు

రామారావు యాభై యేండ్ల వయస్సువారు ఆయనకు భార్య, నలుగురు కొడుకులూ, ఒక కూతురూవున్నారు

10 రోజుల్లో 78 ఇళ్ల నిర్మాణం

మాస్కో, నవంబరు 21

సోవియట్‌లోని నఖోద్కా అన్న ప్రాంతంలో ఒక్క పది రోజులలోనే 78 యిండ్లుగల బ్లాకును నిర్మించారు. ఈ యిళ్ళ గదులను కాంక్రీటు తయారీ ఫ్యాక్టరీలో నిర్మించారు అక్కడే పునాదులు, గోడలూ తయారు చేశారు సున్నం కొట్టారు. హౌసింగ్, ఎలక్ట్రికల్ ఏర్పాట్లన్నీ అమర్చబడివున్నాయి తరువాత వీటన్నింటినీ క్రేన్లమీద ఎక్కించి యిళ్ళస్థలం వద్దకు తీసుకెళ్ళారు ఈ 78 ఇళ్ళ నిర్మాణమూ అయిదుగురు కార్మికులే నిర్వహించారు ఫ్యాక్టరీనుండి తయారైన సరుకునంతా రెండు లారీలు చేరవేశాయి టవర్ క్రేన్ అనే యంత్రం ఒకటుంది ఇది ఈ అమర్చిన సామాగ్రిని స్థలంలో ఎత్తిపెట్టింది.

మిల్లు కార్మికుని మృతి

రాజమండ్రి, నవంబరు 20

రాజమండ్రి ఆంధ్ర పేపరు మిల్లు [illegible] సీతారామయ్య గారు మిల్లులో కరెంటు షాకుకు గురియై మరణించారు వీరి వయస్సు 50 సంవత్సరాలు (వి.వి)

డిటెన్షన్ చట్టం క్రింద నూటఆర్గురి అరెస్టు

న్యూఢిల్లీ, నవంబరు 21

గత సెప్టెంబరు నెల 30వ తేదీనాటికి ఈ సంవత్సరంలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద వివిధ రాష్ట్రాల్లో 106 మందిని ప్రభుత్వం అరెస్టు చేసిందని కేంద్ర హోంశాఖా మంత్రి శ్రీ పంత్ నేడు లోక్‌సభలో ఒక ప్రకటనలో తెలియజేశారు

అరెస్టు చేసిన వారిలో బెంగాల్ నుండి 51, మహారాష్ట్రనుండి 16, ఉత్తర ప్రదేశ్ నుండి 13, మణిపూర్ నుండి 11, అస్సాంనుండి 5, పంజాబు నుండి 2, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలనుండిఒక్కొక్కరువున్నారు

అస్సాంలో బ్రహ్మపుత్రనదిపై బ్రిడ్జి నిర్మించే విషయమై పరిశీలించేందుకు సింహళం ఫిలిప్పైన్ మొదలైన దేశాల నుండి పదిమంది రైల్వే ఇంజనీర్ల బృందం ఢిల్లీ వచ్చింది పాలం విమానాశ్రయంలో వారికి స్వాగతదృశ్యం

రోదసీ యానం

వాషింగ్టన్, నవంబరు 21

వచ్చే సంవత్సరంలో, రోదసీయానానికి మానవుణ్ణి [illegible]గించ బూనుకున్నదని, గత ఆదివారం అమెరికా రోదసీ వ్యవహారాల డైరెక్టర్, గ్లెన్‌గిన్నాన్ చెప్పారు.

కమ్యూనిస్టులతో లావోస్‌లో మిశ్రమ మంత్రివర్గం:

నిర్మాణానికి ఒప్పందం

వియంటియాన్, నవంబరు 21

మితవాద జాతీయ పార్టీతో కలిసి మంత్రివర్గంలో ఉండడానికి నియో లావో-హాక్సట్ పార్టీ (కమ్యూనిస్టు అనుకూల పార్టీ) సిద్ధంగా ఉన్నదని లావోస్ ప్రధాని సౌవన్నా ఫౌమా నేడు తెలియజేశారు. కమ్యూనిస్టు అనుకూల ఉద్యమ నాయకుడూ, తన వేలువిడిచిన సోదరుడూ అయిన సౌఫానోవాంగ్‌తో తాను రెండు రోజులు చర్చించిన ఫలితంగా ఈ నిర్ణయానికి వారు వచ్చారని ప్రధాని అన్నారు.

పథెట్ లావో అధీనంలో ఉన్న సామ్‌నువా నగరానికి ప్రధాని సౌవన్నా ఫౌమా కిందటి శుక్రవారం వెళ్ళారు పథెట్ లావో నాయకులతో, ఆయన జరిపిన సంప్రతింపుల ఫలితంగా యుద్ధ విరమణ ఒడంబడిక కుదిరింది సంప్రతింపుల అనంతరం ప్రధాని సౌవన్నా ఫౌమా నిన్న వియంటియానే తిరిగి వచ్చారు.

శాంతి సంప్రతింపులు వియంటియానేలో కొనసాగించిన ఉభయ పక్షాలప్రతినిధివర్గాలు ఈఒడంబడికను గురించి రేపు సంయుక్త ప్రకటన వెలువరిస్తాయి

మిశ్రమ మంత్రివర్గంలో చేరడానికి నియోలావో హాక్సట్ పార్టీ వారు ఎలాంటి షరతులు లేకుండానే ఒప్పుకున్నారా అని విలేకరులు అడిగారు "వ్యాఖ్యానాలేమీ లేవ"ని సౌవన్నా ఫౌమా జవాబు చెప్పారు

ప్రస్తుతంప్రభుత్వంపై తిరుగుబాటు సాగిస్తున్న జనరల్ ఫౌమీనోసవాన్‌ని మంత్రివర్గంలో చేర్చుకోడానికి నియోలావో హాక్సట్ పార్టీ వారు అంగీకరిస్తారా అన్న ప్రశ్నకు కూడా సౌవన్నా ఫౌమా ఇదే జవాబు చెప్పారు

మిశ్రమ మంత్రివర్గ ప్రతిపాదనను సవన్నా ఖేట్‌లోని తిరుగుబాటు నాయకులకుకూడా తెలియజేయడానికి త్వరలోనే తగుచర్యలు తీసుకుంటానని ప్రధాని సౌవన్నా తెలియజేశారు

ఐరాస సైన్యంతోనే సాయుధ సంఘర్షణకు ఒడిగట్టిన మొబుటూ మూకలు

లియోపాల్డ్‌విల్లీ, నవంబరు 21

కాంగోలో కర్నల్ మొబుటూ ఈవేళ ఐరాస సైనిక దళాలతో ప్రత్యక్షంగానే సాయుధ సంఘర్షణకు తెగబడ్డాడు రాత్రి జరిగిన ఈ సాయుధ సంఘర్షణలో ఉభయపక్షాలలోనూ మొత్తం ఏడుగురు సైనికులు చనిపోయారు, మరొక ఏడుగురు గాయపడ్డారు

ఈ సంఘర్షణ లియోపాల్డ్‌విల్లీలోని ఘనా రాయబారి నథానియల్ వెల్‌బెక్ భవనం సమీపంలో జరిగింది

ఈ ఘనను, సపరివారంగా కాంగో విడిచిపొమ్మని కర్నల్ మొబుటూ ఇటీవల ఆజ్ఞాపించాడు ఘనాతో తెగతెంపులు చేసుకొన్నానని, కూడా, అతని "విద్యార్థి కమిషనర్ల" సంఘం ఒక ప్రకటన చేసింది ఆ తరువాత ఘనాతో తెగతెంపులు చేసుకోలేదంటూ మరొక ప్రకటన చేశారు

కాని, ఈ వేళ రాత్రి కర్నల్ మొబుటూ సైనికులు కొందరు, అతని తరువాత ప్రధాన సైనికాధికారి అయిన కర్నల్ కోకోలో నాయకత్వాన వెల్‌బెక్‌పై దౌర్జన్యం చేయడానికి అతని భవనంపైకి ఎగబడ్డారు. ఐరాసు ప్రతినిధివర్గ ప్రధాన కార్యాలయానికిది అరమైలు దూరంలో వుంది

వెల్‌బెక్ భవనంవద్ద కాపలావున్న ట్యునీషియా సైనికులు వారిని అడ్డగించి, మొదట గాలిలోకి తుపాకులు ప్రేల్చారు

అలా ఒక అరగంటసేపు సాగిన తరువాత, ఒకరిమీద ఒకరు కాల్పులు ప్రారంభించారు.

ఈ విషయం తెలిసి ఒక వంద మంది ట్యునీషియా సైనికులను ఐరాస అధికారులు అక్కడికి హుటాహుటిని పంపారు

మొదటి సంఘర్షణ ఒక గంటకు పైగా జరిగింది ఆ తరువాత కూడా కొంతసేపటివరకు చెదురుగా కాల్పులు జరుగుతూనే వచ్చాయి. సాయుధ శకటాలనూ, తుపాకులనూ, మరతుపాకులనూ కూడా ఈ సంఘర్షణలో ఉపయోగించారు

ఉభయపక్షాల్లోనూ కలిపి మొత్తం ఏడుగురు సైనికులు చనిపోయారు ఏడుగురు గాయపడ్డారు.

ముగ్గురు ట్యునీషియా సైనికులను ఒక కాంగో సైనికుడినీ దగ్గరున్న ఆసుపత్రిలో చేర్చారు

మొబుటూ సైనికులకే ఎక్కువ నష్టం కలిగినట్లు తెలుస్తోంది

సంఘర్షణ జరుగుతూన్న చోటికి దగ్గరగా వెళ్ళ దలచిన అమెరికా విలేకరులకు కూడా దెబ్బలు తగిలాయి

మొబుటూ సైనికుల నాయకత్వం వహించిన కర్నల్ కోకోలో ఈ సంఘర్షణలో చనిపోయాడని అనుకుంటున్నారు అతని సంచి ఐరాస అధికారులకు దొరికింది.

కర్నల్ మొబుటూకూడా గాయపడ్డాడని ఒక వదంతి బయలుదేరింది.

యుద్ధ విరమణ ఒప్పందం

ఐరాస సైనిక సలహాదారుడు జనరల్ ఇంద్రజిత్ రిఖియె, ఈవేళ కాంగోకు వచ్చిన ఘనా రిపబ్లిక్ సుప్రీం సేనాని జనరల్ హెన్రీ అలెగ్జాండర్, ఘర్షణ జరుగుతూ [illegible], మొబుటూ సైనికాధికారులతో సంప్రతింపులు జరిపారు

ఈ సంప్రతింపుల ఫలితంగా ఉభయపక్షాలకు 'యుద్ధవిరమణ ఒప్పందం' కుదిరిందని జనరల్ రిఖియె విలేకరులతో, అన్నారు

ఘనా రాయబారి అయిన నథానియల్ వెల్‌బెక్‌ని రేపు ఉదయంలోగా కాంగోనుండి పంపివేయడానికి ప్రయత్నిస్తానని హెన్రీ అలెగ్జాండర్ విలేకరులతో అన్నారు

ఏ రాయబారిపైన దౌర్జన్యం జరగనివ్వనని రిఖియె

వెల్‌బెక్ భవనంవద్ద కాపలావున్న ట్యునీషియా సైనికులు ఆత్మరక్షణకోసమే ఎదురు కాల్పులు జరిపారని జనరల్ రిఖియె పత్రికా విలేకరులతో అన్నారు "లియోపాల్డ్‌విల్లీలోని ఏ దేశపు రాయబారిపైనా దౌర్జన్యాన్ని నేను సాగనివ్వను"ని కూడా ఆయన ఖండితంగా చెప్పారు.

ఘనా రాయబారవర్గానికీ, కర్నల్ మొబుటూ ముఠాకూ మధ్యవచ్చిన తగాదాను పరిష్కరించడంలో సం జనరల్ అలెగ్జాండర్ వచ్చారని కర్నల్ మొబుటూ వర్గంవారికి బాగా తెలిసి కూడా, ఈ సంఘర్షణకు పూనుకున్నారని రిఖియె విమర్శించారు. బహుశా మొబుటూ దీనిని తలపెట్టి ఉండకపోవచ్చుననీ, కర్నల్ కోకోలో, దీనికి కారకుడై ఉంటాడనీ రిఖియె అన్నారు

ఈ సంఘర్షణలో ఉభయపక్షాలకు చెరొక రెండువందల మంది సైనికులు పాల్గొని వుంటారని అంచనా

చనిపోయిన ఏడుగురిలో ఇద్దరు ఐరాస సైన్యంలోని ట్యునీషియన్లు

(మిగతా 2వ పేజీలో)

కాంగో పార్లమెంటుసమావేశం కావాలని పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 22

భారత ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో విదేశ వ్యవహారాలపై చర్చను ఆరంభించారు

నిరాయుధీకరణ సమస్య ఎంత ప్రధానమైనదో నొక్కి చెబుతూ 'వెనక్కు మళ్ళడానికి వీలులేని స్థితి రాకమునుపే యీ విషయంలో మనం చర్య తీసుకోవాలి దానినిబట్టే ఇదెంత అత్యావశ్యకమైన విషయమో తెలుస్తుంది' అని చెప్పారు

ప్రధాని నెహ్రూ తమ ప్రసంగంలో ప్రస్తుతం సాగుతున్న ఐరాస సర్వసభ్య సమావేశం ముందున్న విషయాలగురించి ముఖ్యంగా చెప్పారు

అట్లాంటిక్ కూటమి సేనాధిపతి అణ్వస్త్రాలన్నీ ఆ కూటమిలోచేరిన దేశాలన్నిటికీ పంచిపెట్టాలని చెప్పినట్లు వెలువడిన పత్రికావార్తలను ప్రస్తావించి ప్రధాని నెహ్రూ ఇలా అన్నారు

"అంటే అనేకం అన్నమాట నేడు ఏ దేశపు ఒడ్డుదేశాలకు కల్పించడం లేదుగాని ఇప్పటికే అణ్వస్త్రాలు కలిగివున్న నాలుగుదేశాలకు తోడు ఇతర దేశాలకు కలపటం జరిగినట్లయితే ఇక నాశనిని అరికట్టడం అత్యంత కష్టతరం అవుతుందనేది అందరికీ తెలిసిన విషయమే."

నిరాయుధీకరణ, ఆయుధాలపై కంట్రోలు ఒకేసారి అమలుజరగాలని ప్రధాని నొక్కిచెప్పారు "కంట్రోలు లేకుండా నిరాయుధీకరణ అమలుజరగదనేది స్పష్టం అందుకనే ఆ రెండూ ఒకేసారి జరగాలి. సంపూర్ణ నిరాయుధీకరణ అనేది దశలవారీగామాత్రమే జరిగితీరుతుంది" అన్నారు

ఇలా దశలవారీగా నిరాయుధీకరణను సాధించడానికి చర్యలు తీసుకునే సందర్భంలో ఒకరిని చూచి ఒకరు భయపడుతున్న దేశాలు ఏ కొంతో సమతూకం వుండే విధంగా జాగ్రత్త వహించాలని చెప్పారు

భారత తీర్మానం

ఐరాసలో భారత ప్రతినిధివర్గం నిరాయుధీకరణపై ప్రతిపాదించిన సుదీర్ఘ తీర్మానాన్ని ప్రస్తావించి ఇలా అన్నారు

"ఆ తీర్మానం మనం కోరేదానినంతటినీ తెలుపదన్న సంగతి విదితమే. అయితే వివిధాభిప్రాయాలకు వీలయినంత దగ్గరగా వుండి ఆ అభిప్రాయాలుగలవారందరినీ సన్నిహితులను చేయడానికి కావాలని ఆ విధంగా ప్రతిపాదించడం జరిగింది ఆ తీర్మానమయినా, మనకు వేదవాక్కేమీకాదు. ఏ కారణంచేతనయినా ఇంతకంటే హెచ్చు ధ్యేయాన్ని సాధించగలిగినట్లయితే మనం దానినే అనుసరించగలం."

కాంగో వ్యవహారం

కాంగో పరిస్థితిని ప్రస్తావించి కాంగో పార్లమెంటు సమావేశం కావడమే కాంగో వ్యవహారంలోని ముఖ్యాంశమన్నారు [illegible] అందుకోసం ముఖ్యంగా బెల్జియం అక్రమ జోక్యం కలుగజేసుకోవడం ఆగిపోవాలన్నారు

ఆసియా, ఆఫ్రికాల నుండి అనేక దేశాలు ఐక్యరాజ్య సమితిలోసభ్యత్వం పొందినందున యీ ప్రపంచసంస్థ మార్పు చెందవలసిన అవసర మేర్పడినదన్నారు

ప్రస్తుతకాలంలో ఖచ్చితమైన సూచనలు చేయడానికి అవకాశం లేదనీ, అయితే యీ మార్పు [illegible] యుక్తకాలంలో గాని, దేశాల ఓటింగులో [illegible] గాని జరగవని ప్రధాని చెప్పారు. వివిధ పక్షాల సంధ్య సాధ్యమై

(మిగతా 3వ పేజీలో)

మాగాణి భూములు, మెట్ట నేలలూ కలిగిన ఆంధ్ర ప్రదేశమందలి, గుంటూరు, కృష్ణా, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలు, వర్జీనియా పొగాకుపంటకు అత్యుత్తమంగా తగిన ప్రదేశాలు అందుచేతనే ఆంధ్రరాష్ట్రం భారతదేశంలో పొగాకు పంటకు చాలా ముఖ్య కేంద్రస్థానమై యున్నది. ఇది, భారతదేశమందలి మొత్తం పొగాకుపంటలో 40% భారతదేశపు వర్జీనియా సిగరెట్ పొగాకు 90% పండించుచున్నది.

పొగాకు గాధ...4

పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్మువరకూ మంచిది

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT 704 TEL

శార్వరినామ సంవత్సర
మార్గశిర పంచమి రా. 7-23
ఉత్తరాషాఢ రా. 11-16

విశాలాంధ్ర
బుధవారం 23-11-60

ఆధారంలేని ఆరోపణలు

లోక్‌సభ సమావేశమవడం ఆలస్యం, కమ్యూనిస్టు వ్యతిరేక ఆరోపణలకు కొందరు తయారు. అందుకు ఆధారాలూ అక్కర్లేదు, అన్వేషణా అక్కర్లేదు. ఏవో కొన్ని వదిలితే వాటితోనే మోగుతూంటాయి రేడియోలన్నీ, నిండుతూంటాయి పత్రికల్లో కాలాలకు కాలాలు.

మన ఆకాశ హద్దులను చైనా విమానాలు అతిక్రమించాయని భారత ప్రభుత్వం ఆరోపించింది. ఈ మధ్య చేసిన ఒక ఆరోపణకు మినహా మిగతా అన్నింటికీ ఇదివరకే చైనా సమాధానం చెప్పింది, ఆ విమానాలు తనవికావనీ, అటువంటి వాటిని కాల్చివేస్తే అందరికీ మంచిదేననీ. అవి అమెరికా విమానాలు అని తన సమాచారం అని కూడా చైనా చెప్పింది. మనకూ అంతకుమించిన సమాచారం వున్నట్లు ప్రభుత్వం ప్రకటించలేదు. అవి చాలా ఎత్తున ఎగిరే విమానాలు. కాల్చడం కష్టం. మన విమానాలు పట్టుకోవడం కూడా సాధ్యం గాకపోవచ్చునని ప్రధానమంత్రి చెప్పారు.

ఈ విషయాన్ని ఇదమిద్ధంగా తేల్చుకోకుండానే చైనా విమానాలే మన వాయుమండలాన్ని అతిక్రమించాయన్నట్లు ప్రచారం కొనసాగించడంవల్ల మనకు ఉపయోగమేమిటి? అసలు అదెంత భావ్యం. తన విమానాలే అతిక్రమిస్తుండగా, వాటిని కాల్చివేయమని చైనా చెప్పగలదా? తప్పించుకుందుకు అలా చెప్పిందే అనుకుందాం. ఆ విమానాలు అమెరికావైనట్లు కూడా చెప్పగలదా? ఆ విషయం బర్మా ప్రభుత్వానికి కూడా తెలుసని ప్రకటించగలదా? ఇవన్నీ ఎలా వున్నా నిజానికి చైనా విమానాలే సరిహద్దుల నతిక్రమిస్తూ, ఆ దేశమే మనకు ప్రమాదం తెచ్చిపెట్టడానికి సిద్ధంగా వున్నట్లయితే ఆ కమ్యూనిస్టురాజ్య ప్రమాదాన్ని తిప్పికొట్టేందుకుగాను సరిహద్దు పర్వతశ్రేణిపై రోడ్లు వేయడానికి సామగ్రినీ, అంత ఎత్తున ఎగరడానికి పనికివచ్చే విమానాలనూ మరొక కమ్యూనిస్టు రాజ్యమైన రష్యా మనకు అందించడానికి అంగీకరిస్తుందని ఆశించగలమా? అయినా ఆ సహాయాన్ని మనం రష్యానుండి పొందుతున్నాంగదా!

ఆ విమానా లెవ్వరివో ఇదమిద్ధంగా తేలలేదు. అమెరికావని చైనా అంటోంది. నిజానికి అంత ఎత్తున ఎగరగల విమానాలు అమెరికాకే వున్నట్లు యు-2 ఉదంతం రుజువుచేసింది. ఆ యు-2 విమానం పాకిస్తాన్ నుండి రష్యాలో ప్రవేశించింది. పాకిస్తాన్ నుండే అటువంటి విమానం ఇటు భారత చైనా సరిహద్దులకు రాదని చెప్పేందుకుగాని, పాకిస్తాన్ వలెనే అమెరికా చెప్పుచేతల్లో వున్న థాయిలాండ్‌నుండి కూడా అటువంటి ప్రయత్నం జరుగదని నమ్మకంగా చెప్పేందుకుగాని వీలుందా? యు 2 విమానోదంతం అనంతరం కూడా అంత నమ్మకాన్ని అమెరికా పాలకవర్గంపై వుంచుకోగలమా?

ఇన్ని సందేహాలకు అవకాశమున్న సందర్భాన్ని కొందరు రాజకీయవేత్తలు ప్రచార సాధనంగా వుపయోగించడం విచారకరం.

చైనాకూ భారత కమ్యూనిస్టు పార్టీకి ముడిపెట్టి మనదేశానికి వ్యతిరేకంగా మన సరిహద్దు ప్రాంతాల్లో కమ్యూనిస్టులు ప్రమాదకర ప్రచారం చేస్తున్నారనే ఆరోపణకూడా లోక్‌సభలో ఒక ప్రజాసోషలిస్టు తెచ్చిన వాయిదా తీర్మానానికి ఆధారమైంది. దానికి అటువంటి "ముప్పులెత్తే ప్రచారంగాని కూలదోసే ప్రచారంగాని సరిహద్దుల్లో జరగటం లేదని" ప్రధాని నెహ్రూ చెప్పిన మాటలే అందుకు సూటైనసమాధానం. కాని ఆయన సూటిగా ఆ మాటలు చెప్పి వూరుకోలేదు. కమ్యూనిస్టు పార్టీ లోగడంతగా కాకపోయినా కొంత ప్రచారం చేస్తోందనీ; బహిరంగంగా కాకపోయినా రహస్యంగా ఆ ప్రచారం సాగుతూనే వుందనీ ఏమేమో చెప్పారు.

గతంలో 'న్యూఏజ్' పత్రిక, సరిహద్దుల్లో కమ్యూనిస్టు పార్టీ బహిరంగంగా దేశవ్యతిరేక ప్రచారం కొనసాగిస్తున్నాయని ప్రధానమంత్రి ఆరోపించారు. వాటిని రుజువుచేయమని పార్లమెంటరీ కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ ఒత్తిడి చేసినా అందుకు ఉదాహరణలు ఇవ్వలేదు.

ఆ ఆరోపణను రుజువు చేయకుండానే బహిరంగ ప్రచారానికి ఈసారి నెమ్మదిగా ఒక సవరణ చేశారు. చిన్న చిన్న మీటింగుల్లో రహస్యప్రచారం జరుగుతోందట. అందుకుమాత్రం కొన్ని ఉదాహరణలు ఇచ్చారు. వారిచ్చిన ఉదాహరణలు మూడూ పార్టీ అంతర్గత సమావేశాలకు సంబంధించినవే. పార్టీ అంతర్గత సమావేశాల్లో జరిగిన చర్చలకు ప్రచారం అని పేరు పెట్టడం, అంతర్గత సమావేశాలను గురించి వేగులవాళ్లు రహస్యంగా ఇచ్చిన నివేదికలపై ఆధారపడి బహిరంగంగా ఒక పార్టీపై తీవ్రారోపణలు చేయడం ఎంతవరకు భావ్యమో ప్రధానమంత్రికే తెలియాలి.

రహస్యసమావేశాలన్నవి ఒక్క కమ్యూనిస్టుపార్టీ సొత్తేగాదు. కాంగ్రెసుపార్టీ కార్యవర్గ సమావేశాలు రహస్యంగా జరక్క బహిరంగంగా జరుగుతున్నాయా? భారత-చైనా సరిహద్దు వివాదాన్ని కొనసాగించినందువల్ల మన దేశంలో కమ్యూనిస్టుపార్టీని దెబ్బతీసేందుకు వీలుగావుంటుందని కాంగ్రెసు నాయకత్వంలో ఒక భాగం అనుకుంటున్నట్లు హిందూ పత్రిక విలేకరి శ్రీ రంగస్వామి ఒకప్పుడు వ్రాశారు. అంతమాత్రంచేత దాన్నాధారంగా చేసుకొని కాంగ్రెసుపార్టీ రాజ్యాంగచట్టానికి విరుద్ధంగా కుట్ర చేస్తోందని ఏ కమ్యూనిస్టయినా వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించడం సబబుగా వుంటుందా?

కనుక ఇవన్నీ అర్థం లేని, ఆధారం లేని ప్రచారాలు. పొరుగుదేశంతో సరిహద్దు వివాదాన్ని ప్రధానమంత్రి ఒకసారి అన్నట్లు 'ఇరుపక్షాలకు గౌరవప్రదమైన పద్ధతిని ఎలా పరిష్కరించుకోవాలో' ఆలోచించాలిగాని దానిని పెంచి పెద్దదాన్ని చేసేపద్ధతులూ తగవు. సరిహద్దు వివాదాన్ని ఉపయోగించుకొని మన దేశంలో ఒక పార్టీని దెబ్బతీయాలని లేనిపోని నిందలు వేయడమూ తగదు. ఇరుగుపొరుగు దేశాలమధ్య సమస్యలూ, వివాదాలూ ఒకేవిధంగా పరిష్కారం కావాలని, దేశంలో యావన్మంది ప్రజల ఆలోచనా మూసలో కరిగి పోసినట్లుండదు. భారత-పాకిస్తాన్ ఒడంబడిక సందర్భంలో పాకిస్తాన్‌కు మన గ్రామాలను భారత ప్రభుత్వం, ధారాదత్తం చేసిందని ఖండించినవారు, అటువంటి పత్రికలూ లేకపోలేదు. కాల్వనీటి ఒప్పందంద్వారా మనదేశ ప్రయోజనాలను పండిత నెహ్రూ అమ్మజూపాడని అన్నవారూ, వ్రాసిన పత్రికలూ లేకపోలేదు. కనుక ఇటువంటి సమస్యలపై తగతమ స్థాయి అభిప్రాయభేదాలను చిత్తశుద్ధికి ముడిపెట్టి ప్రచారంచేయడం తగదు.

రాజమండ్రి పేపరు మిల్లుకోసం కొత్త యంత్రాలు

ఫ్రెంచి కంపెనీతో ఒప్పందం

హైద్రాబాద్, నవంబరు 22

రాజమండ్రి పేపర్ మిల్లుకు యంత్రాలను సరఫరా చేసేందుకు ఆంధ్రప్రభుత్వం ఒక ఫ్రెంచి కంపెనీతో ఒప్పందం చేసుకొన్నది.

ఈ నూతన యంత్రాన్ని నెలకొల్పడంతో ఇప్పుడు రోజుకు ఆరుటన్నుల కాగితాన్ని తయారు చేస్తున్న ఫ్యాక్టరీ ఇకనుండి రోజుకు 60 టన్నులను తయారు చేయగలదు.

నూతనంగా తీసుకొంటున్న ఈ యంత్రం మూడుకోట్ల రూపాయలు ఖరీదు అవుతుంది. ఈ యంత్రాగార నిర్మాణానికి రెండు సంవత్సరాలు పడుతుంది.

సోవియట్ దేశంలో టాల్‌స్టాయి వర్ధంతి

ఇరవై సంపుటాల్లో సచిత్రంగా రచనల ప్రచురణ

నవంబరు 20వ తేదీనుండి సోవియట్ యూనియన్ లియోటాల్‌స్టాయ్ 50వ వర్ధంతి జరుగుతున్నది. దేశదేశాల ప్రజల ప్రేమాభిమానాలను చూరగొన్న యీ మహారచయిత వర్ధంతికి రచయిత లియోనిద్ లియోనోవ్ ఆధిపత్యంలో ఒక ప్రత్యేక సంఘం విస్తృతమైన యేర్పాట్లను చేస్తున్నది.

నవంబరు 20వ తేదీన నల్పైలక్షల ప్రతుల్లో టాల్‌స్టాయ్ రచనల 49 కొత్త ప్రచురణలు వెలువడుతాయి. ఇరవై సంపుటాల్లో టాల్‌స్టాయ్ రచనలు సచిత్రంగా యిప్పుడు అచ్చవుతున్నవి. ఇది లియోటాల్‌స్టాయ్ రచనల సమగ్ర ప్రచురణ. ఈ ఇరవై సంపుటాల్లోని పద్నాలుగు సంపుటాల్లో ఆయన వ్రాసిన కాల్పనిక సాహిత్యం ప్రచురింపబడుతుంది. ఒక సంపుటంలో అలంకార శాస్త్రానికి సంబంధించిన రచనలు అచ్చువేయబడుతాయి. రెండు సంపుటాల్లో ఆయన వ్రాసిన పత్రికా రచనలు ఉంటాయి. మరి రెండు సంపుటాల్లో ఆయన లేఖలు ఉంటాయి. చివరి సంపుటంలో ఆయన డైరీల్లోంచి కొన్నిభాగాలు ప్రచురింపబడుతాయి.

"యుద్ధము-శాంతి" అన్న నవల రెండుప్రచురణలు వస్తాయి. వాటిలో ఒకటి మామూలు ప్రచురణ, రెండవది ఖరీదైన ప్రచురణ. రెండవదానికి సెరోవ్ చిత్రాలను వేశారు.

టాల్‌స్టాయ్ రచనలకు సోవియట్ చిత్రకారులు వేసిన చిత్రాల ఆల్బం ఒకటి ప్రచురింపబడింది. టాల్‌స్టాయిని గురించి గోల్డెన్‌వేసర్, బుల్గకోవ్‌లు వ్రాసిన వ్యాసాల సంపుటి ఒకటి ప్రచురింపబడింది.

ప్రదర్శనలు

మాస్కోలోని టాల్‌స్టాయ్ మ్యూజియం, ప్రదర్శనలను యేర్పాటు చేయటానికి సన్నాహాలను జరుపుతున్నది. అనేక సంచాలక ప్రదర్శనలు యేర్పాటు చేయబడుతున్నాయి.

ప్యారిస్ జాతీయ గ్రంథాలయం, చెకొస్లవాక్ జాతీయ గ్రంథాలయం, టాల్‌స్టాయ్ వర్ధంతిని జరపటంకోసం భారతదేశంలో యేర్పాటు చేయబడిన సన్నాహక సంఘం మొదలైనవి కోరగా ప్రదర్శనలకోసం టాల్‌స్టాయ్ మ్యూజియం ప్రదర్శన వస్తువులను పంపుతున్నది. వర్ధంతి సందర్భంగా రేడియో, టెలివిజన్‌లలో కార్యక్రమాలు యేర్పాటు చేయబడుతాయి.

సాహిత్య మ్యూజియంలు, గ్రంథాలయాలు, క్లబ్బులు, నాటకశాలలు మొదలైన వాట్లలో ప్రదర్శనలు యేర్పాటు చేయబడుతాయి.

నాటకాలు. సినిమాలు

నవంబరు 15 నుండి 25 వరకు సోవియట్ దేశంలో టాల్‌స్టాయ్ ఉత్సవం జరుగుతుంది. మాస్కో నాటక సమాజాలు యీ సందర్భంలో టాల్‌స్టాయి వ్రాసిన "అజ్ఞానం", "అన్నాకెర్నినా", "పునరుత్థానం", "జ్ఞానఫలాలు" మొదలయిన నాటకాలను ప్రదర్శిస్తాయి. క్రెమ్లిన్ నాటకశాలలో యూనియన్ రిపబ్లిక్‌లు టాల్‌స్టాయ్ నాటకాలను ప్రదర్శిస్తాయి.

ఈ విధంగా టాల్‌స్టాయ్ వర్ధంతి సందర్భంగా దేశం మొత్తంమీద 66 చోట్ల ఆయన నాటకాలు ప్రదర్శింపబడతాయి.

అనేక ఔత్సాహిక నాటక సమాజాలుకూడా టాల్‌స్టాయి నాటకాలనూ, ఆయన నవలలు ఆధారంగా తయారుచేయబడిన నాటకాలనూ ప్రదర్శిస్తాయి. మాస్కో మోటారు కార్ల యంత్రాగార కార్మికులు, కార్యాలయోద్యోగులు "యుద్ధం-శాంతి" నవలాధారంగా తయారు చేయబడిన 'నాటకాన్ని ప్రదర్శించబోతున్నారు. చలనచిత్రాల ప్రదర్శనకూడా ఉంటుంది. 'పునరుత్థాన', "ఫాదర్ సెర్జియస్", "పాలికుష్కా", "అధికారి - మనిషి" అన్న చలనచిత్రాలు యిలా ప్రదర్శింపబడుతాయి.

టాల్‌స్టాయ్ రచనల రికార్డులు యిప్పుడు అమ్మబడుతున్నాయి. ఈ సందర్భంలో పోస్టల్ స్టాంపులు జారీ చేయబడుతాయి.

విశ్వవిద్యాలయాల్లోనూ, యితర ఉన్నత విద్యాసంస్థల్లోనూ ప్రత్యేక సమావేశాలు జరుపబడుతాయి. ఫ్యాక్టరీలు, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు, యితర సంస్థల్లోనూ వర్ధంతి సభలు జరుగుతాయి. కళాప్రదర్శనలు యేర్పాటు చేయబడుతాయి.

వర్ధంత్యుత్సవాల సందర్భంలో రెండు ప్రధాన సంఘటనలు జరుగుతాయి. ప్రపంచ సాహిత్య సంస్థ తరఫున పరిశోధకుల సమావేశాలు నవంబరు 17, 18 తేదీలలో తులా "యాస్నయా పోల్యానా"లలో జరుగుతాయి. నవంబరు 20వ తేదీన మాస్కోలోని బోల్షాయ్ నాటకశాలలో వార్షిక సమావేశం జరుగుతుంది.

అనేక దేశాలనుండి రచయితలు, పండితులు ఆహ్వానింపబడ్డారు.

టాల్‌స్టాయ్‌కి నెహ్రూ ప్రశంస

న్యూఢిల్లీ, నవంబరు 21

లియోటాల్‌స్టాయ్ 50వ వర్ధంత్యుత్సవ సందర్భంలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ "టాల్‌స్టాయ్ సత్యాన్వేషణలో నిర్భయంగా ముందుకుపోయిన వారందరిలోను చాల గొప్పవాడని" చెప్పారు.

"టాల్‌స్టాయిని గురించి ఆలోచించినపుడు ఏదో ఘనమైన, మహాద్భుతమైన దానినిగురించి ఆలోచించినట్లు భావిస్తాను. ఆయన ముందు నేను వినమ్రుడ నౌతాను" అన్నారు.

ఈసభకు భారత సాంస్కృతికశాఖ మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ అధ్యక్షతవహించారు. కాకాసాహెబ్ కాలేల్కర్, భారత దేశంలో సోవియట్ రాయబారి బెనెడిక్టోవ్ కూడా ప్రసంగించారు.

అట్లాంటిక్ కూటమికి అణ్వాయుధాలు వుండాలట:

కూటమిసర్వసేనాని ప్రకటన

పారిస్ నవంబరు 21

అణు ఆయుధాలన్నిటినీ ఉత్తర అట్లాంటిక్ కూటమిదేశాలు ప్రోగుచేసుకోవాలనీ, ఈ ఆయుధాల కంట్రోలు విషయంలో కూటమిలోని అన్ని దేశాలకు సమానమైన హక్కు ఉండాలనీ, యూరప్‌లోని సర్వసేనాని జనరల్ లారిస్ నార్‌స్టాట్ నేడన్నారు.

ఈ సూచనను గనుక అమలు పరిచితే ఉత్తర అట్లాంటిక్ కూటమి, అణు ఆయుధాలు గల నాల్గవ శక్తిగా తయారవుతుందని నార్‌స్టాట్ అన్నారు. ఇప్పటికే అమెరికా, రష్యా, బ్రిటన్‌లకు అణ్వాయుధాలున్నాయి. ఫ్రాన్సు రెండు ప్రయోగాలు జరిపింది కాని, ఇంకా దానికి అణుబాంబులేదు.

తన పిల్బందిలో పత్రికా కారులకు ఈ క్రింది అంశాలను తాను తెలియజేసినట్లు నార్‌స్టాట్ చెప్పారు.

1. ప్రపంచ వ్యాపిత ప్రమాదం వున్నదిగనుక సైనికశక్తిని పెంపొందించుకోవడం, యూరప్, భద్రతా దృష్ట్యా, అవసరం.

2. ఇదివరలో సృష్టించిన ఉత్తర అట్లాంటిక్ కూటమి కవచ సేనలవల్ల ప్రయోజనం వుంది. అణుఆయుధాల యుగంలో ఇది అవసరమే గాక, చాలా ప్రాముఖ్యం గలదికూడా.

3. యూరప్‌లోని సేనలు చాలినన్ని ఉన్నాయిగాని, వాటికి తగినంత సామగ్రిలేదు.

4. సాంప్రదాయిక ఆయుధాలను, అవసరమైతే అణుఆయుధాలను ఉపయోగించే విధంగా ఈ సేనలను సిద్ధపరచాలి.

5. ఉన్నతస్థాయిలో స్పష్టమైన నిర్ణయం తీసుకొన్న తర్వాతనే అణుఆయుధాలను ఉపయోగించాలి. అంతేగాని అక్కడి సైనికాధిపతి ఆ నిర్ణయం చేయరాదు. అయితే కొన్ని సందర్భాలలో, అంటే శత్రువు ఉపయోగించినపుడుమాత్రం అతడు ఉపయోగించవచ్చు.

(6) మధ్యరకపు రేంజిబాలిస్టిక్ మిసిలీలు (భూమిపైన, సముద్రంపైన ఉపయోగించేవి) ఉత్తర అట్లాంటిక్ కూటమికి అందుబాటులోకి రావాలి. ఆధునికీకరణ కార్యక్రమంలో ఇది ఒక భాగంగా వుండాలి.

7. అణు ఆయుధాలన్నిటినీ ఒకచోట పోగుచేయాలి. వాటిని కంట్రోల్ చేసేవిషయమై సభ్యత్వ దేశాలన్నిటికీ సమానమైన హక్కు ఉండాలి.

సాంప్రదాయిక ఆయుధాలతోపాటు అణు ఆయుధాలతోను, సైన్యాలు సుసజ్జితులుగా ఉండాలని నార్‌స్టాట్ అన్నారు. ఈ కార్యక్రమం ఇంకా పూర్తికాలేదనీ, పూర్తికావాలనీ నార్‌స్టాట్ అన్నారు. 'శాంతిని కాపాడాలంటే' మొదట ఉత్తర అట్లాంటిక్ కూటమి బలాన్ని పెంచడం అవసరమని నార్‌స్టాట్ అన్నారు.

మిశ్రమ ప్రభుత్వం రద్దుకు గణతంత్ర పరిషత్తు అయిష్టత

భువనేశ్వర్, నవంబరు 21

ఒరిస్సాలో గణతంత్ర పరిషత్తు, కాంగ్రెసుల మిశ్రమ ప్రభుత్వం ఎంతకాలం వీలైతే అంతకాలం కొనసాగాలని గణతంత్ర పరిషత్తు అభిప్రాయమని పరిషత్తు అధ్యక్షుడు శ్రీ నందకిశోర్ మిశ్రా నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.

వచ్చే సంవత్సరం బడ్జెటు రాష్ట్ర శాసనసభ ఆమోదించగానే మిశ్రమ ప్రభుత్వాన్ని రద్దుచేసి, రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టాలని ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీచేసిన తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ మిశ్రా పైవిధంగా అన్నారు.

బడ్జెట్ ఆమోదానికి ముందుగానే మిశ్రమ ప్రభుత్వాన్ని రద్దుచేయాలని పరిషత్తు ప్రతిపాదించడంలేదని, వీలైనంతకాలం రాష్ట్రంలో ఎన్నికైన ప్రతినిధులద్వారా పరిపాలన సాగాలని పరిషత్తు భావిస్తున్నదని శ్రీ మిశ్రా అన్నారు.

డా॥ సంపూర్ణానంద్, శ్రీ గుప్తాల చర్చలు

నాయకత్వ సంక్షోభం విషయమై

లక్నో, నవంబరు 21

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు శాసనసభ పార్టీలో ఏర్పడిన నాయకత్వ సంక్షోభంపై ముఖ్యమంత్రి డా. సంపూర్ణానంద్, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. బి. గుప్త నేడు సంభాషణలు జరిపారు. ముఖ్యమంత్రి నివాసనంలో జరిగిన ఈ సంభాషణలు ముప్పావుగంట సాగాయి.

గత నాలుగు సంవత్సరాల పార్టీ వ్యవహారాలను నాయకు లిరువురు సింహావలోకనం చేసినట్లు తెలుస్తున్నది. మంత్రివర్గానికి సంబంధించిన విషయాలనుకూడా వారు చర్చించినట్లు తెలుస్తున్నది. చర్చల ఫలితాలను కాంగ్రెసు అధిష్టానవర్గానికి నివేదిస్తారని అంటున్నారు.

మంత్రివర్గ సంక్షోభంలోమార్పేమీ లేదని రాజకీయవర్గాలు అన్నాయి.

చర్చల ఫలితంగా వాతావరణం మెరుగైందాఅని పత్రికలవారు ప్రశ్నించగా, ఇద్దరు మనుషులు మాట్లాడేటప్పుడు వాతావరణం విస్పష్టమౌతుందని డా. సంపూర్ణానంద్ అన్నారు.

'ప్రస్తుత మంత్రివర్గ సంక్షోభం గూర్చి నిర్మొగమాటంగానూ, స్నేహపూర్వకంగానూ చర్చించామని శ్రీగుప్త అన్నారు. చర్చల సారాంశాన్ని, సంపూర్ణానంద్ మంత్రివర్గం మాజీ సభ్యులకు ఆయన నివేదించారని తెలుస్తున్నది.

శ్రీ గుప్త గవర్నరు శ్రీ రామకృష్ణారావును శుక్రవారంనాడు కలుసుకొని గంటసేపు సంభాషించారు.

మొబుటూ మూకలు

(1 వ పేజీ తరువాయి)

తెలుస్తోంది.

ఈవేళ ఉదయం 10 - 11 గంటల లోగా దేశం వదిలిపోవలసిందిగా కర్నల్ మొబుటూ వెల్‌బెక్‌కి పంపిన హెచ్చరికలో గడువు పెట్టాడు. కాని, సాయంత్రం చీకటిపడిన తరువాత కూడా వెల్‌బెక్ తన భవనంలోనే ఉన్నాడు.

పూర్తివివరాలకోసం ఐరాస ఆదుర్దా

ఐరాస, నవంబరు 22

లియొపాల్డ్‌విల్లీలో నిన్న కర్నల్ మొబుటూ సైనికులకూ, ఐరాస సైనికులకూ మధ్యజరిగిన సాయుధ సంఘర్షణను గురించి పూర్తి నివేదిక కోసం ఐరాస సర్వసభ్య సమావేశం నేడు ఆదుర్దాతో ఎదురు చూస్తోంది.

కాంగోలో వివిధపక్షాలమధ్య సామరస్యం కుదిర్చేందుకు పదిహేను ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రతినిధులతో ఏర్పడిన సామరస్య సంఘం ఈవేళ రాత్రి న్యూయార్కునుండి పారిస్‌కు బయలుదేరవలసివుంది. అక్కడనుండి లియొపాల్డ్‌విల్లీ వెళ్తుంది.

ఐరాసలో కాంగో ప్రాతినిధ్య సమస్యపై చర్చలో కసవూబూకే పూర్తి విజయం తథ్యమని నిన్నటివరకు అందరూ అనుకొనారంభించారు. ఇంతలోకి లియోపాల్డ్‌విల్లీలో కర్నల్ మొబుటూ దురాగతం వార్త తెలిసింది. ప్రాతినిధ్య సమస్య చర్చ పర్యవసానంపై ఈ సంఘటన ఫలితం ఎలా ఉంటుందోఅని ప్రతినిధి వర్గాలవారు ఇప్పుడు అనుమానం వెలిబుచ్చుతున్నారు.

లియొపాల్డ్‌విల్లీలోని సంఘటన వార్త వినగానే కసవూబూ, అతనివెంట వచ్చిన బొంబోకో వైర్‌లెస్ ద్వారా కర్నల్ మొబుటూతో చాలసేపు మాట్లాడారు. ఆ తరువాత వారు ఐరాస ప్రధాన కార్యదర్శి హామర్‌షెల్డ్‌తో గంటకుపైగా సంభాషణ జరిపారు.

లియొపాల్డువిల్లీ సంఘటనను గురించి ప్రధాన కార్యదర్శి పూర్తి నివేదికను సమర్పించాలని గత రాత్రి ఐరాస సర్వసభ్య సమావేశంలో సోవియట్ ప్రతినిధి ప్రతిపాదించారు.

బల్గేరియా ప్రతినిధి ఈప్రతిపాదనను బలపరుస్తూ, ఇందుకోసంసమావేశాన్ని వాయిదావేయాలని సూచించాడు. ఈ సూచనను సమావేశం ఆమోదించింది. భారత కాలమానం ప్రకారం ఈవేళ రాత్రి తొమ్మిదిగంటలవరకు సమావేశం వాయిదా పడింది.

కసవూబూ ఈ వేళ ఒక పత్రికా ప్రకటనకూడా చేశాడు. "ఐరాస సైనికులతో యుద్ధం చేయాలనే ఉద్దేశం మాకు ఉన్నదనిగాని, ఐరాసకూ మాకూ మధ్య యుద్ధం ప్రారంభ మయిందనిగాని అనుకోకూడదు" అని ఆ ప్రకటనలో అన్నాడు.

"మాకూ ఐరాసకూమధ్య ఘర్షణ లేదు. ఉన్న ఘర్షణ అంతా మాకూ ఘనాకూ మధ్యనే" అని కూడా అన్నాడు.

ఆర్థికంగా ఐరాస దుస్థితి

న్యూయార్కు, నవంబరు 21

ఐరాస దివాళాతీసే ప్రమాదం ఏర్పడిందని, ఈ వేళ బడ్జెట్ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ఐరాస ప్రధానకార్యదర్శి హామర్‌షెల్డ్ నేడు హెచ్చరించారు. రెండుకోట్ల డాలర్లను (సుమారు 9½ కోట్ల రూపాయలను) ఆయా దేశాల ప్రభుత్వాలు ఇవ్వకపోతే, త్వరలోనే ఖజానా ఖాళీ అవుతుందన్నారు.

వేతన సంఘాల సిఫారసుల అమలు

శాసనంద్వారా జరుపుతామని లోక్‌సభలో కార్మిక మంత్రి శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 22

అవసరమైతే శాసనం ద్వారా వేతన సంఘాల సిఫారసులను అమలు చేయాలనే ప్రభుత్వ నిర్ణయంలో మార్పులేదని కార్మిక మంత్రి శ్రీ జి. ఎల్. నందా నేడు లోక్‌సభలో తెలియజేశారు.

కాని ఈ విషయంలో అభివృద్ధి కనిపిస్తోందని, అధికాధికంగా సంస్థలు వేతనసంఘాల సిఫారసులను అమలుపరుస్తున్నాయని శ్రీ నందా శ్రీమతి రేణూ చక్రవర్తి (కమ్యూ) ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

మరికొద్ది కాలం వేచి చూడాలని భావించాం, కానీఅవసరమైతే శాసనం ద్వారా సిఫారసులను అమలు చేయాలనే నిర్ణయంలో మార్పులేదని ఆయన అన్నారు.

సిమెంటు వేతనసంఘం సిఫారసులు అమలు జరుగుతున్నాయని, అవి వీలైనంత వేగిరంగా అమలు జరిగేలాగు కృషి జరుపుతున్నామని అంతకుముందు కార్మిక ఉపమంత్రి శ్రీ ఆబిద్ అలీ చెప్పారు.

సింహళంలో నివాస ముండడానికి వీసాలు పొందిన, లేక పొందవలసిన 86 వేల భారతీయులకు సింహళ ప్రభుత్వం వీసారుసుం పెంచదలచినందున నష్టంకలుగుతుందని విదేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ ఒక ప్రశ్నకు జవాబిచ్చారు. మూడుమాసాలలోపు సింహళంలో ఉండేవారికి ఈ ప్రతిపాదన వర్తించదని ఆమె అన్నారు.

ఉస్మానియా బి.ఎ. పరీక్షాఫలితాలు

హైద్రాబాద్, నవంబరు 22

సెప్టెంబరు, అక్టోబరు 1960 లో జరిగిన మూడేండ్ల బి. ఏ. కోర్సు మొదటి సంవత్సరం పరీక్షాఫలితాలు.

ఇంగ్లీషు మరియు రెండవభాగము,

పార్టు 1

మొదటి తరగతి 2196
రెండవ తరగతి
1268 1296 1819 1981 2142 2166
2171 2176 2223 2282 2284 2294
2299 2302 2306 2353 2359 2363
2370 2376
పాస్ : 1135 59 1704 54 72 97
1303 42 59 79 1401 07 18 1507
15 38 69 76 92 95 1615 16 28
60 69 72 73 74 86 1705 17 84
51 94 95 97 98 99 1801, 02
03 10 42 48 51 54 62 65
1900 13 26 34 41 50 2019 31 44 47
50 52 2102 24 35 36 44 45 46
47 48 53 55 59 68 73 78 80 88
98 2400 01 03 05 10 13 16
21 32 36 73 74 75 76 77 78 79 86
90 91 95 2304 08 10 11 13 15
18 19 21 24 26 32 34 35 36 37
38 40 41 42 43 44 45 46 50 51
54 55 56 57 58 60 64 65 66 68
69 71 76 77 78 80 81 82 83

ఇంగ్లీషులో మాత్రం
1136 29 32 34 38 41 42 43 44
46 47 51 53 54 56 65 67 76 77 84
88 89 91 93 94 97 1200 01 06 07
14 15 18 33 50 52 53 55 65 66 69
75 82 88 89 93 94 98 99 1300 02
10 11 12 13 22 24 28 31 32 33
34 43 44 46 47 48 49 51 52 54
57 67 73 74 77 81 85 86 87 88 89
91 93 94 99 1404 05 06 09 11 14
15 17 19 20 22 27 31 37 43 52 55
56 57 59 60 61 65 69 73 75 78 79
80 85 88 89 91 92 94 96 99 1500
04 09 11 17 18 20 22 23 24 26 27
29 31 32 35 39 40 44 49 51 55 57
60 62 63 64 68 74 75 77 78 79 81
82 84 85 89 93 97 98 99 1601
04 06 08 10 12 17 18 19 20 21
23 26 27 34 35 37 40 43 44 46
47 52 56 61 62 66 67 76 77 78
79 81 83 85 87 88 90 93 96 97
1701 07 08 12 14 15 16 18 20 21
22 25 26 32 36 38 39 41 42 43
44 57 63 64 72 73 76 77
80 81 87 89 90 91 92 93
1803 09 12 13 14 17 23 24
25 26 27 29 30 31 33 36 44 47
48 50 52 53 55 56 59 61 64 69 71
74 75 80 83 85 86 87 89 90 97
1902 11 21 22 23 25 27 28 31 35
36 37 39 42 43 47 49 54 55 59 62
72 75 79 82 83 88 90 93 96 98
2007 08 16 17 20 23 25 28 30 31
35 39 40 43 45 64 72 74 76 78 85
86 97 2107 09 10 11 12 19 30 32
33 61 2198 2347 48 67

రెండో భాషలో మాత్రమే
1130 45 49 57 63 72 1205 08
09 13 24 27 30 41 49 51 92 1309
14 19 30 38 39 61 78 80 84 1408
16 39 48 70 1518 37 42 50 56 65
66 67 87 1603 13 54 58 63 68 75
1703 21 27 28 29 80 81 85 61 82
1808 11 16 21 22 32 63 68 1901
15 16 30 32 48 52 73 2015 82
33 49 53 59 60 61 73 91 2101
05 20 29 34 37 38 39 41 43 49
50 51 54 57 65 67 69 70 72 74
76 77 81 82 83 85 86 87 89 90
91 92 93 94 95 97 2201 03 11 12
14 19 22 24 25 26 27 29 33 34 37
38 41 42 43 45 46 47 48 49 50 51
53 54 55 56 57 58 59 60 61 62 63
65 66 67 68 70 71 74 80 81 83 85
94 96 2300 01 03 09 12 16 17 24
25 27 28 33 39 49 62 73 74 79 85
83

బి. ఏ. ఫైనల్ పరీక్షా ఫలితాలు

ఇంగ్లీషు రెండవభాగం పాస్
889 65 84 921 89 1034 43 58
64 65 80

ఆప్షనల్స్
ప్రథమశ్రేణి: 876
రెండవశ్రేణి: 602 27 49 798
827 71 916 51 1035 60 61 85 93
పాస్ 583 88 89 90 91 96
98 600 01 03 04 06 12 13 14
15 17 20 29 32 33 34 36 47 53 54
70 72 73 75 76 77 78 79 85 91 92
95 96 701 02 08 10 11 12 15 19 23
26 29 33 35 43 46 56 60 63 66 77
79 80 82 88 91 95 802 04 10 15 17
18 28 38 46 49 55 56 58 61 62 63
73 82 88 91 95 96 901 02 07 08
11 12 25 38 42 45 46 47 48 49 58
55 56 57 58 59 60 61 64 67 71 72
73 74 75 80 81 84 88 90 92 96 97
99 1002 03 04 13 16 19 21 24 26
36 42 46 48 50 54 57 59 69 72 78
81 84 89 96 1101 03
580 M. 582 M. 584 M. A M.
597 E. 604 G. E. 605 G. E.
610 G. E 623 P. S 625 O. U.
626 G. E. 628 G. E. 630
G. E. 633 G E. 641 G E.
642 S. & A. M. 643 M. &
A. M 645 A. M 649 G. E
657 S. 669 H. & P.S. 671 SL.
674 SL 680 H. 681 H.
683 G. E. 686 E & P. S.
687 E. & P. S 688 SL. 698
G. E. 699 G. E. 700 G E
705 G. E 707 G. E. & O. M.
713 P. S. 714 G. E. 717 G E
& P S. 718 G E 720 O. U
721 P. S. 727 G.E. 728 S. 731
G.E., S. & P. S. 740 G. O. U.
752 G E. 755 S. 758 G. E.
766 G. E. 767 G. E. & O S.
768 O. T. 771 G E. 774 H.
776 P. & O. S. 781 G. E 786
S. & O H. 787 O T. 792 G E.
793 G E 797 E & H, 799 G E,
800 P. S. 805 G E 807 H.
808 E & P S 809 G E. 813
E. 814 H. 816 E & P S 819
SL. 821 E 822 G E. & E
824 P. S, 829 G E, P S & H.
830 G E & H 831 H. 833
G. E 834 G E 835 P. S 836
G E. & P. S. 837 G E E &
P C 839 P. S & H 840 SL.
841 G E. 844 G. E 845 G E.
E. & H 852 G F. 854 G. E.
856 G. E 857 G E. 859 SL.
866 G. E. 867 G E 868 M.
869 M. 870 SL 871 G E.
874 E. 878 SL. 881 G. E. 882
SL. 889 SL. 890 G E 891 G E.
892 G E 893 S L. 894 G. E.
895 G E 898 G E. 901 G E.
904 SL. 905 SL., P S & P.A.
909 G E. 911 G E. 914 G E.
917 G. E 918 G E 919 G E.
920 SL 922 E. 923 G E. & E.
926 P. S. 927 G E. [illegible] SL.
931 G. E. 932 G E. 933 SL.
934 G E. 935 P S & G. 937 G.
944 G. E 946 G E 947 G E.
953 G. E. 954 G E 961 SL
964 G. E. 965 G E 973 G E
976 G. E. 977 G E 978 G E.
980 G. E 982 SL 985 P S
986 P. S. 988 G E [illegible] H.
993 H. 1005 G E 1007
G. E. 1008 G. E 1014 P S &
H. 1017 H. 1022 O H 1025
S. & O. U 1027 G E 1028
G E 1030 S. 1031 S & O T.
1037 G E 1039 SL 1044 G E.
1045 E & P. A 1049 O H
1052 SL. 1056 P S & H
1058 P. S & H. 1063 SL.
1070 SL. 1072 G E 1073 S
& O. U 1074 G E 1076
O T. 1077 SL 1079 SL 1086
G E. 1088 SL. 1090 O U.
1091 S & O U [illegible] H.
1100 G E 1102 G & O 1
1107 P. S.&H. 1108 P S &H.

బి ఎస్. సి

మొదటి సంవత్సరం ఫలితాలు
ఇంగ్లీషు, రెండవ భాష
పాస్ :- 2483 89 [illegible]
2693 2708 51 54 57 2841 47 60
2947 77 3026 31 32 40

ఇంగ్లీషు మాత్రమే
2101 03 05 11 13 14 40 46 47
50 58 54 55 57 59 60 61 64 67 68
75 79 90 91 93 95 2500 02 10 18
20 23 24 25 26 28 31 32 33 34 35
37 89 40 45 46 54 60 62 63 65 66
67 68 75 76 80 81 86 89 93 94 95
97 98 2607 12 14 19 21 27 29 35
39 42 51 61 66 67 69 74 [illegible] 84 89
92 97 99 2700 01 04 [illegible] 15
22 24 25 29 40 41 44 46 47 49 52
53 55 56 61 62 65 67 70 87 81 94
2801 02 03 12 13 14 15 18 23 25 29
30 31 33 36 38 39 40 43 48 49 55 58
59 61 65 69 76 78 82 90 91 95 98
99 2903 04 13 16 20 22 26 28 38
35 40 42 48 51 59 61 64 71 74 76
80 82 83 85 88 90 3000 01 06 10
14 16 17 18

రెండో భాష మాత్రమే
2408 30 31 34 38 41 43 91
94 97 2506 16 51 56 57 72 78 84
85 88 2610 17 32 61 65 84 2711
12 16 17 20 30 34 [illegible] 57 88 48
59 64 65 69 83 [illegible] 85 46
51 57 71 2910 12 21 36 38 86 [illegible]
3027 28 29 30 35 36 41
3033 34 ఫలితాలు నిలిపి వేయబడినవి.

బి. యస్. సి ఆఖరు పరీక్ష ఫలితాలు

ఇంగ్లీషు రెండవ భాష
27 86 165 265 271
ఆప్షనల్స్: 71 89 90 96 120
46 80 233 38 48 58 60 268
పాస్: 1 5 6 14 15 17 44 28 80
33 40 42 44 53 54 58 62 64 66 68
69 70 73 76 78 84 93 95 109 19 22
24 26 43 45 51 54 71 73 [illegible] 81 82
83 87 88 89 91 92 94 200 05 10 11
14 17 25 27 30 31 [illegible] 62
66 78.

ఈ క్రిందివారు ఆయా పరీక్షలలో ప్యాసైనారు.

సంకేతాల అర్థాలు

ఇ – ఇంగ్లీషు
కె – కెమిస్ట్రీ
బి – బోటనీ
యం – మాథమాటిక్స్
యస్ యల్ – రెండో భాష
పి – ఫిజిక్సు
జడ్ – జూఆలజీ
జి – జియాలజీ

2 E. 4 G. 6 E 7 P G 9
SL. G 10 P. 13 P. & G 17 E.
19. P. 21 E. 22 E. 26 E. 31 B.
32 B 37 E. 38 SL & Z 41 E.
44 E 45 E. & Z 46 [illegible] B & Z
50 E. 51 Z. 53 E. 56 E. 59 B.

(మిగతా 6 వ పేజీలో)

భారత-చైనా సరిహద్దు వివాదం:

నెహ్రూ ఆరోపణలకు హిరేన్ సమాధానం

న్యూఢిల్లీ, నవంబరు 21

సరిహద్దు ప్రాంతాలలో భారతదేశానికి వ్యతిరేకంగా జరుగుతున్నదని చెప్పబడుతున్న ప్రచారానికి కమ్యూనిస్టుపార్టీకి ఎట్టి సంబంధంలేదని కమ్యూనిస్టుసభ్యుడు హిరేన్‌ముఖర్జీ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ప్ర. సో. పార్టీ సభ్యుడు హేమ్ బారువా నోటీసిచ్చిన ఒక వాయిదా తీర్మానంపై ప్రసంగిస్తూ హిరేన్ ముఖర్జీ పైవిధంగా అన్నారు.

(ఈ వార్తలో తొలిభాగం నిన్న ఇచ్చాము మిగతాది నేడిస్తున్నాము. - సం.)

అంతకుముందు ప్రసంగిస్తూ "కొంతమంది వ్యక్తులు, బహుశా కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సరిహద్దు ప్రాంతాల్లో చైనాను సమర్థిస్తూ ప్రచారం చేస్తున్నట్లు" తాను గత ఆగస్టులో లోక్‌సభలో చేసిన ప్రకటనను మరొకసారి చదివారు.

ఈ విషయంలో కాలింపాంగ్ పరిస్థితినిగూర్చి పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు తన్నుగా తెలుసుకొంటూనే వుందనీ, అవసరమనుకున్న చర్యలను తీసుకుంటోందనీ శ్రీ నెహ్రూ అన్నారు.

"వాయిదా తీర్మానంలో ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో నూతనంగా కలసిన జిల్లాలను గూర్చి ప్రస్తావన వుందని చెపుతూ ప్రధాని నెహ్రూ ఇంకా యిలా అన్నారు.

"ఈ రకమైన ప్రచారం ఆ ప్రాంతాలలో యింకా కొనసాగుతూనే వుందనేది వాస్తవం. నేనా ప్రకటనను ఆగస్టు నెలలో చేసిన తరువాత, ఆ ప్రకటన సమగ్రనీయం కాదంటూ కమ్యూనిస్టుపార్టీకి సంబంధించిన ఒక పత్రిక అభ్యంతరాన్ని లేవదీసింది. అసలు వాస్తవమేమంటే, ఈరకమైన ప్రచారం, అంత పెద్దఎత్తున జరక్కపోయినా [illegible] కొనసాగుతూనే వచ్చింది. గతంలో ఆ ప్రచారం బహిరంగంగా సాగేది. ఆ తరువాత అది కొద్దిగా రహస్యస్థాయికి జారింది. చైనావాదన ఒప్పనీ, భారత ప్రభుత్వ వాదన తప్పు అనీ వారి ప్రచారం. "సరిహద్దు సమస్యను చైనా పరిష్కరించుకోవాలంటోంది. కాని భారత ప్రభుత్వానికి ఆ కోర్కెలేదు" ప్రచారంచేస్తున్నారు. అసలీ ప్రచారం వెనుకనున్న ఉద్దేశమేమంటే, చైనాలాంటి సోషలిస్టు దేశం మన దేశంపై దురాక్రమణ జరపడం అసంభవం అని, ఈ ప్రచారకుల ఉద్దేశం. దానితో బహుశాచాలామంది సభ్యులు ఏకీభవించరనుకుంటాను. చైనా ఎన్నడూ పాపంచేయదన్నంత యిదిగా ప్రచారంసాగుతూంది. చైనా సుగుణాల రాశి అని వారి అభిప్రాయం. కాని ఈ ప్రచారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుసు. ఇటువంటి ప్రచార సందర్భంలో కొంతమంది వ్యక్తులపై ఆ ప్రభుత్వాలు కొన్ని చర్యలు తీసుకున్నాయి. ముందుముందు అవసరమైతే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యనైనా తీసుకుంటాయి.

"ఈ ప్రచారమంతా సరిహద్దు ప్రాంతాల్లో జరుగుతుంది. అయితే అంతమాత్రాన భద్రతారాహిత్య పరిస్థితి ఏర్పడిందనడంగాని, విచ్ఛిన్నకర పరిస్థితులు ఏర్పడ్డాయనడంగాని సరైనదికాదు. అక్కడక్కడా కొంతమంది వ్యక్తులు ప్రసంగాలలోనూ, లేదా కొన్ని కరపత్రాలుపంచడం ద్వారానూ, లేదా ప్రయివేటు చర్యలలోనూ ఈ ప్రచారం చేస్తున్న మాటనిజం. అయితే మన సరిహద్దు ప్రాంతాలలో భద్రతారాహిత్య పరిస్థితి అన్న సమస్యేలేదు. ఎటువంటి గూఢచారి చర్యలూ జరగడం లేదు.

"ఈ సమస్యను ఇపుడు వాయిదా తీర్మానం ద్వారా చర్చించడం మంచిది కాదని నా అభిప్రాయం."

శ్రీ హిరేన్ విమర్శ

సరిహద్దు ప్రాంతాలలో జరిగే ప్రచారంతో కమ్యూనిస్టుపార్టీకి సంబంధం వుందన్న ప్రధాని నెహ్రూ మాటలకు కమ్యూనిస్టు నాయకులు ప్రొఫెసర్ హిరేన్‌ముఖర్జీ అభ్యంతరం తెలుపుతూ యిలా అన్నారు. అవకాశం చిక్కినప్పుడల్లా కమ్యూనిస్టులను కొట్టే పద్ధతిని ప్రధాని నెహ్రూ చేపడుతున్నారని నేను అనను. అలా అనాలని నాకోరికాకాదు. అయితే గత ఆగస్టు నెలలో ప్రధాని నెహ్రూ మా పార్టీ ఊసెత్తినప్పుడు, "సరిహద్దులో దేశద్రోహకర ప్రచారంలో పాల్గొన్న మా పార్టీ సభ్యులెవరో ఉదహరించవలసిందని శ్రీ నెహ్రూను నేను అడిగాను. కాని ఆయన వద్దనుండి స్పష్టమైన సమాధానమేమీ రాలేదు. కమ్యూనిస్టు పార్టీపై చేసే ఆరోపణలు కేవలం గాలి ఆరోపణలు. అసలీ ప్రచారం సాగిస్తున్న వారెవరో మా పార్టీ తెలుసుకోగోరుతోంది. ప్రధాని నెహ్రూ మాపార్టీపై చేసిన ఆరోపణలను రుజువు చేయవలసిందిగా కోరుతున్నాను."

దానిపై హోంమంత్రి శ్రీ పంత్ జోక్యం కల్పించుకుంటూ, సరిహద్దు ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగాని, లేక కార్యకర్తలుగాని వున్నారా? సరిహద్దుల్లో ఏ రకమైన ప్రచారం సాగుతోందో కమ్యూనిస్టు పార్టీయే స్వయంగా విచారణ జరిపిందా అని ప్రశ్నించారు.

ప్రధానికి కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి లేఖ

ఇందుకు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ సమాధానమిస్తూ, వాస్తవ విషయాలను కనుగొనడానికి ప్రధాని నెహ్రూ సహకారాన్ని అభ్యర్థిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి ఆయనకు లేఖ వ్రాశారని చెప్పారు. కమ్యూనిస్టుపార్టీకి సంబంధించినంతవరకూ, మాపార్టీకి సంబంధించిన ఏ ఒక్క వ్యక్తీ అటువంటి ప్రచారంచేసినట్లు కనిపించలేదని ఆయన అన్నారు. ఒకవేళ అటువంటి ఉదాహరణ ఏదైనా హోంమంత్రి దృష్టికివస్తే, ఆయన అందుకు తనకున్న అధికారాలను వినియోగించి ఏ చర్యనైనా తీసుకోవచ్చునని శ్రీ హిరేన్ ముఖర్జీ అన్నారు.

తరువాత శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్ మాట్లాడుతూ, ఉత్తర బెంగాల్‌లో స్వపరిపాలిత రాష్ట్రం కావాలని కమ్యూనిస్టుపార్టీ కోరిన విషయం వాస్తవంగాదా అనీ, ఈ కోర్కెను బలపరుస్తూ శ్రీ ముఖర్జీయే అనేక బహిరంగ సభలలో మాట్లాడలేదా అనీ ప్రశ్నించారు. శ్రీ ముఖర్జీ ఎటువంటి రకపు స్వపరిపాలన కావాలనుకుంటున్నారో తాను తెలుసుకోగోరుతున్నానన్నారు.

దానిపై శ్రీముఖర్జీ సమాధానమిస్తూ, పశ్చిమ బెంగాల్ ఉత్తర ప్రాంతాలు ఆ రాష్ట్రంనుండి విడిపోవాలని తానెన్నడూ అనలేదని అన్నారు. తాను చెప్పిందల్లా, స్వపరిపాలన కావాలని, ఆ ప్రాంతాల ప్రజలుచాలాకాలంగా కోరుతున్నందున వారికి ఏదోఒకవిధమైనస్వపరిపాలన వుండడం అవసరమనేనన్నారు. అంతేగాని ఆ ప్రాంతాలు పశ్చిమ బెంగాల్‌నుండి విడిపోవాలని చెప్పలేదని స్పష్టం చేశారు.

పశ్చిమబెంగాల్‌లోని ఉత్తరప్రాంతాలలో నివసిస్తున్న గూర్ఖాలకు ప్రాంతీయ స్వపరిపాలన కావాలన్న కోర్కెను పశ్చిమ బెంగాల్‌కు చెందిన పార్లమెంటు సభ్యులూ, ప్రజాసోషలిస్టు సభ్యులూ బలపర్చారు.

ఆ తరువాత ప్రధాని నెహ్రూ శ్రీ ముఖర్జీకి తిరిగి జవాబు చెప్తూ, సరిహద్దుల్లో జరుగుతున్న ప్రచారాన్ని గూర్చి గతసారి తాను ప్రత్యేక ఉదాహరణలు యివ్వలేక పోవడానికి కారణం, సాధారణంగా అటువంటి ప్రచారం జరగక పోవడమేనని అన్నారు. అంతేగాని, తాను కమ్యూనిస్టుపార్టీపైగాని,ఏయితర పార్టీపైగానిదాడికిరావడంలేదన్నారు. ప్రస్తుత దశలో ఆ పార్టీలో విభిన్నాభిప్రాయాలున్నాయన్న సంగతి అందరికీ తెలిసినదే నన్నారు. బెంగాల్ కమ్యూనిస్టుపార్టీ అభిప్రాయాలు అఖిల భారతపార్టీ అభిప్రాయాలకు భిన్నంగా వున్నాయన్నారు. అలాగే పంజాబ్ కమ్యూనిస్టుపార్టీ మరోవైపుకు లాగుతోందన్నారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: "ఇక్కడ నేను ఒకటి రెండు ఉదాహరణలు అయిష్టంతోనే పేర్కొంటున్నాను. అయితే దాన్నొక [illegible] చేయాలని నా ఉద్దేశం కాదు.

"గత నెల 8వ తేదీన డార్జిలింగ్‌లో ఆ జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఇందులో పార్టీ శాసనసభ్యుడు శ్రీ ఎస్. ఎస్. ముజుందార్ ప్రసంగిస్తూ, భారతదేశంపై చైనా ఎన్నడూ దాడిచేయదని పార్టీ కార్యకర్తలు ప్రజలకు చెప్పాలని, ఇందుకు భిన్నమైన ప్రచారంఏదిచేసినా అది భారత కమ్యూనిస్టుపార్టీని అగౌరవపరచినట్లేనని అన్నారు. జాతీయ మైనారిటీలకు చైనా ప్రాంతీయ స్వపరిపాలనను యిచ్చిందనీ, భారత భూభాగాలఆధారంగాఅనుకూలంగా [illegible] జరుపవచ్చుననే ఉద్దేశంతో చైనా తన సరిహద్దులను పటిష్ఠం చేసుకుంటుందనీ ఆ శాసనసభ్యుడు చెప్పారు.

ఒకవేళ పాకిస్తాన్ భారతదేశంపై దాడిచేసే పరిస్థితిలో చైనా భారతదేశానికి అండగా వుంటుందనికూడా పార్టీ కార్యకర్తలు చెప్పాలని ఆయన అన్నారు."

ప్రధాని నెహ్రూ మరో ఉదాహరణ పేర్కొంటూ యిలా అన్నారు "ఏప్రిల్ 18న గార్జ్యాల్ వద్ద కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల రహస్య సమావేశం జరిగింది. అందులో మాట్లాడిన శ్రీ కృష్ణ భట్టాచార్య ఆయన [illegible] చెందినకొన్ని ప్రాంతాలు తమవని చెపుతున్న చైనా వాదనను బలపర్చారు. చామోలీజిల్లాలోని జోషీమఠ్‌కుసమీపంలో చాన్స్యీ, ధాన్స్యీఅనే రెండు గ్రామాలున్నాయి. ఈ గ్రామాలు ఒకప్పుడు చైనా పాలన క్రిందవున్నవేనని ఆయన చెప్పారు.

"సెప్టెంబర్ 14న సిమ్లాలో జరిగిన పార్టీ సమావేశంలో హిమాచల ప్రదేశ్ పార్టీ సమితి కార్యదర్శి శ్రీ కామేశ్వరపండిట్ మాట్లాడుతూ, లడక్ ప్రాంతంలో చైనావారికి కొన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. చైనావారు నిర్మించిన రోడ్డుప్రాంతంపై వారిఅధికారాన్ని అంగీకరించాలన్నారు. అయితే తూర్పు సరిహద్దుల్లో భారతదేశంవైపువున్న మాక్‌మోహన్ రేఖ మీదుగావున్న భూభాగాన్ని చైనా భారతదేశానికి వదులుకోవాలని ఆయన అన్నారు.

"ఇవీ అప్పుడప్పుడూ భారత ప్రభుత్వాని కందిన సమాచారం."

[illegible] ద్వారా యిస్తున్న [illegible] పరిమితిని మరికొంత హెచ్చించడానికి కేంద్రప్రభుత్వం నిశ్చయించింది.

జపాన్ పార్లమెంటు ప్రత్యేక సమావేశం

టోకియో, నవంబరు 21

ఇకెడా ప్రధానమంత్రిగా నూతన జపాన్ మంత్రివర్గం ఏర్పాటుచేయడానికి వీలుగా జపాన్ పార్లమెంటు ప్రత్యేక సమావేశం డిసెంబరు 7న జరుగనున్నది. అదేరోజున ప్రస్తుత మంత్రివర్గం ప్రత్యేక సమావేశం జరిపి రాజీనామా యిస్తుంది.

ప్రధాని ఇకెడా వ్యాఖ్య

జపాను ఎన్నికలలో లిబరల్ డెమొక్రటిక్‌పార్టీ విజయానికి అర్థం, అమెరికా - జపాను సైనిక సంధిని జపాను ప్రజలు ఆమోదించుతున్నట్లేనని, నేడు ప్రధాని ఇకెడా వ్యాఖ్యానించారు.

కమ్యూనిస్టులకు ఇదివరలో ఒక స్థానం ఉండగా ఇపుడు మూడు స్థానాలు వచ్చాయి. అయితే దీన్ని చూచి గాభరా పడనవసరం లేదని, పదేండ్ల క్రితం కమ్యూనిస్టులకు 10 స్థానాలకు పైగా ఉండేవని జపాను ప్రధాని ఇకెడా అన్నారు.

కాంబేలో నూనె శుద్ధి కర్మాగారం

స్థాపనకు ప్రభుత్వం నిర్ణయించిందని కమ్యూనిస్టుసభ్యుని ప్రశ్నకు మంత్రిజవాబు

న్యూఢిల్లీ, నవంబరు 21

కాంబే ప్రాంతంలో నూనె శుద్ధి కర్మాగారాన్ని స్థాపించేందుకు భారత ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర నూనె, గనులశాఖామంత్రి శ్రీ కె. డి. మాలవ్యా కమ్యూనిస్టు సభ్యులు శ్రీ టి. బి. విఠల్‌రావ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా నేడు లోక్‌సభలో తెలియజేశారు.

కర్మాగారంలో ఏటా పదినుండి పదిహేను లక్షల టన్నులవరకూ నూనెను శుద్ధి చేయవచ్చునని మంత్రి అన్నారు.

కాంబే ప్రాంతంలో వినియోగించేందుకు కొత్తరకపు రుమేనియా యంత్రాలను రెంటిని ప్రభుత్వం కొనుగోలు చేసింది. అలాంటిది మరొకటి కొనాలని ప్రభుత్వం సంప్రతింపులు చేస్తున్నది.

గార్లలో బహిరంగ సభ

ఖమ్మం, నవంబరు 18

ఖమ్మం జిల్లా ఇల్లందు తాలూకా గార్ల పట్టణంలో ఈ నెల 16వ తేదీన కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన శ్రీ తోడేటి కొమరయ్యగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సభకు 2000 మంది ప్రజలు వచ్చారు. అంతకుముందు గొప్పఊరేగింపు జరిగింది.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ రజబ్ అలీ, ఇల్లందు తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ ఎ. మంగపతిరావు, ప్రదేశ్ గీతపనివారల సంఘ ఉపాధ్యక్షులు శ్రీ సంపెట రామారావుగార్లు వివిధ సమస్యలపై ఉపన్యసించారు.

తరువాత, గార్ల బాలబాలికలు బుర్రకథ చెప్పారు.

పాక్ సరిహద్దులో పోలీసు కాల్పులు

జమ్మూ, నవంబరు 21

పూంచా ప్రాంతంలోని మంధార్‌వద్ద భారత సరిహద్దు పోలీసులకూ, పాకిస్తాన్ సరిహద్దు సైనికులకూ, సివిలియన్లకూ మధ్య ఇటీవల కాల్పులు జరిగినట్లు నేడిక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి

పాకిస్తాన్ సైనికులు కాల్పులు ప్రారంభించిన సమయంలో భారత సరిహద్దు పోలీసులు సరిహద్దు ప్రాంతంలో గస్తీ తిరుగుతున్నారని ఈ వార్తలవల్ల తెలియ వచ్చింది. పాక్ సైనికుల కాల్పులకు ప్రతిగా భారత పోలీసులు కూడా కొన్ని రౌండ్లు ఎదురు కాల్పులు జరిపారట. ప్రమాద వివరాలింకా అందలేదు.

గత కొలది వారాలుగా పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతం నుండి తరలివచ్చే వారి సంఖ్య హెచ్చినట్లు తెలుస్తోంది. యుద్ధవిరమణ రేఖకు ఆవలి వైపునుండి ఇవతలకి వచ్చిన కొంతమంది స్త్రీ, పురుషులను భారత సరిహద్దు పోలీసులు అరెస్టు చేశారు కూడా.

లోక్‌సభ విశేషాలు

న్యూఢిల్లీ, నవంబరు 21

సుప్రీంకోర్టులో తాను నేరస్థుడు కాదని రుజువు చేసుకొనేందుకు కమాండర్ నానావతికి ఆర్థిక సహాయం చేయాలనే ప్రతిపాదనేదీ లేదని లోక్‌సభలో డిప్యూటీ రక్షణమంత్రి శ్రీ కె. రఘురామయ్య శ్రీ రాజేంద్రసింగ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

హిందీలో విజ్ఞానసర్వస్వ గ్రంథం 1964వ సంవత్సరాంతానికి పూర్తిఅవుతుందని కేంద్ర సమాచారశాఖామంత్రి డాక్టర్ కేస్కార్ తెలియజేశారు.

మరికొన్ని ప్రశ్నలకు విద్యామంత్రి తరఫున సమాధానం చెబుతూ శ్రీ కేస్కార్ యిలా అన్నారు:

విజ్ఞాన సర్వస్వ రెండవ భాగాన్ని కాశీనాగరీ ప్రచారిణీసభ తయారు చేసింది. అది ప్రస్తుతం ముద్రణలో వుంది. దీన్ని తయారు చేసేందుకయ్యే ఖర్చు భారతప్రభుత్వం భరించవలసి వుంటుంది. ఇప్పటికి రెండు లక్షల యాభైమూడు వేల రూపాయలు ప్రభుత్వం చెల్లించింది.

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు

న్యూఢిల్లీ, నవంబరు 21

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశం ఈ నెల 28వ తేదీన ఇక్కడ జరుగుతుంది. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ జెట్టి రాజీనామా నివ్వాలనీ, విశాల ప్రాతిపదికపై మంత్రివర్గాన్ని ఏర్పరచాలనీ ప్రదేశ్ కాంగ్రెసు చేసిన ప్రతిపాదనను సమావేశం పరిశీలిస్తుంది.

హుగ్లీనదిలో డ్రెడ్జర్ మునక

లోక్‌సభలో వాయిదా తీర్మానం

న్యూఢిల్లీ, నవంబరు 21

హుగ్లీ నదిలో డచ్చివారికి చెందిన డ్రెడ్జర్ నావ బోల్తాపడిన ఫలితంగా 18మంది వ్యక్తులు మరణించిన సంఘటనపై రేవు నావికా సలహాదారుడు విచారణ జరుపుతున్నాడని రవాణా మంత్రి డా॥ పి. సుబ్బరాయన్ ఒక వాయిదా తీర్మానానికి జవాబిస్తూ అన్నారు.

ఈ వాయిదా తీర్మానాన్ని శ్రీ త్రిదీబ్ కుమార్‌చౌదరి (ఆర్.ఎస్.పి.) శ్రీ యస్. యం. బెనర్జీ (స్వ) ప్రతిపాదించారు. నదిలోఅకస్మాత్తుగా పెద్దకెరటాలు లేచినందున ఈ ప్రమాదం జరిగిందని శ్రీ సుబ్బరాయన్ అన్నారు 12 మంది డచ్చివారు, ఒక సింహళీయుడు ఇతరులు 5గురు చనిపోయారని అన్నారు. ఇంతవరకు మూడు శవాలు మాత్రమే దొరికాయని చెప్పారు. విచారణ పూర్తిఅయిన తరువాత పూర్తివివరాలు తెలుస్తాయని అన్నారు.

ప్రమాదంపై సమగ్ర విచారణ అవసరమని నావికా సలహాదారుడు భావిస్తే ప్రభుత్వం తనకు [illegible]మని తోచిన పనిని చేస్తుందని శ్రీమతి రేణూచక్రవర్తి ప్రశ్నకుసమాధానంగా డా॥ సుబ్బరాయన్ అన్నారు.

జకార్తాలోని డచ్ బ్యాంక్ స్వాధీనం

జకార్తా, నవంబరు 21

జకార్తాలోని ఒక ప్రముఖ డచ్ బ్యాంకు మేనేజిమెంటును ఇండొనేషియా ప్రభుత్వ అజమాయిషీసంఘం స్వాధీనం చేసుకున్నది.

విదేశీ రుణం రూ. 670 కోట్లని శ్రీ మొరార్జీదేశాయ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 21

1960 అక్టోబరు 1వ తేదీ నాటికి ఇతర దేశాలకు భారతదేశం బాకీపడివున్న మొత్తం రుణం 670 కోట్ల 80 లక్షల రూపాయలు. ఇందులో ప్రపంచ బ్యాంకుకు ఇవ్వవలసిన బాకీ కూడ కలిసేవుంది.

ఇదికాక ప్రభుత్వ, ప్రైవేటురంగాలకు చెందిన ప్రభుత్వేతర సంస్థల చేతివున్న విదేశీ రుణం 98 కోట్ల 18 లక్షల రూపాయలు. మరో 60 కోట్ల, 71 లక్షల రూపాయలు ప్రైవేటు రంగానికి చెందిన సంస్థలు అంతర్జాతీయ ద్రవ్యనిధికి రుణపడి వున్నాయి.

ప్రస్తుతమున్న రుణంలో 366 కోట్ల, 89 లక్షల రూపాయలు 1961-62 నుండి 1970-71 సంవత్సరాల్లో భారత దేశం చెల్లించాలి.

పై వివరాలను ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ లోక్‌సభలో శ్రీ మహావీరత్యాగి అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

మేడికొండూరు సమితి స్థాయీ సంఘాల ఎన్నికలు

అధ్యక్షునిగ్రూపు ఓటమి

నర్సరావుపేట, నవంబరు 18

గుంటూరు జిల్లా మేడికొండూరు పంచాయతీ సమితి, స్థాయీ సంఘాల ఎన్నికలు మొన్న జరిగినవి.

ఈ బ్లాకు ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి నియోజకవర్గంగావడం వలన ఈ ఎన్నికలు ప్రతిష్ఠా సమస్యగా మారి పోటీలు జరిగాయి. సమితి అధ్యక్ష ఎన్నికలలో బ్రహ్మానందరెడ్డి గ్రూపుకు చెందినవారే నెగ్గారు. కాని తర్వాత, స్థాయీసంఘాల ఎన్నికలలో ప్రతిపక్షాలుఐక్యమై పట్టుదలగా కృషిచేశాయి. 2వ కమిటీలో ఒక సభ్యుడు (లాటరీలో) తప్ప మొత్తం 5 కమిటీలలోనూ మిగిలిన 29 స్థానాలకూ ప్రతిపక్షాలవారు ఎన్నికైనారు.

నెహ్రూ

(1వ పేజీ తరువాయి)

అంగీకారం కుదుర్చుకోవడంద్వారానే సాధ్యమవుతాయన్నారు.

వలసాధిపత్యం "ప్రపంచంలో మరొక ప్రధాన సమస్య" అనీ, అందులో చాలాభాగం ఇప్పటికే రద్దు అయిపోయినప్పటికీ "ఇంకా మిగిలిన భాగం కష్టాలు కలిగిస్తున్నదనీ" అన్నారు.

కాబట్టి యీ సమస్యను వాయిదా వేయడంవల్ల ప్రయోజనం శూన్యమన్నారు. ఈ వలస పెత్తందారీతనంక్రింద ఇంకనూ మగ్గుతున్న దేశాలు ఎంత త్వరగా స్వాతంత్ర్యాన్ని పొందితే అంత మంచిదన్నారు.

భారతదేశం అనుసరిస్తున్న తటస్థ విదేశాంగ నీతిని సమర్థిస్తూ,తటస్థ దేశాలన్నీ ఏదో ఒక రకమైన శిబిరంగా ఏర్పడాలని వచ్చే ప్రతిపాదన లన్నిటికీ తాను వ్యతిరేకనని ప్రధాని నెహ్రూ తెలిపారు.

కార్యదర్శికి బదులు కార్యదర్శివర్గం

ఐరాస సాంస్కృతిక సంఘంలో రష్యా సూచించిన మార్పు

పారిస్, నవంబరు 21

ఐరాస విద్యా సాంస్కృతిక సంఘంలోని ప్రధాన కార్యదర్శి పదవిని రద్దుచేసి, ఆ స్థానంలో కార్యదర్శి వర్గాన్ని ఏర్పరచాలని సోవియట్ ప్రతినిధి నేడొక ప్రతిపాదన చేశారు.

పారిస్‌లో జరుగుతున్న ఐరాస సాంస్కృతిక సంఘం సర్వసభ్య సమావేశంలో ఈవేళ ప్రసంగిస్తూ సోవియట్ ప్రతినిధి యిస్ జెలాపిన్ ఈ ప్రతిపాదన చేశారు.

ఐరాస సాంస్కృతిక సంఘంలో ఇప్పుడు పశ్చిమ రాజ్యాలకే ప్రాబల్యం ఉందని విమర్శించారు.

కల్తీనిరోధకచట్టాన్ని కఠినంగా అమలు పర్చాలి

అఖిలభారత సదస్సు హెచ్చరిక

హైదరాబాదు, నవంబరు 21

ఆహారపదార్థాల కల్తీ నిరోధక చట్టాన్ని కఠినంగాను, శీఘ్రంగాను అమలు జరపాలని యిక్కడ జరిగిన అఖిలభారత సదస్సు హెచ్చరించింది. వివిధరాష్ట్రాలలో ఒకేరకమైన నిబంధనలను రూపొందించాలని తెలియజేసింది.

మూడు రోజులుగా జరుగుతున్న సదస్సు నేటితో ఆఖరైంది.

ఇటీవల జయపూర్‌లో జరిగిన ఆరోగ్యశాఖా మంత్రుల సదస్సులో ఆహారపదార్థాల కల్తీ నిరోధక చట్టానికి సూచించిన సవరణలను ఈ సభవారు ఆమోదించారు.

ఆహారపదార్థాల కల్తీలో మొదటిసారి నేరంచేస్తే రు 500 జరిమానా విధించాలనీ, ఆహార పదార్థ తనిఖీ ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగాలను రాష్ట్ర సర్వీసులుగా మార్చాలనీ జయపూర్ సభలో తీర్మానించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ చట్టం ఏ విధంగా పనిచేస్తూందో పరిశీలించడానికి ఒక కమిటీని నియమించాలని సదస్సు సూచించింది.

ప్రతి రాష్ట్రానికీ మంచి లేబొరేటరీ ఒకటి ఉండాలనీ, శిక్షణ పొందిన సిబ్బందిని తయారుచేయడానికి శిక్షణా సంస్థలుండాలనీ సూచించారు.

మత్తుపదార్థాల వినియోగాన్ని పర్యావలోకనం చేయాలనీ, ఆహార పదార్థాలకు వేసే రంగులను చాలా పరిమితం చేయాలనీ సూచించారు.

సదస్సులో ఇంకా ఈదిగువ సూచనలు చేశారు:

పప్పుధాన్యాలకు, తృణధాన్యాలకు పురుగుపట్టకుండా క్రిమిసంహారక ఔషధాలను చల్లడానికి ప్రభుత్వం అనుమతి యిచ్చేముందు నిపుణులను సంప్రదించాలి.

పప్పుధాన్యాలకు రంగులు వేస్తే కఠినంగా శిక్షించాలి.

కల్తీ నిరోధక చట్టం నిబంధనల ప్రకారం వశపరచుకొన్న నూనెలు, కొవ్వుపదార్థాలను అమ్మివేసే విషయం ప్రభుత్వం ఆలోచించాలి. కల్తీ సరకులు పట్టుబడినపుడు వాటిని ధ్వంసం చేసే బదులు వేరేవిధంగా వినియోగించాలి.

ఐస్ క్రీము తయారీకి రెండురకాల ప్రమాణాలు ఏర్పరచాలి. ఒకటి పూర్తిగా పాలతో తయారుచేసేది, మరొకటి వనస్పతితో తయారుచేసేది. మొదటి రకానికి ప్రస్తుత ప్రమాణాలు తగ్గించకూడదు. రెండవదానికి వనస్పతితో తయారుచేసినట్లు చీటీఅంటించేట్లు చేయాలి.

చిన్న పొట్లాలకు కూడా సరియైన విధంగా చీటీలు అంటించాలి.

ఆహారకల్తీ నిరోధకసదస్సు అఖిల భారత ప్రాతిపదికపైతొలిసారి ఇక్కడ జరిగింది. వర్తకులూ, అధికారులూ అనధికారులు హాజరయ్యారు.

పాకిస్తానుచే 5 వికెట్ల నష్టానికి 90 పరుగులు

బరోడా జట్టుతో జరుగుతున్న పోటీలో

బరోడా, నవంబరు 22

బరోడా జట్టుతో జరుగుతున్న పోటీలో పాకిస్తాను జట్టు మొదట బ్యాటింగు ప్రారంభించి, భోజన విరామ సమయానికి 5 వికెట్ల నష్టానికి 90 పరుగులు మాత్రమే చేసింది. 44 పరుగులకే పాకిస్తాను 5 వికెట్లను కోల్పోవడం విశేషం. వలిస్‌మథియాస్ 23, ఇషార్ అల్తాఫ్ 28 పరుగులలో బ్యాటింగ్ చేస్తున్నారు. వీరిద్దరు కలిసి స్కోరును 90 పరుగుల వరకు తీసుకు వెళ్లారు.

సుస్థిర ప్రాతిపదికపై బ్యాంకింగ్ పరిశ్రమ

భారత ప్రభుత్వం తీసుకోనున్న చర్యలు

న్యూఢిల్లీ, నవంబరు 22

దేశంలో బ్యాంకింగ్ పరిశ్రమకు సుస్థిర ప్రాతిపదికను ఏర్పాటు చేసేందుకు అనేక చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వం తలపెట్టినట్లు తెలియ వచ్చింది.

ఈచర్యలలో ముఖ్యంగా డిపాజిటు ఇన్సూరెన్సు పథకం, బ్యాంకుల సాధారణ పెట్టుబడిని పెంచడం, పెద్దబ్యాంకులతో చిన్నవాటిని విలీనం చేయడం మున్నగునవి చేరివున్నాయని అంటున్నారు.

రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నరు శ్రీ ఎం. వి. రంగాచారి ఇటీవల అమెరికా వెళ్ళినప్పుడు అక్కడ డిపాజిటు ఇన్సూరెన్సు పథకాన్ని పరిశీలించి వచ్చారట. ఆయన తయారు చేసే నివేదిక ప్రభుత్వానికి అందిన పిమ్మట దానిపై వివిధ బ్యాంకులను సంప్రతించి ఒక నిర్ణయం తీసుకొంటారు.

ఇక చిన్నబ్యాంకుల వ్యాపారాన్ని పెద్దబ్యాంకులు తీసుకునే విషయంలో పెద్దబ్యాంకుల ప్రతినిధులు గత సెప్టెంబరులో ఆర్థికమంత్రితో సంప్రతించిన తర్వాత సుముఖంగానే వున్నారని తెలుస్తున్నది. ఆనాటి సమావేశంలో చిన్నబ్యాంకుల వ్యాపారాన్ని పెద్దవి తీసుకోడానికి నిరాకరించినట్లయితే చిన్నబ్యాంకులు దివాలాతీయగలవనీ, అప్పుడు బ్యాంకులన్నిటినీ జాతీయం చేయాలనే డిమాండు పెరుగుతుందని ఆర్థికమంత్రి వాదించారట.

ఇటీవల ప్రభుత్వం మూడు బ్యాంకులకు మారిటోరియం మంజూరుచేసింది. దానిని ఉపయోగించుకొని తమవ్యాపారాన్ని సుస్థిరం చేసుకొనడమో లేక పెద్ద బ్యాంకులలో కలిసి పోవడమో యీ బ్యాంకులు చేయాలి. చట్టం ప్రకారమయితే ఆయా వాటాదార్లను, డిపాజిటర్లను సంప్రతించకుండానే ప్రభుత్వం యీ బ్యాంకులను పెద్ద వాటిలో విలీనం చేయవచ్చు. కాని అలా విలీనం చేయబోయేముందు ఆ బ్యాంకులను ప్రభుత్వం సంప్రతించ గోరుతున్నది.

నూజివీడు స్టేషన్‌లో వాగెన్ల కొరత

హనుమాన్‌జంక్షన్, నవంబరు 18

హనుమాన్ జంక్షన్ మార్కెట్‌లో పాత ధాన్యం పెద్దగా కొనుబడి జరుగుటలేదు. కొత్త ధాన్యం బసంగి మాత్రమే కొంటున్నారు. ఇచ్చట బియ్యము సరఫరాకు గతవారం రోజులనుండి వాగెన్లు సప్లయిలేదు. ఉన్న బియ్యాన్ని అమ్ముకొనుటకు మిల్లు యజమానులు ప్రయత్నించుచున్నారు. గత వారంరోజులనుండి యిచ్చట బియ్యానికి మద్రాసులో గిరాకీ వుండుట మూలంగా లారీకి రు 400లు కిరాయియిచ్చి బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నారు. రోజు ఒకటికి 10 లారీల బియ్యం వారం రోజులనుండీ సరఫరా చేయబడుచున్నవి. అడిగిన వాగన్లలో సగంమాత్రమే సప్లయి చేస్తారనీ, అదికూడా సకాలంలో సప్లయి చేయరనీ, అందువల్ల నష్టపడవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నట్లుగా మిల్లుల వారు తెలిపారు. మార్కెట్‌లో వ్యాపారం మందంగావున్నది. (వి వి)

బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్, విదేశాంగమంత్రి లార్డుహోం నేడు లండన్‌నుండి ఇక్కడికి వచ్చారు. ఇటలీ ప్రధాని ఫాన్‌ఫానితో సంప్రతింపులకు వారు ఇటలీకి వచ్చారు. పాశ్చాత్య దేశాల సంబంధాలను గురించి, ఉత్తర అట్లాంటిక్ కూటమి గురించి వీరు చర్చించుతారు

"అభిమాని"తో కరచాలనం చేసిన హనీఫ్ వేలికి గాయం

బరోడా, నవంబరు 22

పాకిస్తాన్ క్రికెట్టుజట్టు సభ్యుడు హానీఫ్ మహమ్మద్ కుడిచేయిఉంగరం వేలుకు చిన్న గాయం తగిలింది. కనీసం నాలుగు రోజులు ఆయన ఆటలో పాల్గొనడానికి వీలుండదు. నిన్న సాయంకాలం పాకిస్తాను జట్టు ఇక్కడకు వచ్చిన సందర్భంలో ఆయన ఒక "అభిమాని"తో కరచాలనం చేసిన తరువాత తనవేలు తెగిఉండడం చూశాడు.

రైల్వే స్టేషను బయట హనీఫ్ కారులో కూర్చొనిఉండగా ఒక అభిమాని స్నేహపూర్వంగా చేయిచాచి ఆయనను పలకరించాడు. హనీఫ్ కరచాలనం చేశాడు. మరుక్షణమే తన వేలునొప్పి పెట్టడం, రక్తం స్రవించడం హనీఫ్ కనుగొన్నాడు.

ఈ సంఘటనవల్ల పాకిస్తాన్ జట్టువారు ఆందోళనచెందారు. కరచాలనం చేసి "అభిమాని" ఉంగరమో మరే వస్తువునో ధరించడంవల్లహనీఫ్ వేలుకు [illegible]గా గాయం తగిలి ఉంటుందని వారు భావిస్తున్నారు. పాకిస్తాన్ జట్టుకు స్వాగతం ఇవ్వడానికి వచ్చిన పెద్ద జనసమూహంలో ఈ "అభిమాని" కలిసి అదృశ్యుడయ్యాడు.

ప్రత్యేక పోస్టల్ స్టాంపు

న్యూఢిల్లీ, నవంబరు 21

ఐక్యరాజ్య సమితి బాలబాలికల నిధి 14వ వార్షికోత్సవ సందర్భంలో 1960 డిసెంబరు 11వ తేదీన భారత తంతి-తపాలాశాఖ 15 న. పై. విలువ గల ప్రత్యేక స్టాంపును ప్రచురిస్తున్నది.

పరీక్షా ఫలితాలు

(6వ పేజీ తరువాయి)

31 33 38 46 47 48 51 55 56 68 69 70 77 85 87 3101 06 13 14 20 24 30 40 59 63 79 84 88 91 3305 08 09 16 27 58

గ్రూపు బి.- 3050 60 81 83 89 90 91 93 94 3100 07 24 34 37 38 41 72 79 81 83 84 89 90 91 9 99 3201 17 09 15 17 19 25 28 83 60 61 65 66 74 89 85 83 94 3308 04 13 25 48 49 46 49 51 53 55 59 63 65 66 68 69 71 75 76 81 85 86

బి. కాం. ఫైనల్ పరీక్ష

ఇంగ్లీషు, రెండవ భాష

ప్యాస్ 405 06 10 18 64 546

ఇంగ్లీషులో మాత్రం

292 96 307 16 46 55 58 60 62 63 64 69 77 74 91 95 99 401 09 37 39 41 43 44 46 50 62 66 73 74 93 95 99 503 05 09 21 25 28 32 33 36 41 51 52 53 51 58 67 69

రెండోభాషలో మాత్రమే

814 19 407 14 58 93 513 20 24 37 33 47

పార్టు (2) కామర్సు

రెండో శ్రేణి · 321 98 453 506

పాస్ · 196 91 805 04 10 18 17

24 31 34 36 41 46 47 48 49 50 52 55 56 57 59 61 64 73 79 80 88 85 91 97 403 01 06 07 08 10 14 15 18 21 28 29 33 37 44 45 46 52 54 61 69 72 73 76 80 81 88 91 94 98 500 01 02 11 16 18 24 26 27 30 31 32 35 40 41 42 44 48 54 55 56 57 60 65 69 72 76

ఈ యేడాది జూలై మాసంలో భారత దేశంలో 76680 ఎలక్ట్రిక్ పంకాలు తయారుచేశారని ఒక అధికార ప్రకటన తెలుపబడింది.

దేవసుందరి



కేమెల్ యొక్క ఇంకు తీవ్రమైన ఇంకు
కేమెల్ సిరా స్పెషల్
1కటన ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి 11.
CML. 173A TEL

వినియోగదార్లకు ఒక గొప్పఅవకాశం
ఇప్పుడే దిగుమతిచేయబడిన
లిక్విడ్ పారఫిన్ బి. పి.
వ్యాజలైన్ తెలుపుమరియుపసుపుపచ్చ ఆహారపురంగులు-ఎసెన్సుఆయిల్స్-ఫార్మాస్యూటికల్స్ మొదలగునవి
వివరాలకు:
ఇండియాఆయిల్స్&కెమికల్స్కం,
గిరూ మేన్‌సన్స్, సుతార్‌చాళ్
జవేరిబజార్, పో. బా నెం 2067
బొంబాయి-2.
గ్రామ్సు: 'THIAMINE'

ఎలక్ట్రిక్ & రేడియో గైడ్
రేడియో మెకానిక్‌గా పూర్తి అనుభవము గడించి రు. 25/- లకు మాత్రమే రేడియో తయారు చేసుకొనుటకు, ఎలక్ట్రిసిటీ, రేడియో రిపేరింగ్, వైరింగ్, ఎలక్ట్రికల్ మెకానిజమ్ నేర్చుకొనటకు 117 సచిత్రములతో కూడి అన్ని పరిశ్రమలు నేర్చుకొనుటకు పనికివచ్చే అద్వితీయమైన పుస్తకము. ఎక్స్‌రే గైడ్ న్యూఎడిషన్ రు. 5/- టైలరింగ్ అండ్ కటింగ్ (సచిత్రములతో) రు. 4/-. వి. పి. చార్జీలు ప్రతి పుస్తకానికిరు1/-.
GLOBEBOOK DEPOT (V A)
P B 19 Aligarh.

లాటరీ గెలుపుకు
ప్రథమ బహుమానము రూ. 7½ లక్షలు. మరియు యితర 2500 బహుమానములున్నవి.
డ్రాయింగు తేదీ 31-11 60
S W 1 టిక్కెట్టు రు. 8-50
న.హై. H R C 1 టిక్కెట్టు రు.1-0
K C C. 1 టిక్కెట్టు రు. 1-0.
19 టిక్కెట్లు 1 బుక్కు. రు. 8-75 మాత్రమే. చాలా స్వల్పము [illegible]. ఈ క్రింది అడ్రసుకే [illegible] పంపి టిక్కెట్లు లేదా బుక్కులు తీసుకోండి
ఎల్, ఎస్ రామరాజన్,
(ఆర్గనైజర్) గదగ్, ధారవార్.

హైద్రాబాద్‌లోని ఎడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ

హైద్రాబాద్, నవంబరు 21

కేంద్ర ప్రభుత్వాధ్వర్యాన ఇక్కడ నడుపుతున్న ఎడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీకి కేంద్ర రవాణా, రహదారుల శాఖ మాజీకార్యదర్శి శ్రీ ఆర్. గుప్తను ప్రిన్సిపాల్‌గారు నియమించారు. శ్రీ గుప్త నేడు ప్రిన్సిపాల్ పదవిలో ప్రవేశించారు.

రేడియో

గురువారం నవంబరు 24

శక 1882 మార్గశిర 3

విజయవాడ

357.1 మీ [840 కిలోసై]

ఉదయం: 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని: మోక్షగుండ రామాయణ కీర్తనలు; 7-0 తె.వా; 7-15 పిప్పళ్ల మీరాదాసు: నాదస్వరం; 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; మధ్యాహ్నం: 12-30 కార్మికులకు (హై. రి); 1-0 పిప్పళ్ల మీరాదాసు. నాదస్వరం; 1-30 రేడియో కళాశాల – విశ్వవిద్యాలయాలకు; 1-50 తె. వా, 3-30 వయొలిన్; 3-45 మాధ్యమిక పాఠశాలలకు; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హైద్రాబాద్ వలె; 7-45 రాగం – తానం – పల్లవి (మ. రి); 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢి. రి); 8-40 లలిత సంగీతం: 9-0 ఆం. వా; 9-15 ఫిల్మ్‌సంగీతం, 9-30 జాతీయ రూపక కార్యక్రమం; 10-0 సంగీత నాటక గీతాలు – రామనాటకము నుండి, 10-30 సమాప్తి.

హైద్రాబాద్ (ఎ)

405.4 మీ [740 కిలోసై]

ఉదయం: 6-30 సుప్రభాత్, కార్యక్రమవివరణ; 6-40 భక్తిరంజని; 7-0 తె. వా; 7-15 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం. వా, 8-15 హిం.వా; 8-30 హిందూస్థానీ సంగీత పరిచయం; మధ్యాహ్నం: 12-30 కార్మికులకు – తీరిక వేళలలో కుటీర పరిశ్రమలు – ప్రసంగం; 1-0 శ్రీ సంసార్ [ఉర్దూ]; 1-30 రేడియో కళాశాల (వి. రి); 1-50 తె. వా, 2-0 శాస్త్రీయ సంగీత్; 2-10 ఉ. వా; 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ); 3-45 మాధ్యమిక పాఠశాలలకు; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా; 6-15 మరాటీ శ్రోతలకు; 7-0 తె. వా; 7-15 ఉర్దూ కవితా పఠనము: 7-30 రాష్ట్రాభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీ, శిశు సంక్షేమం – చర్చ; 7-45 రాగం-తానం-పల్లవి, 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విరామ సంగీతం; 8-45 క. డి. కటేకర్, 9-0 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 జాతీయ రూపక కార్యక్రమం (వి. రి); 10-0 క. డి. కటేకర్. రాగ్ యమన్ కల్యాణ్; 10-30 సమాప్తి.

హైద్రాబాద్ (బి)

49.02 మీ [6120 కిలోసై]

ఉదయం: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ.

30.86 మీ [9720 కిలోసై]

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు 1-0 ఎస్. రాజమణ్యఖం; 1-30 హై. ఎ. వలె: 2-10 శాస్త్రీయ సంగీతము: 3-45 హై. ఎ. వలె;

60.12 మీ [4990 కిలోసై]

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హై. ఎ. వలె; 9-0 ఆం. వా; 9-15 లలిత్ సంగీత్; 9-30 హై. ఎ. వలె; 10-30 సమాప్తి.

మద్రాస్ (బి)

211.8 మీ [1420 కిలోసై]

ఉదయం: 6-55 మంగళగానం; 7-0 తె. వా; 7-15 సంగీతమంజరి; 7-30 ఎస్. జ్ఞానాంబాళ్, 8-0 ఆం. వార్తలు.

211.8 మీ [1420 కిలోసై]

మధ్యాహ్నం. 12-0 కార్మికులకు [తమిళం]; 12-30 మాధ్యమిక పాఠశాలలకు; 1-0 కదంబం; 1-30 ఆం. వా; 1-40 గానమంజరి; 1-50 తె. వా; 2-0 మధుర గీతం; 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళం);

211.8 మీ [1420 కిలోసై]

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం [తమిళం]; 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు[ఆంగ్లం;] 6-0 ఆం. వా; 6-5 ప్రాంతీయ శెయినిగల్; 6-15 కార్యక్రమ వివరణ [తమిళం]; 6-20 భూమా కృష్ణస్వామి; 7-0 తె.వా; 7-15 వేణువు నిలయవిద్వాంసుడు, 7-45 రాగం-తానం- పల్లవి (మ. ఎ. వలె), 8-30 శ్రోతలు కోరిన పాటలు, 9-0 ఆం. వా; 9-25 వాద్య సంగీతం; 9-30 జాతీయరూపకకార్యక్రమం (తెలుగు) [వి. రి] 10-0 సంగీతామృతం, 10-30 సమాప్తి.

గుంతకల్లు మిల్లులో జవుళి వేతనసంఘ సిఫార్సులు

అమలుపరచనిచో నిరాహారదీక్షకు నిర్ణయం

గుంతకల్లు, నవంబరు 21

గుంతకల్లు సహకార నూలుమిల్లు మేనేజిమెంటు నవంబరు 30 వ తేదీ లోపల సక్రమంగా జవుళి వేతన సంఘ సిఫారసులను అమలు జరపని యెడల డిసెంబరు 1 వ తారీఖున యూనియన్ నాయకత్వాన శ్రీ కె. ఓబులేసుగారు (మిల్లులో కార్మికుడు, యూనియన్ కార్యకర్త) నిరాహార దీక్షను కొనసాగించాలని ఇటీవల మిల్లు ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం తీర్మానించింది,

ఈ తీర్మానం వివరించుటకుగాను 16 వ తేదీ సాయంత్రము గుంతకల్ ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు గేటు ఎదురుగావున్న మైదానములో గుంతకల్ టెక్స్టైల్ ఎంప్లాయీస్ యూనియన్ తరఫున బహిరంగసభ జరిగింది. సభకు యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. ఆర్. వీరన్నగారు అధ్యక్షత వహించారు. ఆదోని టెక్స్టైల్ కార్మిక నాయకులు శ్రీ కె. ఆంజనేయులుగారు జవుళి వేతనసంఘ సిఫారసులను గురించి వివరించారు. సహకార నూలుమిల్లునని చెప్పుకొంటూ, ప్రైవేటువారు అమలు జరిపినా యింకా ఈ సిఫారసులను అమలు జరపనందుకు మేనేజిమెంటు చర్యలను ఖండించారు.

కార్యవర్గ తీర్మానాన్ని ఆంధ్ర ప్రదేశ్ లేబరు కమీషనరు, అనంతపురం జిల్లా కలెక్టరు, లేబరు ఆఫీసరు, ఆంధ్రప్రదేశ్ టెక్స్టైల్ ఫెడరేషన్ మిల్లు మేనేజిమెంటులకు పంపించారు. బహిరంగసభలో కూడా ఈ తీర్మానం ఆమోదించబడింది. (వి. వి.)

వరద నివారణకై పెక్కు పథకాలు

అమలు జరిగాయని మంత్రి నివేదిక

న్యూఢిల్లీ, నవంబరు 21

దేశంలో వరదలను నివారించి ప్రజలకు తగు రక్షణలు కల్పించే పథకాలు అమలుజరపడంలో చెప్పుకోదగినంత అభివృద్ధి జరిగిందని కేంద్ర జలవిద్యుచ్ఛక్తిశాఖామంత్రి హాఫీజ్ మహ్మద్ నేడు లోక్‌సభలో తెలియజేశారు. దీనివల్ల అరవై లక్షలఎకరాలకు పైబడిన భూమి వరదలనుండి రక్షణ పొందింది. అలాగే అనేక గ్రామాలు, పట్టణాలు వరదల బారినుండి విముక్తి పొందాయి.

ఇటీవల వరదలవలన కలిగినకష్టం పరీక్షించి, భవిష్యత్తులో తీసుకోవలసిన జాగ్రత్తలపై మంత్రి ఒక నివేదికను సమర్పించారు.

బజారు ధరలు

విజయవాడ, నవంబరు 22

(మధ్యాహ్నం గం. 1 వరకు)

		రు.	అ.	పై
బంగారం				
మేలిమి పాట్లా		185	8	0
మూస		185	0	0
నవరసు		91	4	0
వెండి: 100 తులములు		223	0	0
1 తులము		2	4	0
ధాన్యం				
24 నెంబరు		రు 32	0	0
వంకసన్నాలు		29	8	0
12 నంబరు		28	12	0
అక్కుళ్లు		28	8	0
కుసుమ		28	8	0
బియ్యం				
24 నెంబరు		73	0	0
వంకసన్నాలు		69	0	0
12 నెంబరు		67	8	0
అక్కుళ్ళు		65	0	0
కుసుమ		65	0	0
అపరాలు				
మినుములు 240 శే.		49	0	0
కందులు	36/-	44	0	0
నల్లపెసలు[మాగాణీ]		49	0	0
పచ్చపెసలు 280		46	8	0
పచ్చపెసలు (మెట్టవి)	45/-	46	8	0
సెనగలు (దేశవాళీ)		53	0	0
,, (పంజాబు)		45	8	0
ధనియాలు26కుంచాలు	50/-	52	0	0
ఉలవలు	38-8-0	44	0	0
ఆముదాలు		55	0	0
పంచదార (ఉయ్యూరు)		118.14న.పై		
కొబ్బరినూనె డబ్బా	45 8 0	46	0	0
వెల్లుల్లి మణుగు	4 0 0	4	8	0
బెల్లం ,,	3 4 0	5	0	0
మిర్చి ,,	20/-	24	0	0
నీరుల్లి ,,	2 2 0	3	0	0
చింతపండు ,,	7 0 0	11	8	0
నువ్వులనూనె ,,		27	0	0
వేరుశెనగపప్పు 177 శే.		73	0	0
వేరుశెనగ నూనె మణుగు		22	0	0
కేక్ 160 శేనులు		25	8	0
కొబ్బరికాయలు 1000		158	0	0
సంచులు 100		157	8	0
డిటో ఫార్వర్డు		148	0	0
తవుడు 2 వ పట్టు		13	15	0
,, 3 వపట్టు		14	0	0

నర్సాపురం సబ్‌కలెక్టరు వద్దకు బంజరుదార్ల యాత్ర

మొగల్తూరు, నవంబరు 21

నరసాపురం సబ్‌కలెక్టరు వద్దకు మొగల్తూరు బ్లాకు బంజరు రైతులు 17న రాయబారం వెళ్ళారు. సుమారు 160మంది రైతులు పాల్గొన్నారు. మొగల్తూరు బ్లాకు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ పి. శ్యామసుందరరావు, సహాయ కార్యదర్శి శ్రీ కుక్కల వెంకన్న, శ్రీ పెన్మెత్స కృష్ణంరాజు, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ బి. పి. గోపాలరావుగార్లు నాయకత్వం వహించారు.

10-15 సంవత్సరాలనుండి బంజరు భూములు సాగుచేసుకుంటున్నా, యింతవరకు తమకు పట్టాలు యివ్వలేదనీ, పన్నులు కడుతూవున్నా అడంగులలో తమ పేర్లు చేర్చుటలేదనీ, యీ విధముగా వెంప, ముత్యాలుపల్లి గ్రామాధికార్లు అక్రమాలు చేస్తున్నారనీ కలెక్టరుకు తెలియజేశారు.

రైతులు చెప్పిన విషయాలు విని కలెక్టరు ఎవరంతటవారు పిటీషనులు పెట్టితే తగు విచారణ జరిపి పన్ను కట్టిన భూములకు పట్టా ఇస్తామని చెప్పారు.

ట్రావెలర్సు బంగళా కప్పు సామానులు చోరీ

గురజాల, నవంబరు 21

బ్రిటిష్ ప్రభుత్వ హయాంలోనే గుంటూరుజిల్లా గురజాల సమీపంలో నిర్మించిన రహదారిబంగళా కప్పు సామానులు – కడ్డీలు కలప సామాను, కిటికీలు, ద్వారబంధాలు, మొగరాలను ఆ గ్రామంలోని కొందరు కొద్ది రోజుల నుండి బహిరంగంగానే రంపాలుపెట్టి కోసుకొని తీసుకొని, వెళ్లుతున్నారు. ఇప్పటికి వంట గదులవి కార్ల షెడ్లవి, బంగళాసెంటరు హాలు దాదాపు పూర్తిగా ఎత్తుకుపోయారు. కొందరు కాంట్రాక్టర్లు యివి తీసుకొని వెళ్లితామ కాంట్రాక్టు తీసుకున్న ఇతర పనులకు వినియోగించుకుంటున్నట్లు తెలుస్తున్నది.

వనపర్తి తాలూకాలో ఆర్. టి. సి. బస్సుల స్థితి

వనపర్తి, నవంబరు 20

వనపర్తి తాలూకా ఆర్. టి. సి. డిపో బస్సులు సుమారు 15 రోజుల నుంచి నియమిత సమయంలో యానం చేయడం లేదు. అందువల్ల ఇతర చోట్ల బస్సులు దొరకక, రాత్రిపూట సామానులు కాపాడుకోలేక ప్రయాణీకులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అడవి ప్రాంతాలలో వారికి వసతిలేక ప్రాణభయంకూడా వేధిస్తున్నది. ఈనెల 11 వ తేదీ 1156 నంబరు బస్సు వనపర్తినుండి సాయంత్రం 4 గంటలకు మహబూబ నగరం వెళ్లవలసి ఉండగా 6 గంటలకు వెళ్లింది.

మహబూబనగరం డిపో నుండి కొల్లాపురానికి 40 సీట్లు గల పెద్ద బస్ వెళ్లుచున్నది. ఎక్కువ సంఖ్యలో ప్రయాణీకులు ఉంటారు. కాని వనపర్తి డిపోనుండి 27 సీట్ల బస్సే వెళ్లుతుంది. అందువల్ల ప్రజలకు చాలా యిబ్బంది కలుగుచున్నది. ఎక్కువ మందిని ఎక్కించుకుంటే పోలీసులు కేసు పెడతారని కండక్టర్ల భయం.

వనపర్తి తాలూకా డిపో బస్సులకు లైట్లు సరిగ్గా లేవు. అటు డ్రైవర్లకు, ఇటు ప్రయాణీకులకు కూడ కష్టంగా ఉంది. బస్సులకు బ్రేకులుకూడ సరిగ్గా లేనందున, ప్రజలు ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ప్రయాణం చేయవలసి వస్తున్నది.

సాలూరు తాలూకాలో మిడతల దండు వలన నష్టాలు

సాలూరు, నవంబరు 20

శ్రీకాకుళంజిల్లా, సాలూరు తాలూకాలో ఈ మధ్య మిడతల దండ్లవల్ల పిట్లాడ, మోసూరు గ్రామాలలో కొంత వరకు పంటలు నష్టమైనాయి. ఆ నష్టాన్ని పొందిన రైతులు తహశీలుదారుకు శిస్తు రెమిషన్ ఇప్పించాల్సిందిగా పిటీషన్‌లు దాఖలుచేసుకున్నారు. రెవెన్యూఇన్‌స్పెక్టరు పరిశీలించి ఆయా ఆర్జీదార్లు నష్టపోవటం నిజమేనని రిపోర్టు ఇచ్చియున్నారు.

తహశీలుదారు ఆ పిటీషన్‌లు పెట్టుకున్న రైతులకు విత్తుల విలువ మాత్రమే రెమిషన్ చేయగలమని చెప్పగా రైతులు అసమ్మతిగా వెళ్ళిపోయారు. సాలూరు పట్టణకమ్యూనిస్టు పార్టీ ఈనెల 14న తేదీన సమావేశమై తహశీలుదారుప్రకటనను విమర్శించింది.

కృష్ణా, గోదావరి నీటి తగాదా

కేంద్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోకూడదని విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 21

కృష్ణా, గోదావరి జలాల పంపిణీపై తగాదాను కేంద్రప్రభుత్వం చూస్తూ ఊరుకోవడం భావ్యంకాదని శాసన సభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు నిన్నరాత్రి విజయవాడ కొత్తపేటలో జరిగిన బహిరంగసభలో చెప్పారు.

పట్టణ కార్మికబృందం పదవ వార్షికోత్సవ సందర్భంలో ఈసభ జరిగింది.

కార్మికబృందం అధ్యక్షులు శ్రీ కెల్లా సూర్యనారాయణ సభికులకు స్వాగతం చెప్పారు. పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ తమ్మిన పోతరాజు సభకు అధ్యక్షత వహించారు.

సభాధ్యక్షులు ఉపన్యసిస్తూ కృష్ణా, గోదావరి నదుల నీటిపంపకం సమస్య ఆంధ్రుల అందరిసమస్య అనీ, అందుకు అందరూ ఆందోళన చేయాలన్నారు.

తిర్వాత శాసనసభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారిలా చెప్పారు:

తొమ్మిది సంవత్సరాలనాడు, కృష్ణా గోదావరి నదుల నీళ్ళపంపకం విషయంలోజరిగినఒడంబడికను యీనాడు తిరగదోడడానికి ప్రయత్నిస్తున్నారు. కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ మంత్రివర్గాలే ఉన్నప్పటికీ యీ సమస్యను తిరిగిలేవనెత్తారు. కేంద్రప్రభుత్వం చూస్తూఊరుకోవటం మంచిదికాదు. ఇది దేశానికే నష్టమైంది.

ఆ ఒడంబడిక జరిగినప్పుడు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం లేదు. కాని ఆనాడు ఆ ఒడంబడికపై సంతకం పెట్టినవారే, ఈనాడు కాదంటున్నారు. అంతర్జాతీయ న్యాయసూత్రాల ప్రకారం జరిగిన యీ ఒడంబడికను తిరగదోడటం తగనిపని. సాగుకు లాయకైన భూమి ఉంటే దానికి నీరు వాడుకోవటం న్యాయం.

నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఒకే దశలో పూర్తిచేస్తామని చెప్పారు. కాని ఇప్పుడు ఎప్పుడు పూర్తి అవుతుందో అర్థం కావటంలేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం ఆర్థికంగా సహాయం చేయడానికి సిద్ధం కావడం లేదు. రెండోప్రక్క అసలు యీ ప్రాజెక్టును ఆపివేయాలని మైసూరు, మహారాష్ట్రాల ప్రభుత్వాలు ఆందోళన చేస్తున్నాయి.

రాయలసీమ కరువు ప్రాంతంగా ప్రసిద్ధిచెందింది. అందుకే తుంగభద్ర ఎగువ ప్రారంభించాలని నిర్ణయం జరిగింది. కాని యింతవరకు దానిని ముగించలేదు. ఎప్పుడు ముగింపుచేస్తారో తెలియటంలేదు.

మన ప్రాజెక్టుల విషయం యీ విధంగా అధ్వాన్నస్థితిలో ఉంది.

పరిశ్రమలు కావాలని ఎప్పటినుండో కోరుతున్నాం. కాని ఒక్క పరిశ్రమ కూడా ప్రారంభించలేదు. విద్యుచ్ఛక్తి విషయం కూడా అదే విధంగా ఉన్నది. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి అందరూ అంగీకరించారు. కాని ఇది ఆపివేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ అన్యాయాలను ఎదుర్కొని, మన రాష్ట్ర అభివృద్ధికి అందరూ ఐక్యంగా నిలబడి ఆందోళన చేయాలంటూ తమ ఉపన్యాసం ముగించారు.

తరువాత పట్టణ కార్మిక నాయకులు శ్రీ వెల్లంకి సుబ్బారావు ప్రసంగిస్తూ, పట్టణంలో కార్మికుల స్థితిగతులను గురించి, చాకడిపోల అవసరాలను గురించి వివరించారు.

పిమ్మట ఏలూరు దళంవారు "బొబ్బిలి యుద్ధం" బుర్రకథ చెప్పారు.

'పరిష్కారం' పుస్తకావిష్కరణ

ఖమ్మం, నవంబరు 20

శ్రీ ఎం. హీరాలాల్ రాయ్ రచించిన "పరిష్కారం" (కథానికా సంపుటి) పుస్తకాన్ని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు యిక్కడ 15 వ తేదీన ఆవిష్కరించారు. ఇది ఖమ్మంజిల్లా రచయితలసంఘం పక్షాన ప్రచురించబడింది.

స్థానిక వీరాంజనేయస్వామి దేవాలయావరణలో యీ గ్రంథావిష్కరణోత్సవసభను జిల్లా రచయితలసంఘం ఏర్పాటు చేసింది. ఖమ్మం జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ జె. వెంగళరావు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శీలం పిద్దారెడ్డి, ఖమ్మం పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ గెల్లా కేశవరావు, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ టి. వి. నారాయణ, స్థానిక కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులూ, వివిధ సాహితీవేత్తలూ, అభిమానులూ అయిన అధికార, అనధికార ప్రముఖులనేకులు సభలో పాల్గొన్నారు. సుమారు వేయిమంది ప్రజలుకూడా వచ్చారు.

సభకు శతావధాని, ఉభయ భాషా ప్రవీణ శ్రీ హరిరామలింగశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. "రసజ్ఞత అనేదివుంటే ప్రపంచాన్నే రచయిత వశీకృతం చేసుకుంటాడు. అన్ని సభల కన్నా సారస్వత సభలు చాలాగొప్పవి. కావ్యము విశ్వశ్రేయ నిర్దేశితమైనది. సాహిత్యము విశ్వజనీనమూ, విశ్వోపకారకమూ అయినది" అని ఆయన అన్నారు. "కవిఃకరోతి కావ్యాని, రసం జానాతి పండితః" అనే సూక్తి నుటంకించారు.

ప్రభుత్వ బహుళార్థ సాధకోన్నత పాఠశాల సాహిత్యశాఖాధిపతి శ్రీ పుల్లాభొట్ల వెంకటేశ్వర్లుగారు 'పరిష్కారం' గ్రంథంలోగల ఉత్తమాశయాలనూ, ప్రతికథలోనూ నిర్దేశితమైన ప్రబోధాన్నీ, రచనా సంవిధానాన్నీ విమర్శనా దృష్టితో వివరించారు. స్థానిక ప్రజాసాహిత్య పరిషత్ అధ్యక్షులు శ్రీ కవిరాజమూర్తి మున్నగువారనేకులు గ్రంథాన్నీ, గ్రంథకర్తనూ ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రముఖ ఉర్దూకవులు శ్రీ షేక్ అహ్మద్, శ్రీ సికిందర్‌హుసేన్‌గారలు శ్రీ హీరాలాల్ రాయ్‌గారి కథలు మానవుడికీ, జీవితానికీ మధ్యన ఘనిష్ట సంబంధాన్ని ప్రేరేపించే ఆశాసూత్రాల లాంటివని చెప్పారు.

అనంతరం ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గ్రంథాన్ని ఆవిష్కరించారు. సాహిత్యంలో తమకు అంతగా ప్రవేశంలేకున్నా పెద్దలసాంగత్యమూ, అభిరుచీ అధికంగా వున్నాయనీ, రచయితల సంఘంవారి కోరికప్రకారం తానీ ఆవిష్కరణకు అంగీకరించావనీ ఆర్థికమంత్రి అన్నారు.

రచయిత శ్రీ హీరాలాల్‌రాయ్ మంత్రికీ, అతిథులకూ కృతజ్ఞత లర్పించారు. అనంతరం తేనీటి విందు జరిగింది.

నాగారం బ్లాకు కమ్యూనిస్టు సమావేశం

అర్వపల్లి, నవంబరు 20

నాగారం బ్లాకు కమ్యూనిస్టు కమిటీ యిటీవల సమావేశమై రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నిర్మాణం గురించి చర్చించారు.

డిసెంబరు 7 వ తేదీన జాజిగూడెంలో బ్లాకు వ్యవసాయ కార్మిక సదస్సు జరపాలనీ, డిసెంబరు 8 వ తేదీన నాగారంబ్లాకు రైతు సంఘ సదస్సు వర్ధమానకోట లేక తిర్మలగిరి గ్రామాలలోజరపాలనితీర్మానించారు.

టిబెట్‌లో ప్రశాంత జీవిత పరిస్థితులు

నేపాల్ ఇంగ్లీషు దినపత్రిక వెల్లడి

కాఠ్మండూ, నవంబరు 21

నేపాల్‌లోని కొన్ని ప్రాంతాలలో నివసిస్తున్న టిబెటన్ కాందిశీకులు తిరిగి స్వదేశం (టిబెట్) వెళ్తున్నట్లు స్థానిక ఇంగ్లీషు దినపత్రిక "మదర్ లాండ్" నేడు ప్రకటించింది. టిబెట్‌లో నేడు శాంతియుత పరిస్థితులు ఏర్పడ్డట్లు తమ బంధువులనుండి ఉత్తరాలు వచ్చినందున వీరు తిరిగి టిబెటు వెళ్తున్నారు. వారికి టిబెటులో ఘన స్వాగతం లభిస్తుందని కూడా ఆ బంధువులు చెప్పారని ఆ పత్రిక ప్రకటించింది.

హనుమాన్ జంక్షన్

హనుమాన్‌జంక్షన్, నవంబరు 16

శ్రీ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో ఆఖరి రిబేటురోజున ఇక్కడ 5 గంటలలో రు800 ల ఖాదీ అమ్ముడుపోయింది. ఏలూరు ఖాదీ గ్రామోద్యోగ కమీషన్‌వారి ఆధ్వర్యాన ఖాదీ అమ్మకం జరిగింది.

కవి సన్మానం

వరంగల్లు, నవంబరు 15

మహబూబియా ఉన్నత పాఠశాల ఆవరణలో గత శనివారం సాయంత్రం శ్రీ జె. వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన కవి, పండితులు, ప్రముఖ సంఘసేవకులూ అయిన శ్రీ గార్లపాటి రాఘవరెడ్డిగారి షష్టిపూర్తి సన్మాన సభ జరిగింది. సభలో విద్యాశాఖ మాజీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. కృష్ణారెడ్డి, శ్రీ జె. లక్ష్మినారాయణ, శ్రీ బజారు హనుమంతరావు, శ్రీ మంచెన సోమదేవు, శ్రీ ఛలిదెన నరసింహమూర్తి మొదలగు పురప్రముఖులు ప్రసంగించారు.

సభానంతరం కవిసమ్మేళనం జరిగింది. శ్రీయుతులు హరిరాధాకృష్ణమూర్తి, ముట్నూరి యజ్ఞనారాయణ శర్మ, ముదిగొండ వీరేశలింగశాస్త్రి, ఉదయరాజు శేషగిరిరావుగార్లు కవినీ, కవికృతులనూ, గుణగణాలనూ ప్రశంసిస్తూ పద్యాలు చదివారు. (వి. వి.)

'పెట్టుబడిదారీ దేశాలతో వ్యాపారం మనకు నష్టకరం'

గుంటూరుసభలో శ్రీ నాగిరెడ్డి వివరణ

గుంటూరు, నవంబరు 21

"పెట్టుబడిదారీదేశాలతో వ్యాపారము మనకు కొరివితో నెత్తి గోక్కున్నట్లే. కారణం వారి సరుకులు హెచ్చుధర, మనవి కారుచౌక. ఫలితంగా మన వ్యాపారంలో ఏటా 70 నుండి 100 కోట్లునష్టంవచ్చి మనకున్న 1000 కోట్ల స్టర్లింగ్ పౌండ్ల నిల్వ 140 కోట్లకు తగ్గింది" అని మొన్న యిక్కడ జరిగిన సభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి. నాగిరెడ్డి, ఎం. పి. గారు అన్నారు.

పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన ఈ సభకు శ్రీ కనపర్తి నాగయ్యగారు అధ్యక్షత వహించారు.

శ్రీ నాగిరెడ్డి ఇంకా ఇలా అన్నారు.

"రాజాజీకి నెహ్రూగారు కమ్యూనిస్టుగా కన్పడుతున్నారు. మాకు మాత్రం ఎంత జాగ్రత్తగా పరిశీలించినా అలాంటిది యేమీ కన్పడటం లేదు. అమెరికా వాళ్ళకు కూడా అలాగే నెహ్రూ, నాజర్, కాస్ట్రో లాంటివాళ్ళంతా కమ్యూనిస్టులుగానే కన్పడుతున్నారు. కాస్ట్రోను దింపాలని అమెరికా ప్రయత్నిస్తూంది. కాస్ట్రోకు రష్యా అండగా నిల్చింది. అందుకే మేము సరిసమానఫాయీలో అమెరికాతో వ్యాపారం వుండాలంటున్నాము. ఈ విధానం అనుసరించనందుననే అమెరికా మన నెత్తిన భస్మాసురహస్తం పెట్టటానికి, అంతరంగ విధానాల్లో జోక్యంతీసుకోటానికి ప్రయత్నిస్తోంది.

రష్యాతో వ్యాపారంలో మనకు నష్టంలేదు. దానితో మన వ్యాపారం 5కోట్లనుండి 60 కోట్లకు పెరిగింది. పెట్టుబడిదారీ దేశాలతో మనం చేసే వ్యాపారంలో ప్రతి సంవత్సరం 70 నుండి 100 కోట్లు నష్టం వస్తూంది. స్టేట్ ట్రేడింగ్‌ను రాజాజీ వ్యతిరేకిస్తున్నారు. స్టేట్ ట్రేడింగ్ దేశానికి లాభం. వ్యక్తుల చేతులలో వ్యాపారాలు, లాభాలు వుండాలంటుంది స్వతంత్ర పార్టీ. అమెరికాతో వ్యాపారంలో నష్టం యెంత వస్తుందో రాజాజీ యెందుకు చెప్పరు. ఈ విషయాలన్నీ ప్రజలు తెలుసుకోవాలి. దేశాన్ని పారిశ్రామికం చేసుకోవాలని అందరివాంఛ. దేశంలో 8 ఉక్కు కర్మాగారాలు, రైలుపెట్టెల కర్మాగారం, విద్యుచ్ఛక్తి కర్మాగారం మొదలైన పరిశ్రమలున్నాయి. ఈ 10 సంవత్సరాల తరువాత అనుభవాలను 3 వ ప్రణాళికలో యెంతవరకు వుపయోగపెట్టుకుంటున్నామో పరిశీలించటం అవసరం. విశాఖపట్నంలో ఓడల నిర్మాణం జరుగుతున్నది. ఓడల నిర్మాణం మనకు తెలియదు. అడిగినంత డబ్బు యిచ్చి ఫ్రెంచివాళ్లను నేర్పమన్నాం. 15 ఓడలు నిర్మించబడ్డాయి. నీళ్లలో ప్రవేశపెడితే కుడివైపుకు జరిగాయి. ఫ్రెంచివాళ్లు మనవాళ్లకు నేర్పేదేమిటో దీనినిబట్టి తెలుసుకోవచ్చు. కోటీశ్వరుల లక్షణం యిది. ప్రపంచంలో ప్రవీణులని పశ్చిమ జర్మనీ వాళ్లతో ఒప్పందం చేసుకొంటే వాళ్లు కూడా నేర్పలేదు. మనవాళ్లేస్వయంగా తంటాలుపడుతున్నారు.రష్యా నేర్పినసాంకేతిక సహాయంతో చైనాలో ఈనాడు స్వయంగా ఓడలు నిర్మించుకొంటున్నారు. వాస్తవానికి విశాఖపట్నంలో నిర్మించిన ఓడలు యీనాటి ప్రపంచంలో పడవలు మాత్రమే.

మనదేశంలో 3 ఉక్కు ఫ్యాక్టరీలు నిర్మించబడ్డాయి. రష్యా సాయంతో భిలాయిలో నిర్మింప బడిన ఉక్కు కర్మాగారం అనుకొన్న దానికంటే ఎక్కువ వుత్పత్తి సాగిస్తూంది. ఈ కర్మాగార నిర్మాణానికి రు 140 కోట్లు మాత్రం అయింది. పశ్చిమ జర్మనీవారిచే రూర్కెలాలో 170 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మాణమైన ఉక్కు ఫ్యాక్టరీలో అనుకొన్న దానిలో 50 శాతం మాత్రమే వుత్పత్తిజరుగుతున్నది. బ్లాస్టు ఫర్నేసు నెర్రలిచ్చింది. పెట్టుబడిదారీ దేశాలమధ్య వ్యాపారపోటీ సాగుతూంది. అందులో ఒకటైన జర్మనీ మనకు సరైన పద్ధతిలో ఉక్కు కర్మాగారం కట్టిస్తుందా? ఇది అసహజం కాదా? రూర్కెలా కర్మాగారాన్ని గురించి మంత్రి శ్రీ స్వర్ణసింగ్ గారు టీచింగ్ ట్రబుల్ వచ్చిందన్నారు.

ఇక బ్రిటిష్‌వాళ్లు నిర్మిస్తున్న దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం విషయం. ఇక్కడ పునాదులు సరిగానిర్మించబడలేదు. ఈ విషయం మన యింజనీర్లు తెలుసుకొన్నారు. ఎవరోమాఆఫీసుకు సంతకం లేకుండా యీ విషయం వ్రాశారు. పార్లమెంటులో ప్రశ్నిస్తే మంత్రి స్వర్ణసింగ్ వాస్తవమని అంగీకరించారు. అయితే కట్టుదిట్టం చేస్తున్నామని చెప్పారు. పెట్టుబడిదారీ దేశాల సహాయంతో ఏ దేశమైనా పారిశ్రామికం అయిందా? కాలేదు. సోవియట్ సహాయంతోఇలాంటి కర్మాగారాలుచైనాలో125నిర్మించారు.ఇప్పుడిప్పుడే మన ప్రభుత్వం కూడా గుర్తిస్తూంది. రానున్న 3 సంవత్సరాలలో 15 ఫ్యాక్టరీలు రష్యాసహాయంతో కట్టనున్నారు.భారతదేశం యికనైనా పెట్టుబడిదారీ దేశాల సాయంపై ఆశ వదలుకొంటే మేలు" అన్నారు.

మూల్పూరు మహిళా సమాజ స్థాపన

మూల్పూరు, నవంబరు 21

తెనాలి తాలూకా మూల్పూరు గ్రామములో "మహిళా సమాజము" నెలకొల్పబడింది. 16 న సాయంత్రం యిక్కడ మహిళలసమావేశానికి ఆంధ్రప్రదేశ్ సాంఘికసంక్షేమశాఖ సలహాసంఘ సభ్యురాలు శ్రీమతి ఆవుల జయప్రదాదేవిగారు అధ్యక్షత వహించారు.

మహిళాసంఘ ఆవశ్యకతను గురించి, గ్రామాభ్యుదయ కార్యక్రమములో మహిళల పాత్ర, గృహాలంకరణ, పారిశుధ్యము, పాకశాస్త్రము, ప్రసూతి – శిశుపోషణ, విద్యాభ్యాసము, కుటీరపరిశ్రమలు మున్నగు విషయములను గురించి గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ వెనిగళ్ళ వెంకట సుబ్బయ్య, గ్రామ సహకార పరపతి సంఘ అధ్యక్షులు శ్రీ మూల్పూరు లక్ష్మయ్య, శ్రీమతి జయప్రదాదేవిగార్లు విశదీకరించారు.

సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌స్పెక్టరు మహిళా సంఘములకు ప్రభుత్వము చేయు ఆర్థిక సహాయమును గురించి, మహిళా సంఘము నిర్వర్తించవలసిన విధులు, కార్యకలాపములు, ప్రజల సహకారమునుగురించి తెల్పారు.

సుమారు 300 మంది మహిళలు హాజరైన ఈ సభలో క్రింది కార్యవర్గం ఏకగ్రీవముగా ఎన్నుకొనబడింది.

శ్రీమతులు ఆవుల బాపమ్మ అధ్యక్షురాలు; కొల్లూరు వెంకాయమ్మ, మూల్పూరు రాజ్యలక్ష్మమ్మ ఉపాధ్యక్షురాండ్రు; ఆవులకృష్ణవేణి ప్రధాన కార్యదర్శిని; ఆవుల మంగమ్మ కోశాధికారిణి; కొల్లూరు నాగేంద్రమ్మ, మన్నె వెంకట సుబ్బమ్మ సహాయ కార్యదర్శురాండ్రు; మరో 9 మంది సభ్యురాండ్రు.

వరకట్నాలను నిషేధించండి

హైద్రాబాదు, నవంబరు 18

హైద్రాబాదునగర కష్టజీవిమహిళా మండలి సమావేశంలో సమాజ క్షేమం కోసం వరకట్న నిషేధపు చట్టాన్ని చేయడం అవసరమనీ, పార్లమెంటు చర్చలోవున్న వరకట్న నిషేధంబిల్లును ఆమోదించాలని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

అమలాపురం విద్యార్థిసభ

అమలాపురం, నవంబరు 20

అమలాపురం గాయత్రీ లాడ్జిలో జరిగిన కాలేజీ, హైస్కూలు విద్యార్థి కార్యకర్తల సభకు శ్రీ డి. వెంకటపతి గారు అధ్యక్షత వహించలేదని శ్రీ బి. హెచ్. వెంకటకృష్ణయ్యగారు తెలుపుతున్నారు.

ఒంగోలు హోటల్ కార్మిక సమావేశం

ఒంగోలు, నవంబరు 18

ఒంగోలు పట్టణ హోటలువర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశం మొన్న ఒంగోలులో జరిగింది. షుమారు 30 మంది కార్మికులు హాజరయ్యారు. పట్టణంలో దాదాపు 400 మంది హోటలు వర్కర్లు వున్నారు. వీరి నందర్నీ సమీకరించి బలమైన యూనియన్ను నిర్మించాలని తీర్మానించుకున్నారు.

ఒంగోలు న్యూ శివకేశవ హోటలు కార్మికులపై యజమాని, మేనేజర ప్రవర్తనను నిరసించారు.

శ్రీ పి. ఆర్. వేలాయుధన్ అధ్యక్షులుగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

సభలు – సమావేశాలు

విశాఖ జిల్లా యువజన మహాసభ డిసెంబరు 3, 4 తేదీలలో నక్కపల్లిలో జరుగుతుంది. ఉచిత భోజన ఏర్పాట్లు కలవు.

* * *

శ్రీకాకుళం జిల్లా యువజనసంఘ కార్యవర్గ సమావేశము యీనెల 26, 27 తేదీలలో శ్రీకాకుళంలోని జిల్లా యువజనసంఘ ఆఫీసులోజరుగుతుంది.

◆ ◆ ◆

హైద్రాబాద్‌జిల్లా పార్టీ మహాసభ పెద అంబరుపేటలో డిసెంబరు 8, 9 తేదీలలో జరుగుతుంది. శ్రీ రావి నారాయణరెడ్డిగారు జిల్లా పార్టీ మహాసభకు హాజరవుతారు.

హైద్రాబాద్‌జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ మహాసభల కార్యక్రమం ఈ దిగువ విధంగా ఉంది:

ఇబ్రహీంపట్నం తాలూకా పార్టీ మహాసభ ఆరుట్ల గ్రామంలో నవంబరు 29, 30 తేదీలలో జరుగుతుంది.

వికారాబాద్ తాలూకా పార్టీ మహాసభ కోపట్ల గ్రామంలో డిసెంబరు 2 వ తేదీన జరుగుతుంది.

మర్కి తాలూకా పార్టీ మహాసభ పెద అంబరుపేటలో డిసెంబరు 7 వ తేదీన జరుగుతుంది.

గుమాస్తాలపై పనిభారం

కృష్ణాజిల్లా పరిషత్తు ఆఫీసులో

బందరు, నవంబరు 21

కృష్ణాజిల్లా బోర్డులో ఎనభై సెకండరీ స్కూళ్లు ఉన్నప్పుడే పదముగ్గురు గుమాస్తాలుండగా, జిల్లా పరిషత్తు ఆఫీసులో ప్రస్తుతం షుమారు తొంభై సెకండరీ స్కూళ్ళకుగాను తొమ్మిది మంది గుమాస్తాలే ఉండటంవల్ల వారికి పనిభార మెక్కువైందనీ, అందువల్ల అదనంగా గుమాస్తాల పదవులను సృష్టించడానికి అనుమతికోసం ప్రభుత్వానికి వ్రాశామనీ, అనుమతి ఇంకా రాలేదనీ జిల్లా పరిషత్తు కార్యదర్శి తెలియజేశారు.

పరిషత్తు నాల్గవ స్థాయీ సంఘ సమావేశంలో శ్రీ పి. శ్రీరామమూర్తి (ఎం. ఎల్. సి.) గారు టీచర్ల జీతాల బట్వాడా, బిల్లులు, సెలవులు, ఇంక్రిమెంట్లు మంజూరులో ఆలస్యానికి గల కారణాలనుగూర్చి ప్రశ్నించగా పై జవాబు వచ్చింది.

జిల్లా కలెక్టరు శ్రీ బి. గంగోపాధ్యాయ సమావేశానికి అధ్యక్షత వహించారు.

పరిషత్తు సిబ్బందిలో కొందరిపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. వీటిపై విచారణ జరిపి యిద్దరు గుమాస్తాలను దూరప్రాంతాలకు బదిలీ చేశామని కార్యదర్శి తెలియజేశారు. ప్రతినెలా అయిదవతేదీ దాటకుండా జీతాల చెక్కులు పంపుతామన్నారు. కొత్త జీతాల బిల్లులను వెంటనే మంజూరు చేశామని, మిగతా విషయాలపై సత్వర చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

హరిజన సంక్షేమపాఠశాలలు

హరిజన సంక్షేమశాఖను జిల్లా పరిషత్తుకు కలిపారు. ఈ శాఖ క్రిందగల కొన్ని స్కూళ్లు, హాస్టళ్ళు పరిషత్తు పాలన క్రిందకురాని బందరు, గుడివాడ, విజయవాడ మునిసిపాలిటీల ప్రాంతంలో ఉన్నాయి. వీటి ఖర్చుకు డబ్బు మంజూరుచేసే విషయం చర్చకు వచ్చింది. ప్రభుత్వం లోగడనే ఈ విషయమై త్వరలో ఉత్తర్వులు పంపుతామని వ్రాసింది, కాని ఇంకా ఉత్తర్వులు రాలేదు. అందువల్ల ఈ ఖర్చు మంజూరును వాయిదా వేశారు.

ఇలాంటి ముఖ్యవిషయాలపై సత్వర నిర్ణయాలు ప్రభుత్వం చేయకపోతే హాస్టలు విద్యార్థులు, స్కూలుటీచర్లు డబ్బు అందక ఇబ్బందులుపడే ప్రమాదమున్నదని సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. అవసరమైతే చట్టాన్ని సవరించైనా ఈ ఇబ్బందిని తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

"హరిజన సంక్షేమం పద్దు క్రింద పాఠశాలల నిమిత్తం కేటాయించిన మొత్తంతో సమితి పాఠశాలలకు అదనపు కట్టడాలను కట్టించి హరిజన పిల్లలను గూడా వారికి ప్రత్యేక పాఠశాలలు లేకుండా సమితి పాఠశాలల్లో యేభేదంలేకుండా చేర్పించడానికి ప్రభుత్వం ఆమోదించాలి" అని తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు నాల్గవస్థాయీసంఘం చేసిన తీర్మానంపై రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల అభిప్రాయాన్ని సేకరిస్తున్నది. జిల్లాకు రెండుస్కూళ్ళలో మాత్రమే ఈ పద్ధతిని ప్రయోగించి ఫలితాలను గమనించాలని కృష్ణా జిల్లా పరిషత్తు నాల్గవ స్థాయీ సంఘం తీర్మానించింది.

వచ్చే విద్యాసంవత్సరంలో గంద్రాయి, కన్నెవీడు, భీమవరం గ్రామాల్లో మిడిల్ స్కూళ్లు స్థాపించాలని తీర్మానించారు. అయిదు గదులు, మూడెకరాలస్థలం ఈ గ్రామస్థులు ఇస్తే చాలుననే సూత్రాన్ని ఆమోదించారు.

ఆర్థికమంత్రికి బంగారు, వెండి వ్యాపారుల వినతి

విజయవాడ, నవంబరు 21

గుంటూరు వెండి, బంగారు వ్యాపారుల సంఘంవారు ఈ నెల 18 వ తేదీన విజయవాడలో ఆర్థికమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డినికలుసుకొని, శారీబంగారం, శారీబంగారం వస్తువులపైపన్నునుగూర్చి ఒక మెమోరాండం సమర్పించారు. శ్రీయుతులు మహబూబ్ ఖాన్, నిమ్మల సాంబశివరావు, అబ్దుల్ సత్తార్ సాహెబు, షాపేర్జాజీ మల్లు, నరహరిశెట్టి ఆంజనేయులునాయుడుగార్లు ఈ ప్రతినిధి వర్గంలో ఉన్నారు.

అక్రమంగా రోడ్డు రోలరు డ్రైవర్ బదిలీ

విజయవాడ, నవంబరు 16

విజయవాడ, హైవేసు సబ్‌డివిజన్ (కృష్ణా) తదితర సబ్ డివిజనులలో దాదాపుగా 20 సంవత్సరాల సర్వీసు కలిగిన శ్రీ యస్. వైకుంఠం (స్టీమ్ రోడ్డురోలరు డ్రైవరు) గారిని, తనకు అధికారం లేకపోయినా సూపరింటెండింగ్ ఇంజనీయరు, (హైవేసు, 3వ సర్కిల్ ఒంగోలు డివిజన్) గురజాలకు ఈనెల 6వ తారీఖున బదిలీచేస్తూ ఉత్తరువులు ఇచ్చారు.

గుజరాత్‌లో మూడు రోజులపాటు పర్యటించి రాజాజీ మంగళవారం ఉదయం బొంబాయికి చేరుకొన్నారు.

అనంతపురంజిల్లా మొత్తంలో ముంగారిపంటలకు పూర్తినష్టం

బాగాపండుతాయనుకున్న చోట్లకూడా నాలుగణాల పంటకు మించని వైనం

ఉరవకొండ, నవంబరు 21

అనంతపురంజిల్లాలో ఈసారి జిల్లా మొత్తంపైన వేరుశనగ, కొర్ర విత్తనం చాలా ప్రాంతాల్లో వేయలేదు. ఎర్రనేల ప్రాంతాల్లో వేసిన ముంగారి పంటలు వర్షాభావంవల్ల దాదాపు ఎండిపోయినవి. వేరుశనగకువిత్తనాలు కూడా తిరిగి రావు. మొత్తం ఎర్రనేల తాలూకాలలో (అనంతపురం, కదిరి, ధర్మవరం, పెనుకొండ, హిందూపురం, మడకశిర, రాయదుర్గంలో సగం, కళ్యాణదుర్గంలో సగం, గుత్తిలో సగం, ఉరవకొండలో సగం) ముంగారి పంటలు దాదాపు పూర్తిగా లేవు. అక్కడక్కడ పడిన చినుకులకు కొన్నిచోట్లమాత్రం బాగా పండుతాయనుకొంటే అదికూడ 0-4-0 పంటకు మించదు. మిగిలిన ప్రాంతాల్లో బొత్తిగా లేదు. ఇక రేగడి ప్రాంతాల్లో (గుత్తి, తాడిపత్రి, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం తాలూకాలలో సగభాగం) ప్రత్తి, తెల్లజొన్నమాత్రం విత్తుకొన్నారు. కాని విత్తిన తర్వాత యింతవరకూ ఆ ప్రాంతాల్లో వర్షం రాలేదు. ఇంకొక వారం పది రోజుల్లోనైనా వర్షం రాకపోతే ఈ రెండు పంటలుకూడ పండే ఆశలు లేవు.

ఈ పరిస్థితులన్నీ పర్యాలోకిస్తే జిల్లా మొత్తంపైన వర్షం వచ్చినా కొన్నిచోట్లమాత్రం 0-4-0 పంట మించదు, మిగిలిన ప్రాంతాల్లో అంతే నల్లరేగడి ప్రాంతాల్లో వర్షం రాకపోతే అసలు పంటలేమాత్రం పండే అవకాశాలు లేవని తెలియగలదు.

అన్ని ప్రాంతాల్లోనూ కూలీలకు బొత్తిగా పనులు లేవు. జిల్లాలోని పలుప్రాంతాలనుండి వందలు వేలుగా మైసూరు రాష్ట్రానికి పనుల కొరకు తరలిపోతున్నారు. జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న తుంగభద్ర ఎగువ (కుడి) కాల్వ పని ఎక్కువమంది కూలీలను ఆకర్షించ లేకపోతున్నది. కారణం అక్కడ సరిపి 1కి 0-12-0 కూలి కూడ గిట్టకపోవడం, కంట్రాక్టర్లువారం పది రోజులైనా కూలియివ్వకపోవడం.

ఇక సంఘాలు చేసిన రోడ్డు పనులకు రోడ్డు (వెడల్పు దాదాపు ఒక గొలుసు ప్రమాణం) భూమిని రైతులు ఉచితంగా యివ్వాలి. వేయాల్సిన రోడ్డు పొడుగునా ఉన్న పట్టాదారులంతా ముందుగా భూమి ఉచితంగా యిస్తామని ఒప్పుదల పత్రాలు యిస్తే తప్ప రోడ్డుపని ప్రారంభంకాదు.

జిల్లాలో అక్కడక్కడ కొన్ని చౌకధాన్యపుషాపులు తెరవబడినవి. మొదట్లో ఒకటి రెండు వారాలు ముగ్గిన బియ్యం రు. 1-1-0 కు 2 శేర్లు వేశారు. కాని తర్వాత దానిరేటు 1-3-0, 1-6-0, 1-9-0 పెరిగింది. ఇప్పుడు 0.78 నయాపైసలకు 1 శేరు బియ్యం వేస్తున్నారు. 2 రూపాయల బియ్యం తీసుకునే వాడు ఒక రూపాయి పుచ్చిన గోధుమలుకూడా తీసుకోవాలనే షరతువుంది.

ఇక పంచాయతీ సమితులకు వస్తే కరువు సందర్భంలో సమితులు నిర్వహించిన కర్తవ్యం చాలా తక్కువ. ఉదాహరణకు ఉరవకొండ పంచాయతీ సమితి యేరియాలో నాలుగు రోడ్డు పనులు మాత్రం ప్రారంభమైనవి (మొత్తం పొడుగు 20 మైళ్ళు). ఇవి10 గ్రామాల కూలీలకు నాలుగువారాలని కూలితో పనులు కల్పించలేవి. మిగిలిన సమితి యేరియాలలో ఇంకా తక్కువ. సమితులలో వ్యవసాయానికి సంబంధించిన బడ్జెటు, విత్తనముల సప్లయి చాలాతక్కువ.

ఉదాహరణకు ఉరవకొండ సమితిలో రు 20000/-లు మాత్రం వ్యవసాయ శాఖకు కేటాయించారు. అవికూడాయింతవరకు రైతులకు అప్పుల క్రింద బట్వాడా కాలేదు.

ఈపరిస్థితుల్లో ప్రభుత్వము వెంటనే యీక్రింది చర్యలు తీసుకోవాల్సివుంది.

1. మొత్తంజిల్లాలో ముంగారి పంటలకు శిస్తురెమిషన్ యివ్వాలి.
2. కరువుపనులు ప్రారంభించుటకై పరిహారం యివ్వకుండా భూములిమ్మని అడిగే పద్ధతికి స్వస్తిచెప్పడం.
3. ప్రారంభించిన కరువు పనులు పూర్తయ్యేవరకు విరమించరాదు.
4. విరివిగా మేత తక్కావీ జీవనభృతి అప్పులు యివ్వడం.
5. బియ్యం అమ్మకం దార్లకు ప్రభుత్వము సబ్సిడీ యిచ్చి తక్కువ రేటుకు బియ్యం సప్లయి చేయుటం.
6. మధ్యప్రదేశ్ నుండి పచ్చజొన్నగాని, తెల్లజొన్నగాని విరివిగా కూలీలు కొనుటకు వీలుండు రేటుకు అనగా రు. 1-00 కు 3¼ శేర్లు సప్లయి చేయుటం.
7. రాయలసీమ శాశ్వత కరువు నివారణకు పరిష్కారమైన తుంగభద్ర ఎగువకాల్వ పూర్తి స్కీమును వెంటనే ప్రారంభించటం.

మెట్ట పంటలన్నీ నష్టం

హుజూరునగర్ తాలూకా పరిస్థితి

హుజూరునగర్, నవంబరు 20

ఈ సంవత్సరం హుజూరు నగర్ తాలూకాలో మెట్ట పంటలు అన్నీ దాదాపుగా పోయాయి. పెసరపంట నామరూపమే లేకుండా పోయింది. వేరుశనగ రూపాయికి పావలా పంట వచ్చే అవకాశం ఉంటేనప్పటికీ, సగం భూమిలో పోయింది. సగం రైతుల చేతికి వచ్చింది. పెట్టుబడి, కూలి యిచ్చినవి చూచుకుంటే కొందరికి ఖర్చులు కూడా పూడలేదు.

జొన్న దొంగ్ర భూములలో 4 అంగుళాలకు, రేగళ్ళయితే 6 అంగుళాలకు మించి పైరు పెరగలేదు. రూపాయకు బేడ పంట కూడా పండుతుందనే ఆశలేదు. పశువుల మేతకూడా తరుగుపడుతుంది. ఇప్పటి కప్పుడే పైర్లు ఎండిపోతున్నవి. మిరప తోటకు విపరీతంగా రోగాలు వచ్చాయి. బలానికి ప్రభుత్వ ఎరువుల సప్లయి లేదు. ఇది సగం పంట కావడముకూడా కష్టమే.

అనంతపురం జిల్లాలో 60 క్షామనివారణ కేంద్రాలు

గుంతకల్లు, నవంబరు 21

అనంతపురం జిల్లాలో ఏర్పడిన క్షామ పరిస్థితుల తాకిడి నుండి రైతు, కూలీ ప్రజలను కొంతవరకైనా ఆదుకొనేందుకుగాను, భారత్ సేవక్ సమాజ్ 60 క్షామనివారణ కేంద్రాలను స్థాపించింది. వీటిద్వారా రోజుకు పదివేల మంది అన్నార్తులకు భోజన సహాయం అందజేయబడుతూవుంది.

ఈ 60 కేంద్రాలలోనూ, సమాజ్ కార్యకర్తలు యింటింటికివెళ్ళి సహాయానికి అర్హులైనవారికి రేషన్ కార్డులను పంచిపెట్టారు. ఆయా కేంద్రాలలో ఈ కార్డులను చూపిన వారందరికీ - పెద్దలకు పది ఔన్సులు, పిల్లలకు 5 ఔన్సుల చొప్పున - ప్రతిరోజూ వుచితంగా బియ్యపు అన్నం సరఫరా చేయబడుతున్నది.

మలంనెత్తి మీద పెట్టుకు పోవలసిన అవస్థ

ఒంగోలు, నవంబరు 15

ఒంగోలు మునిసిపాలిటీలో మలం తీసుకొని పోయేబండ్లు ఎక్కువభాగం చెడిపోయాయని, వాటిని మరమ్మతు చేయించాలని కోరుతూ మునిసిపల్ వర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

మలం తీసికొని పొయ్యే బండ్లు ఎక్కువభాగం చెడిపోయినందువల్ల కార్మికులు మలాన్ని తట్టలలో వేసి భుజం మీద పెట్టుకొని మోసికొని పోవలసి వస్తున్నది. కాబట్టి వెంటనే ఆ బండ్లను మరామత్తు చేయించాలి, లేకపోతే క్రొత్తవి తెప్పించాలని తీర్మానంలో వివరించారు.

తోటి పనిచేసే కార్మికులు ఉదయం పూట మాత్రమే ఆపని చేస్తున్నారు. వారిని సాయంకాలం ఇతర పనులకు పంపుతున్నారు. అందువల్ల అన్నిదొడ్లు సక్రమంగా శుభ్రం చేయలేకపోతున్నారు. కాబట్టి వారిని వేరే పనికి పంపరాదనీ, ప్రతిబంకికి యిద్దరు మగ కార్మికులను ఏర్పాటు చేయాలని వేరొక తీర్మానం చేశారు.

మునిసిపాలిటీలోవున్న ట్రాక్టరు చెడిపోయింది. అందువల్ల కార్మికులు చెత్తను డిపోవద్దకు బండ్లలోనే లాగుకొని పోవడం కష్టంగావుంది. కాబట్టి వెంటనే ఆ ట్రాక్టరును మరామత్తు చేయించాలని కోరారు.

యర్రగుంటపల్లి భూములపై "స్టే"

యర్రగుంటపల్లి, నవంబరు 20

చింతలపూడితాలూకా యర్రగుంటపల్లి గ్రామంలోని డి. సి. రిజర్వుడు నర్సాపు భూముల్లో యీ ఏడు హరిజనులు చేసిన వరిసాగుల్లోని పంటను 2 ఏండ్ల క్రిందట ఎవిక్ట్ కాబడిన హరిజనేతరులు మాజీ కరణం మాధవశాస్త్రి ప్రోత్సాహంతో దౌర్జన్యంగా పంటను పట్టుకుపోయే ప్రమాదాన్ని నివారిస్తూ, తాలూకా మేజిస్ట్రేటు శ్రీ కె. సింహాచలంగారు మొన్న 144వ సెక్షన్ జారీచేశారు. దీన్ని స్వాగతిస్తూ భూములపై తమకు పట్టా యివ్వాలని హరిజనులు ప్రభుత్వాన్ని కోరారు.

ముమ్మిడివరం - కొత్తలంక రోడ్డు

కొత్తలంక, నవంబరు 21

ఐలెండులోని గ్రామాలను కలిపే ముమ్మిడివరం - కొత్తలంక రోడ్డును నిర్మించాలని అమలాపురం తాలూకా కమ్యూనిస్టుకమిటీ సమావేశంలో జిల్లా పరిషత్తును కోరుతూ ఒక తీర్మానం చేశారు. ఈ రోడ్డు ముమ్మిడివరంనుండి కొత్తలంకమీదుగా ఐలెండులోని కేశనకుర్రును కలుపుతుంది.

ఈ సమావేశము ఈనెల 15, 16 తేదీలలో కొత్తలంక గ్రామంలో శ్రీ అల్లూరి సోమరాజుగారి అధ్యక్షతన జరిగింది. సభలోజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ పెనుమాటి వెంకట్రావు గారుకూడా పాల్గొన్నారు.

తాలూకాలోని పార్టీ, ప్రజాసంఘాలను బలవత్తరంగా నిర్మించేందుకు విస్తృతంగా చర్చలు జరిపిన అనంతరం నిర్దిష్టమైన నిర్ణయాలు చేయబడినవి. తాలూకా ఉద్యమాన్ని నడిపేందుకు సంవత్సరానికి 4 వేల రూపాయలు అవసరమని, యిందుకు జనవరినుండి మార్చినెలవరకు పార్టీ యంత్రాంగంతా కదలి వసూలుచేయాలని, పది గ్రామాలలో వరికోతలులోనే పార్టీ నిధిని సేకరించాలని నిర్ణయింపబడింది.

కల్లూరు గోదాం నుండి ఎరువుల బ్లాక్ మార్కెట్

చెన్నూరు, నవంబరు 18

ఖమ్మం జిల్లా మధిర తాలూకా కల్లూరు బ్లాకులోని కల్లూరు గోదాం నుండి చెన్నూరు గ్రామస్థులు దారా ఒసవయ్య, సడిపల్లి అప్పారావుగార్లు తమ స్వంతబండ్లపైన నిన్నటి ఉదయం పదిబస్తాలు అమ్మోనియం సల్ఫేటును తియ్యటూరు బ్లాకు మార్కెట్టుకు తోలుకొని పోతూండగా మధ్యలో యర్రబోయినపల్లి ప్రజలు పట్టుకొని, పోలీసు పటేలు స్వాధీనం చేశారు.

పోలీసు పటేలు పంచనామా జరిపించి ఆ సరుకును స్వాధీన పర్చుకున్నారు. వీరు ఇంకా కొందరు వ్యక్తులతో కలసి ఇదేవిధంగా కొంత కాలంనుండి ఎరువుల బ్లాకుమార్కెట్టు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

150 ఏళ్ళు సేద్యంచేసినా, భూమిపై హక్కు లేని రైతులు

చిలుకూరు, నవంబరు 21

హుజూరునగర్ తాలూకా చిలుకూరు గ్రామ శివారు సీతారామపురం రైతులు గత 150 సంవత్సరాల నుండి అనుభవిస్తున్న పదకొండు వందల ఎకరాల భూములపై, వారికి హక్కు ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులలో వ్రాయలేదు. వరంగల్లుజిల్లా మానుకోట తాలూకాలోని శ్రీ రంగరాజు శ్రీ సుదర్శన తాతభట్టర్, శ్రీ రంగరాజు తాతభట్టర్ మంగమ్మగార్ల పేర్లతో దీనిని పట్టా ఈనాముగా ప్రభుత్వ రికార్డులలో వ్రాశారు. సీతారామపురం రైతులకు ఈ భూమి మీద పట్టా భూమి అనేదేలేదు.

ఇప్పటికి దాదాపు 85 సంవత్సరాల క్రిందట సర్వే సెటిల్‌మెంటు జరిగింది. అప్పుడు, ఇంతభూమి ఈనాముగా వుండటం బాగాలేదనీ, శ్రీ వెంకటతాత భట్టర్ భార్య శ్రీ రంగరాజు తాతభట్టర్ మంగమ్మకు మరిది అయిన శ్రీ సుదర్శన్ తాత భట్టర్‌ల పేర పదకొండు వందల ఎకరాలలో సగంపట్టా అమలు చేయబడింది. సగంపట్టా, సగం ఈనాం భూములుగా ఇప్పటికీ వుంది. అప్పటినుండీ ప్రభుత్వంకూడా రైతుల దగ్గర శిస్తువసూలు చేస్తున్నది. కాని మొదటనుండి చేస్తున్న రైతులకు ఏవిధమైన హక్కు ఉన్నట్లుప్రభుత్వం గుర్తించడం లేదు. ప్రస్తుతం ఈ ప్రాంతంలోసర్వే సెటిల్‌మెంటుజరుగుతున్నది. ఎవరు చేస్తున్న భూములను వారికే వ్రాయమని రైతులు సర్వేవారిని అడుగుతున్నారు. కాని వారు నిరాకరిస్తున్నారు. రైతాంగం ఈ భూమిని 150 సంవత్సరాల నుండి సేద్యం చేస్తున్నప్పటికీ నేటివరకు ప్రభుత్వ సార్ సెటిల్మెంటులోగాని, ఆ సామిగారి జాబితాలోగాని, ఖాస్రా పహణీలోగాని యేవిధమైన రికార్డుకూడా లేదు. రైతులుదున్నుకుంటున్నారేగాని వారి పేరుమీద కౌలుకూడాలేదు. శిస్తులు, సేద్యంచేయడం, శిస్తులు కట్టడం అన్ని పట్వారిగారి అలులలో దేనిగా నిర్వహింపబడుతున్నట్లు రికార్డులేదు.

పి. టి. ఐ. వార్తా సంస్థ డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడుగా మలయాళ 'మనోరమ' పత్రిక ప్రధాన సంపాదకుడు శ్రీ చెరియన్ ఎన్నుకోబడ్డారు.

కుంటిసాకులతో ప్రతిపక్ష కౌన్సిళ్లరద్దు

భువనగిరి సభలో విమర్శ

భువనగిరి, నవంబరు 22

భువనగిరి పట్టణ కమ్యూనిస్టుపార్టీ తరఫున మాజీమెజిస్ట్రేట్ శ్రీ అబ్దుల్ రహిమాన్ ముస్తఫాగారి అధ్యక్షతన ఇటీవల మున్సిపల్ కమిటీని అక్రమంగా రద్దుపరచినందుకు నిరసనగా బహిరంగ సభజరిగింది. సభలో శ్రీ మఖ్దూం మొహియుద్దీన్, శ్రీ రావి నారాయణ రెడ్డి, శ్రీ ఆరుట్ల లక్ష్మీనర్సింహారెడ్డి మొదలగువారు ఉపన్యసించారు. సభకు దాదాపు 3 వేలకుపైగా ప్రజలు వచ్చారు. అతి చిన్నసాకులు చూపి ప్రతిపక్షాలు నడుపుతున్న సంస్థలను ప్రభుత్వం నీతి నిజాయితీ విడనాడి ఎలా రద్దు చేసి ప్రజాస్వామ్యాన్ని నాశనంచేస్తున్నదో ఉపన్యాసకులు వివరించారు.

భువనగిరి పురపాలక సంఘాన్ని ప్రభుత్వం రెండు మాసాలక్రితం రద్దుపరచింది. 1952 లో మున్సిపల్ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీకి 12 సీట్లు, కాంగ్రెసుకు 8 సీట్లు వచ్చినవి. అప్పుడు చట్టంప్రకారం నామినేటు చేసే పద్ధతి ప్రకారము 7 గురిని నామినేటు చేశారు. ఆ స్థితిలో కాంగ్రెసుకు అధ్యక్షపదవి దక్కింది. 6సంవత్సరాలవరకు కాంగ్రెసు అధ్యక్షులే వున్నారు. ఆ తర్వాత ఒక సంవత్సరము కమ్యూనిస్టు నాయకత్వాన శ్రీ అబ్దుల్ రహిమాన్ ముస్తఫాగా మంచి పరిపాలన అమలు జరిగింది. కేవలం రు 750 లు స్వప్రయోజనంగా ఖర్చు చేశారన్న సాకుచూపి కౌన్సిల్‌ను ప్రభుత్వం రద్దుచేసింది.

శ్రీ అబ్దుల్ రహిమాన్ ముస్తఫా మరియు శ్రీ జైన మల్లయ్యగుప్తగార్లు మున్సిపల్ కౌన్సిల్ నిర్వహించిన పనులను వివరించారు. తదనంతరం శ్రీ రఘువరెడ్డిగారిచే "గొల్లసుద్దులు", సన్యాసి వేషముల ప్రదర్శనలు జరిగాయి.

షాపు ఆక్టుక్రింద వర్తకులకు జరిమానా

అనకాపల్లి, నవంబరు 19

గుంటూరు లేబరు కోర్టు ప్రిసైడింగ్ ఆఫీసరు శ్రీ వి. కె. కొరాట్కర్ ఈనెల 8వ తేదిన అనకాపల్లి ట్రావెలర్సు బంగళాలో తన కోర్టును పెట్టి అనకాపల్లి, చోడవరం, తుంపాల, యలమంచిలి, మాడుగుల గ్రామాలకు చెందిన 29 మందివరకు సెలవు రోజున దుకాణములు తెరచినందులకు, లేబరు ఆక్టు పుస్తకములు సరిగా వ్రాసి చూపనందుకుగాను రు 5 లు మొదలు రు 15 వరకు జరిమానాలు విధించారు.

మద్రాసు వరద బాధితులకు సాయం

కేరళ కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

త్రిచూర్, నవంబరు 21

మద్రాసు రాష్ట్రంలోని వరదబాధితులకు సాధ్యమైన సహాయమంతా వెంటనే చేయవలసిందిగా రాష్ట్ర ప్రజలను కేరళ కమ్యూనిస్టుపార్టీ కోరింది.

ప్రస్తుతం సమావేశమౌతున్న పార్టీ కార్యవర్గం ఒక తీర్మానంలో ఇలా పేర్కొన్నది:

అధిక వర్షాలవల్ల వరదలు సంభవించి అపారమైన ఆస్తి పంటల నష్టం మద్రాసు రాష్ట్రంలో జరిగాయి.

పొరుగు వారైన మద్రాసు ప్రజలకు మా సానుభూతి తెలియజేస్తున్నాము. ఇలాంటి పరీక్షా సమయంలో నిధులు వసూలుచేసి పంపవలసిందిగా పార్టీ సభ్యులను కోరుతున్నాము.

తిరువాన్కూరు మధ్య ప్రాంతమైన కుట్టనాడులో వరదలవల్ల నష్టం కలిగింది. ఆ ప్రాంతంలో పదివేల ఎకరాలు సాగులోకి తీసుకొని రావడానికి కేరళ ప్రభుత్వం చేసిన సహాయం ప్రశంసించదగినదని కార్యవర్గం మరో తీర్మానంలో వ్యక్త పరచింది.

ఈ ప్రాంతంలో విత్తనాలు కొరత యేర్పడే ప్రమాదముంది గనుక విత్తనాలు ప్రభుత్వం సప్లయి చేయాలని కార్యవర్గం కోరింది.

పళావూర్‌వద్ద ఆహారంలో విషం కలిపినందువల్ల పదముగ్గురు మరణించారు. ఈ ఉదంతానికిగల కారణాలను ప్రభుత్వం దర్యాప్తు జరపాలని కార్యవర్గం కోరింది.

చీరాలలో ఖాదీ అమ్మకం

చీరాల, నవంబరు 16

చీరాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఖాదీ గ్రామోద్యోగ కమీషన్ ఉత్పత్తి కేంద్రంలో, గాంధీజీ, వినోబా, నెహ్రూగార్ల జయంత్యుత్సవ సందర్భంలో సెప్టెంబరు 11 నుండి నవంబరు 14 వ తేదీవరకు 56 వేల రూపాయలకు పైగా ఖాదీ అమ్మకం జరిగింది.

ప్రస్తుతం ఇక్కడ ఖాదీ నేతలు కూడా ప్రారంభించారు. నెల 1కి రు 8700 ల ఖాదీ ఉత్పత్తి జరుగుతున్నది.

అమలుపర్చని వేతన సంఘ సిఫార్సులు

ప్రదేశ్ ప్రభుత్వ వైఖరికి కార్మిక సంఘాల ఆందోళన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 21

కనీసవేతనాల సంఘాల నియామకంలోనూ, ఆ సంఘాలు చేసిన సిఫార్సులను అమలు జరపడంలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానం ఇక్కడ కార్మిక సంఘాల్లో ఆందోళన కలిగిస్తున్నది.

పొగాకు వేతనాల సంఘం తన నివేదికను సమర్పించింది. లేబర్ కమిషనర్ అధ్యక్షులుగావున్న కనీస వేతనాల సలహా సంఘం ఈనివేదికను ఏకగ్రీవంగా అంగీకరించింది. కాని గతంలో సూచించినవేతనాల్లో ఇరవైశాతం తగ్గించాలని లేబర్ కమిషనరే మరొక సిఫారసు చేసినట్లు తెలుస్తుంది. అదే సమయంలో ఆ నివేదిక 1961 వ సంవత్సరంలో కూడ బయటకి రాదని గుంటూరులోని పొగాకు వ్యాపారస్థులకు కార్మిక మంత్రి హామీయిచ్చినట్లు తెలుస్తుంది.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలపై నివేదిక ఎనిమిదిమాసాలనాడే ప్రభుత్వానికి చేరింది. సలహా సంఘం ఏకగ్రీవంగా నివేదికను ఆమోదించింది. కాని ఆ నివేదికను ప్రభుత్వం అమల్లో పెట్టలేదు.

మోటారు రవాణా కార్మికుల కనీస వేతనాల నివేదికకూడ సంవత్సరంనాడే ప్రభుత్వానికి అందింది. కాని నివేదికను ఇంతవరకూ గెజెట్ లో ప్రచురించలేదు.

మైకా కార్మికుల కనీస వేతనాలను అంగీకరించడం, గెజెట్‌లో ప్రచురించడం జరిగిపోయింది. కాని అమలు జరపడానికి యజమానులు సిద్ధంగా లేరు. అందుకు ఏదో కొంత వివరణ కావాలని యజమానులు వాదిస్తున్నారు. ఆ వివరణేదో లేబర్ కమిషనరు ఇంతవరకూ ఇవ్వలేదు.

ఈ సిఫార్సు చేసిన వేతనాలు మైసూరు, మద్రాసురాష్ట్రాల్లోని వేతనాలకంటే తక్కువే. అమాటకొస్తే రాష్ట్రంలో వున్న వేతనాలకంటే తక్కువే. అయినప్పటికీ ఈ సిఫార్సులు అమలు జరగడంలేదు. అవసరాలను ప్రాతిపదికగా తీసుకొని ప్రభుత్వం వేతనాలు నిర్ణయించినప్పటికీ వాటిని అమలు పర్చడంలో యీ జాప్యం జరుగుతూనే వుంది.

కాళహస్తి తాలూకాలో సెటిల్మెంటు అక్రమాలు

ప్రభుత్వానికి తంతులు

కాళహస్తి, నవంబరు 20

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి, రెవిన్యూమంత్రి, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు, సర్వే సెటిల్‌మెంటు డైరెక్టరు గారలకు మొన్న యీ దిగువపేర్కొనిన వ్యక్తులు, చిత్తూరు జిల్లా కాళహస్తి తాలూకాలో జరిగిన ప్రాథమిక సర్వే సెటిల్‌మెంటులో జరిగిన అక్రమ భూమితరగతి నిర్ణయము, జలాధారముల తరగతుల నిర్ణయములను వ్యతిరేకించుచూ తంతులు పంపారు. వీటిని పునఃపరిశీలించి విధించిన శిస్తురేట్లను తగ్గించవలయునని కోరారు. వీరంతా విడివిడిగా టెలిగ్రాంలు పంపారు.

ఇదేవిధంగా తాలూకాలోగల, అన్ని పంచాయతీల, సహకార సంస్థల అధ్యక్షులు ప్రభుత్వానికి యిలాంటి టెలిగ్రాంలను, అసెంబ్లీ సమావేశానికి పూర్వం పంపుటకు చురుకుగా రైతు కార్యకర్తలు కృషి చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశం జరగనున్న హైదరాబాదుకు యీ కార్యక్రమ భాగంగా ఒక రాయబారవర్గము పంపే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఇప్పటివరకు టెలిగ్రాంలు పంపిన వారు శ్రీయుతులు కె. పట్టాభిరామా నాయుడు, అధ్యక్షుడు కొత్తూరు పంచాయతీ; ఎ. సుబ్రహ్మణ్యరెడ్డి, పంచాయతీ అధ్యక్షుడు, కలవకూరు; గాజులపెళ్ళూరు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎ. వీరరాఘవరెడ్డి; శ్రీ కొండా శేషురెడ్డి, కీసనంపేడు ఎస్టేటు మాజీ రిసీవరు.

శ్రీనాథ గ్రంథావళిని గూర్చి ఉపన్యాసాలు

హైదరాబాద్, నవంబరు 21

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎం. ఏ., (ఫైనలు) తెలుగు విద్యార్థులు శ్రీనాథ మహాకవి గ్రంథావళిని గూర్చి ఈనెల 22వ తేదీనుండి డిసెంబరు 3వ తేదీ వరకు ఉపన్యాసాలు ఏర్పాటు చేస్తున్నారు.

కమ్యూనిస్టుపార్టీకి కష్టజీవుల శ్రమదానం

విశ్వనాథపల్లి, నవంబరు 21

దివి తాలూకా అవనిగడ్డ బ్లాకు విశ్వనాథపల్లిగ్రామ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన 70 మంది స్త్రీలు, 130 మంది పురుషులు మొత్తం 200 మంది ఊరేగింపుగా బయలుదేరి 18 వ తేదీన 18 ఎకరముల కోతకోశారు. తద్వారా వచ్చిన 200 రూపాయలు కమ్యూనిస్టు పార్టీకి సమర్పించారు.

గత 10, 15 సంవత్సరాలనుంచి ఈ విధంగానే కోతకోసి ఆ వచ్చిన మొత్తాన్ని కమ్యూనిస్టుపార్టీకి సమర్పిస్తున్నారు. కోత అవగానే ఊరేగింపు జరిపారు.

నూతక్కి

ఈ నెల 7వ తేదీన నూతక్కి గ్రామ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన 500 మంది ప్రజలు బ్యాండు మేళములతో, ఎర్ర జెండాలతో ఎంతో ఉత్సాహములో ఊరేగి 11 ఎకరాల వరికోత కోశారు. ఆ వచ్చిన పైకము పార్టీకి విరాళముగా యిచ్చారు. అందులో 200 మంది స్త్రీలు కూడా అత్యుత్సాహములో పాల్గొన్నారు.

మొగల్తూరు

కారిపట్నం శివారు కోమటి తిప్ప యువజన సంఘంవారు 100 మంది యువకులు ఈ నెల 10 వ వరికోత కోసి వచ్చిన రు 100 లలో 20 రూపాయలు కమ్యూనిస్టు పార్టీ నిధికి సమర్పించారు. 30 రూపాయలు సాహిత్యంకొన్నారు. మిగతారూ50లు గ్రంథాలయమునకు మినహాయించారు.

వ్యవసాయ కార్మికనిధికి

జమీగొల్వేపల్లిలో ఈ నెల 14వ తేదీ 6 మంది 9 యకరముల కట్టకోత ద్వారా రు. 50/-లు సంపాదించి వ్యవసాయ కార్మిక సంఘానికి సమర్పించారు.

కుదుమద్దాలి

కుదుమద్దాలిలో ఈనెల 17న 320 మంది ప్రజలు 20 యకరముల వరికోత కోసి తద్వారా వచ్చిన రు 200/-లు వ్యవసాయ కార్మిక సంఘానికి యిచ్చారు.

పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ డిసెంబరు నాలుగో తేదీన ఇండోనేషియాలో పర్యటనకు బయలుదేరుతున్నారు

ప్రభుత్వ రంగంలో నూనెపంపిణీ కంపెనీ

పని ప్రారంభించినందున ధరలు తగ్గుతాయని మంత్రి శ్రీమాలవ్యా

న్యూఢిల్లీ, నవంబరు 21

పెట్రోలు వస్తువులను పంపిణీచేసే ప్రభుత్వ రంగంలోని నూనెకంపెనీ పనిచేయడం ప్రారంభించిందనీ, ప్రైవేటు పంపిణీ కంపెనీలకన్న తక్కువ ఖర్చులో ఈ కంపెనీద్వారా పంపిణీ జరగగలదనీ కేంద్ర నూనె, గనులశాఖామంత్రి శ్రీ కె.డి. మాలవ్యా నేడు లోక్‌సభలో తెలియజేశారు.

భారత రిఫైనరీస్ లిమిటెడ్ తయారు చేసిన నివేదికపై చర్చలో జోక్యం కలిగించుకుంటూ శ్రీ మాలవ్యా ఇలా అన్నారు:

ప్రభుత్వ రంగంలో నూనె పంపిణీ కంపెనీ పని ప్రారంభించింది. ఈ కంపెనీ ప్రైవేటు కంపెనీలతో కలిసి తన బాధ్యతలను నిర్వహిస్తుంది. ఇది సాధ్యంకాకపోతే స్వతంత్రంగానే వ్యవహరిస్తుంది. రెంటి మధ్య సహకారం వుండడం అభిలషణీయం.

చిరకాలం నుంచి దేశంలో వున్న ప్రైవేటు కంపెనీలను తొలగించడం ప్రభుత్వ అభిమతం కాదు. అయితే వినియోగదారునికి లాభసాటిగా వుండేలా చూడాలనేది ప్రభుత్వ ధ్యేయం.

సోవియట్ పెట్రోలియం వస్తువుల కంటే తక్కువ ధరలకు తమ వస్తువులను అమ్మి దేశంలో ధరల పోటీ సృష్టించాలని కొన్ని విదేశీ నూనె కంపెనీలు ప్రయత్నించుచున్నాయి. ఇలాంటి దోరణిని అరికట్టాలి.

ధరల పోటీ సృష్టిస్తే దాన్నికూడ యెదుర్కోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

అస్సాంలోని నూన్మతిశుద్ధి కర్మాగారం పూర్తికావడానికి అనుకున్న దానికంటే తొమ్మిది నెలలు ఆలస్యం ఐంది. అయినా ఇది పెద్ద జాగేమీ కాదు.

ప్రారంభంలో ఇందుకు 20 కోట్ల 75 లక్షల రూపాయలు ఖర్చవుతాయని అంచనా. కాని 18 కోట్ల 3లక్షల రూపాయలకే పూర్తయింది.

ప్రైవేటు రంగంలో వున్న శుద్ధి కర్మాగారాలను [illegible] చేసే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ విషయంలో 1956 సంవత్సరపు పారిశ్రామిక విధానాన్ననుసరించే ప్రభుత్వం వ్యవహరిస్తుంది. ఇందుకు ప్రభుత్వ రంగంలోని శుద్ధికర్మాగారాల ఉత్పత్తి శక్తిని కూడ పరిగణనలోకి తీసుకోవాలి.

కోరాడ, ఇంద్రాణిగార్లకు ఢిల్లీలో సన్మానం

న్యూఢిల్లీ, నవంబరు 18

విదేశాలలో కూచిపూడి, భరత నృత్యాలను ప్రదర్శించి ప్రేక్షకుల, పత్రికల మన్ననలను పొందిన నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావు, శ్రీమతి ఇంద్రాణి రహమాన్ బృందంవారు నిన్న ఢిల్లీ చేరుకున్నారు. భారతీయ నాట్యసంఘంవారు, దక్షిణభారత నటీనట సమాఖ్యవారు వారికి విమానాశ్రయంవద్ద స్వాగత మిచ్చారు.

విదేశాలలో 'రామాయణ', 'పంచతంత్రం' అనే బాలే నృత్యాలను ప్రదర్శించిన 'లిటిల్ బాలేట్రూప్' వారికీ, శ్రీమతి ఇంద్రాణీ, నాట్యాచార్య కోరాడ నరసింహారావు బృందంవారికీ నిన్న సాయంత్రం ఫైన్‌ఆర్ట్సు థియేటర్లో సన్మానం జరిగింది. భారతీయ నాట్య సంఘంవారీసన్మానంఏర్పాటుచేశారు. ఈ సభలో కళాకారులు, పత్రికా ప్రతినిధులు అనేకులు పాల్గొన్నారు.

వీరంతాకూ కలిసి నేడే ఢిల్లీనుండి స్వస్థలాలకు ప్రయాణమై వెళ్లారు. రైల్వేస్టేషనువద్ద వీరికి ఘనమైన వీడ్కోలు ఇచ్చారు. త్వరలో శ్రీమతి ఇంద్రాణీ రహమాన్‌తో కలిసి, ఆంధ్రదేశంలో నృత్యప్రదర్శనాలిస్తానని శ్రీ కోరాడ అన్నారు.

సహకార పరపతి సంఘపుడబ్బుస్వాహా

వేంనూరు, నవంబరు 20

వేంనూరుశివారు మర్లపాడు గ్రామ వ్యవసాయ సహకార పరపతిసంఘం అధ్యక్షుడు పరపతి సంఘం తాలూకు రు850లు 6 నెలలక్రితం దిగమ్రింగారు. ఇటు సంఘ సభ్యులకుగాని, కేంద్ర సహకారబ్యాంకులోగాని ఆమొత్తాన్ని దాఖలు చేయలేదు.

కేంద్ర గ్రామమైన వేంనూరు కు మైలుదూరంలో వున్నప్పటికీ నియమావళికి విరుద్ధంగా అనాడు అధికార కాంగ్రెసువారి ప్రాబల్యంలో సహకార సంఘాన్ని స్థాపించారు. ఈ మధ్య కల్లూరు బ్లాకులో ప్రారంభింపబడిన ప్రయోగాత్మక పథకం క్రింద వి. యల్. డబ్ల్యు సెంటరు అయిన వేంనూరులో 120 మంది సభ్యులతో ఏ ఒడిదుడుకూ లేకుండా సాగుతున్న సహకార సంఘాన్ని వదలి, రాజకీయ వివక్షతో కల్లూరుబ్లాకువారు 80 మంది సభ్యులతో అస్వస్థంగా నడుస్తున్న మర్లపాడు సహకార సంఘాన్ని తీసుకున్నారు. ఆ సంఘ అధ్యక్షుడు సహకార సంఘం సొమ్ము రు 850 దిగమ్రింగాడు.

వరద బాధితులకు గుడ్డల పంపకం

గూడూరు, నవంబరు 20

గూడూరులో యిటీవల వరద ప్రవాహ బాధితులకు ప్రభుత్వమువారు అందజేసిన మూడువందలరూపాయలు, తాశీల్‌దారు చొరవతో గూడూరు పురప్రముఖులవద్ద వసూలు చేసిన సుమారు రూ. 200 లు మొత్తము 500 రూపాయలకు గుడ్డలు కొనుగోలుచేశారు. గూడూరు తాలూకా తాశీల్‌దారు శ్రీ సుబ్రహ్మణ్యం, గూడూరుపంచాయితీ ప్రెసిడెంటు శ్రీ కోటయ్యగార్లు బాధితులకు పంచారు. 180 కుటుంబాలకు గుడ్డలివ్వబడినవి.

మైసూరు కాంగ్రెసు ముఠా తగవులు

ఇప్పటికీ పరిష్కరించవచ్చునని నిజలింగప్ప భావం

బెంగుళూరు, నవంబరు 21

మైసూరు కాంగ్రెస్ శాసనసభ పార్టీలో అధిక సంఖ్యాక సభ్యుల కామోదయోగ్యమైనఒప్పందానికి రావడానికి ఇప్పటికీ అవకాశాలున్నాయని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేడు పత్రికలవారితో అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

ప్రస్తుత అనారోగ్యమైన వాతావరణం సమసిపోవాలని నేను, ప్రదేశ్ కాంగ్రెసును కోరుతున్నాను.

మంత్రివర్గంలోకి మంచివారిని తీసుకోవాలి. పార్టీలో సుహృద్భావం ఏర్పడాలి.

శాసనసభాపార్టీ నాయకత్వం చాల ప్రధానమైంది. అందుకే నాయకత్వంలో మార్పు రావాలని ప్రదేశ్ కాంగ్రెసు కోరింది.

అధిష్టానవర్గంనుంచి ఒకరువచ్చి పరిశీలించి తగిన విధంగా మా సమస్యను పరిష్కరించి పోవాలనేది నా అభిమతం.

నాగపూర్‌లో జనసంఘం ఆధ్వర్యాన ప్రదర్శన

నాగపూర్, నవంబరు 21

పరిసర గ్రామాలకు చెందిన వేయి మందికిపైగా రైతులు భారతీయ జనసంఘం ఆధ్వర్యాన నేడు నగరంలోని శాసనసభ భవనంముందు ప్రదర్శన జరిపారు. విదర్భ ప్రాంతానికి వర్తింప చేయబడుతున్న బొంబాయి, కౌలు, వ్యవసాయిక భూముల చట్టాన్ని (1958) వారు వ్యతిరేకిస్తున్నారు.

ప్రదర్శకులు అంతకుముందు ఊరేగింపు జరిపి, శాసనసభ భవనానికి సమీపంగా నిషిద్ధ ప్రాంతంలో బహిరంగసభ జరిపారు.

విదర్భ ప్రాంతం రైతులకు కౌలు చట్టంవలన కలిగిన కష్టనష్టాలను వివరించే మెమొరాండంను ఒక ప్రతినిధివర్గం ముఖ్యమంత్రికి అందజేసింది.

అడుసుమల్లి పొగాకు కార్మిక సమావేశం

అడుసుమల్లి, నవంబరు 15

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా అడుసుమల్లి గ్రామంలో ఈనెల 13వ నేషనల్ టుబాకో కంపెనీ వర్కర్సు యూనియను కార్యవర్గ సమావేశం జరిగింది. శ్రీ దొప్పలపూడి సూర్యనారాయణగారు అధ్యక్షత వహించారు. యూనియను కార్యదర్శి శ్రీ తులసి వెంకటేశ్వర్లుగారు ఇటీవల గుంటూరులో కార్మికశాఖామంత్రికి సమర్పించిన మెమొరాండంలోని అంశాలను, జనవరినెలలో కోయంబత్తూరులో జరుగనున్న అఖిలభారత ట్రేడ్‌యూనియనుకాంగ్రెసు మహాసభ తాలూకు పత్రాన్ని చదివివినిపించారు.

పొగాకు కనీస వేతనాల కమిటీ సిఫార్సులను వెంటనే చట్టబద్ధం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

నేషనల్ టుబాకో కంపెనీ, అడుసుమల్లి బ్రాంచి వర్కర్సు యూనియన్‌ను మేనేజిమెంటు గుర్తించాలనీ కోరారు. కోయంబత్తూరులో జరుగనున్న మహాసభకు ఇద్దరు ప్రతినిధులను పంపాలని నిర్ణయించారు.

సర్వోదయ కార్యక్రమము

విజయపురి, నవంబరు 20

గ్రామస్థుల బాధ్యతమీద గ్రామ పంచాయతీ యాజమాన్యాన రక్షణ, శిక్షణ నిలయాలను నిర్మించి మద్యపాన నిషేధం సత్వర సక్రమ పద్ధతులలో అమలు జరిపించాలని ఆంధ్రప్రదేశ్ సర్వోదయ తృతీయ సమ్మేళనంలో తీర్మానించారు. ప్రతి గ్రామంలోనూ గ్రామ స్వరాజ్య సేవాసంఘములు నిర్మించి, ప్రతిజిల్లాకు నూరుమందికి తక్కువగాకుండా గాంధీదండులో వెంటనే కార్యక్రమనిర్వహణకు పూనుకోవాలని కూడ నిర్ణయించారు.

తెనాలిలో బీడీ కార్మిక సంఘస్థాపన

తెనాలి, నవంబరు 21

తెనాలి బీడీకార్మికులు షుమారు 100 మంది సత్యనారాయణ టాకీస్ హాలులో శ్రీ మహమ్మద్ ఇబ్రహీం గారి అధ్యక్షతను ఇటీవల సమావేశమై సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. సంఘ ఆవశ్యకతను గూర్చి కమ్యూనిస్టు నాయకులు శ్రీ రావి అమ్మయ్యగారు మాట్లాడారు. తరువాత శ్రీయుతులు మస్తాన్‌ఖాన్, జైనులాబ్దీన్, ఖాదర్ ఖాన్, యూసుఫ్, బాబూన్‌గార్లు కూడా సభలో మాట్లాడారు. తమ యూనియన్‌కు 'బీడీ మజూర్ యూనియన్' అను పేరును నిర్ణయించారు. శ్రీ నన్నెఖాదర్ ఖాన్ అధ్యక్షులుగా, శ్రీ మహమ్మద్ యూసుఫ్ కార్యదర్శిగా ఇంకొక పదకొండుగురు సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. (వి. వి.)

రాష్ట్రాల సరిహద్దులతో నిమిత్తంలేని నదీలోయపథకాలు

వరదలనివారణకు అవసరమని కేంద్ర నీటిపారుదల మంత్రి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 21

వరదల ప్రమాదంతో కలుగుతున్న విపరీత నష్టాలను అరికట్టాలంటే దేశంలో వివిధ రాష్ట్రాల సరిహద్దులతో నిమిత్తం లేకుండా ఆయా నదుల జలాధార ప్రాంతాల ప్రాతిపదికపై ఆధారపడి బృహత్తర పథకాలను తయారుచేయవలసిన సమయ మాసన్నమైనదని కేంద్ర నీటిపారుదల - విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నేడిక్కడ చెప్పారు

ఈ ప్రయత్నంలో ఇంజనీర్లు, పరిపాలకులు, ప్రజలు సమైక్యంగా కృషి చేయవలసి యున్నదన్నారు

కేంద్ర నీటిపారుదల - విద్యుచ్ఛక్తి బోర్డు 32 వ వార్షిక సభలో హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ప్రసంగించారు.

"నదులమీదకట్టిన డాంలకుఎగువన ఒండ్రు పేరుకొనిపోయి, ఆ డాంల ఉపయోగం తగ్గిపోకుండా చేయడానికి భూసార సంరక్షణ చర్యలను తీసుకోవాలి అంతేగాక యీ చర్యలలో వ్యర్థంగాపోయే వరదలనైనా కొంతవరకు అదుపులో పెట్టడానికి వీలవుతుంది" అన్నారు.

అంతకుముందు యీ బోర్డు కొత్త అధ్యక్షులు శ్రీ హెచ్. ఆర్. భాటియా మాట్లాడుతూ, బ్రహ్మపుత్ర, గంగ, వాయవ్య, కేంద్ర ప్రాంతాలనదుల మీద డాంల నిర్మాణంకోసం స్థాపించిన ప్రాంతీయనదుల కమిషన్లను ఉదహరించి అవి అంతర్రాష్ట్రీయ సహకారానికి నమూనాలుగా వున్నాయన్నారు.

పథకాలపై అజమాయిషీ

ఇంజనీరింగ్ పథకాలను చేపట్టినప్పుడు, అందుకోసం బోర్డులను నియమించినప్పుడు వాటిల్లో ఇంజనీర్లకు హెచ్చు ప్రాతినిధ్యం కల్పించి, వారికి ఎంతో అధికారాన్ని ఇవ్వాలని శ్రీ భాటియా నొక్కి చెప్పారు.

అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకొనేందుకు వీలుగా ఇంజనీర్లకు తగు అధికారాలుండాలనీ, ఏవైనా [illegible] అతడి [illegible] లెక్కలోనికి తీసుకోవాలనీ, దేశంలో ఇటీవల్లా ఎన్నిపాలనా యంత్రాంగంలోగల అన్ని స్థాయిల్లో ఇంజనీర్లను వుంచాలనీ శ్రీ భాటియా కోరారు

ఈ బోర్డు సమావేశం మూడు రోజులు జరుగుతుంది దీనికి విదేశాల నుంచికూడా ప్రతినిధులు వచ్చారు.

ఇదివరకు యీ బోర్డు అధ్యక్షులుగా వ్యవహరించిన డాక్టర్ కె. ఎల్. రావు మాట్లాడుతూ, రెండవ ప్రణాళికాంతానికి భారతదేశంలో గల నదీజలాలలో 22 శాతం మాత్రమే వినియోగంలోకి వస్తుందన్నారు. తగినంత నీరు అందుతుందనే హామీ కొరవడుతున్నందువల్ల దేశపు ఆర్థికాభివృద్ధి కుంటుపడుతున్నదన్నారు

టిక్కెట్టు లేని రైల్వేప్రయాణీకులు

34 మందికి శిక్షలు; 100 మందికి జరిమానాలు

హైదరాబాదు, నవంబరు 21

శ్రీ కె. హెచ్. సుబ్రహ్మణ్యం నాయకత్వాన రైల్వే టిక్కెట్టు కలెక్టర్లు ఖాజీపేట, డోర్నకల్ సెక్షన్లలో అనేక మంది టిక్కెట్లు లేని ప్రయాణీకులను పట్టుకొన్నారు.

వీరిలో ముప్పయినాలుగు మందికి జైలుశిక్ష, నూరుమందికి జరిమానాలు రైల్వే మేజిస్ట్రేటు శ్రీ డి. యల్. యన్. రాజు విధించారు.

అక్రమ సంపాదనరుల పట్టివేత

విజయవాడలో

విజయవాడ, నవంబరు 22

విజయవాడ రైల్వే లోకో షెడ్ లో టైము క్లర్కుగా పనిచేస్తున్న శ్రీ [illegible] రామబ్రహ్మం, అదే లోకో షెడ్ లో ఫైర్ మన్ గా పనిచేస్తున్నవాని వద్ద అయిదు రూపాయలు, అదనపు కాలము పనిచేసినట్లు వ్రాస్తాననీ అక్రమంగా లంచం తీసుకొన్నందున నిన్న పట్టుకోబడ్డాడు. ప్రత్యేక పోలీసు శాఖ, హైదరాబాద్ బ్రాంచి అధికారులు యీ నేరాన్ని పట్టుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు

శ్రీ పెరియసామి, (మాచెర్ల లోకో షెడ్ లోని ఫిట్టర్) రెండు బస్తాల బొగ్గును పది రూపాయలకు అక్రమముగా అమ్ముతున్నందున యీ నెల ఒకటవ తేదీన పట్టుకోబడ్డాడు ప్రత్యేక పోలీసు శాఖా సిబ్బంది వారు (హైదరాబాదు) యీ నేరాన్ని పట్టుకొన్నారు.దర్యాప్తుజరుగుతోంది

12 వస్తువులపై దిగుమతి విధానం

న్యూఢిల్లీ, నవంబరు 21

1960 అక్టోబరు 1 వ తేదీన భారత ప్రభుత్వం తన దిగుమతి విధానాన్ని ప్రకటించినప్పుడు, దానికి వర్తించకుండా మినహాయించిన 12 రకాల సరకులకు ఇప్పుడు దిగుమతి విధానాన్ని ప్రకటించింది.

శస్త్ర పరికరాలు, వ్యవసాయ ట్రాక్టర్లు, గడియారాలు, ఫొటోగ్రాఫిక్ నెగెటివులు, అందుకు అవసరమైన ప్రింటింగు పేపరు, అచ్చువేసే కాగితం, బంగీలకు ఉపయోగించే కాగితం, భారీ మోటారు, మోటారు సైకిళ్లు, టైర్లు, ట్యూబులు, సానపెట్టని రత్నాలు కొత్తగా ప్రకటించిన యీ దిగుమతి విధానం క్రిందికి వస్తాయి

పూర్తిగా తయారైన గడియారాల విషయంలో దిగుమతికోటా సగమయింది, అంటే సగం జనరల్ కరెన్సీ లోను, సగం సాఫ్ట్ కరెన్సీలోను జరగాలి ఫోటోగ్రాఫిక్ నెగెటివ్ లు, అందుకు ఉపయోగించే ప్రింటింగ్ పేపరు విషయంలో 25 శాతం జనరల్ కరెన్సీలోన, 25 శాతం సాఫ్ట్ కరెన్సీలోను జరగాలి

అచ్చువేసే కాగితం విషయంలో 12½ శాతం కోటా 7½ శాతానికి తగ్గింది. బంగీల కాగితం కోటా 7½ శాతం నుండి 5 శాతానికి తగ్గింది

తిరుపతిలో యాత్రికులకు సౌకర్యాలు

దేవస్థానం ఆఫీసర్ వివరణ

బొబ్బిలి, నవంబరు 22

తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సి. అన్నారావు ఇటీవల యిక్కడికి వచ్చినప్పుడు పత్రికలవారితో మాట్లాడుతూ, గత పదేండ్ల కాలంలోనూ దేవస్థానం ఆదాయం యేడాదికి 80 లక్షలనుండి కోటి రూపాయలవరకూ హెచ్చిందని చెప్పారు.

ఇప్పుడు ఢిల్లీలో దేవస్థానం తరఫున శ్రీ వెంకటేశ్వర కళాశాలను స్థాపించుతున్నామనీ, దాని నిప్పుడు తాత్కాలికంగా అక్కడున్న ఆంధ్ర స్కూలు ఆవరణలో ప్రారంభిస్తామనీ చెప్పారు.

కళాశాలకు అవసరమైన శాశ్వత భవనాలు తయారయ్యేటప్పటికి రెండు సంవత్సరాలు పడుతుందన్నారు

అఖిలభారత ప్రాధాన్యతగల అన్ని యాత్రా కేంద్రాల్లోనూ సత్రములను నిర్మించాలని దేవస్థానంవారు సంకల్పించారనీ, యిప్పటికిప్పుడే కాశీ, రామేశ్వరం, కాళహస్తి, శ్రీశైలం, భద్రాచలంలలో నిర్మాణమవుతున్నాయనీ ఆయన వివరించారు

ఆ తరువాత తిరుపతిలో యాత్రికుల సౌకర్యంకోసం నిర్మింపబడుతున్న భవనాలను గురించి శ్రీ అన్నారావుగారు తెలిపారు

తిరుపతి కొండలను సౌందర్యవంతం చేయడానికి దేవస్థానం తలపెట్టిన కార్యాలను గురించికూడా ఆయన చెప్పారు.

శ్రీ అన్నారావుగారి స్వస్థలం బొబ్బిలి తన స్వంతపనిపై ఆయన యిక్కడికివచ్చి గత శనివారంనాడు తిరిగి వెళ్ళిపోయారు.

రాజీపరిష్కారానికి అకాలీల సంసిద్ధత

శిరోమణి అకాలీదళం కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ నవంబరు 21

అకాలీ ఆందోళన సమస్యా పరిష్కారానికి రక్షణశాఖ మాజీ మంత్రి సర్దార్ బలదేవసింగ్ ను మధ్యవర్తిగా అంగీకరిస్తే, పంజాబీ సుబా ఉద్యమాన్ని విరమించడానికి తాము సంసిద్ధమేనని శిరోమణి అకాలీదళ కార్యదర్శి సర్దార్ గోపాలసింగ్ క్వామీ నేడు ప్రకటించారు

పంజాబీసుబా ఆందోళన సంబంధంలో లోగడ అరెస్టయిన సర్దార్ గోపాలసింగ్ ను నిన్న పెరోల్ పై విడుదల చేశారు పంజాబుకు బయలుదేరి వెళ్ళటానికి కొద్ది గంటలముందు శ్రీ సింగ్ ఈ ప్రకటన చేశారు

బాధ్యతగలిగిన వ్యక్తిగా కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ మధ్యవర్తిత్వాన్ని ధృవీకరించాలని ఆయన అన్నారు ఇంకా ఇలా అన్నారు

"వచ్చే ఎన్నికలలో అభ్యర్థులను నామినేట్ చేసేటప్పుడు అకాలీలకు పూర్తి ప్రాతినిధ్యం యివ్వాలి. పంజాబు మంత్రివర్గంలోను కేంద్ర మంత్రివర్గంలోను అకాలీ నాయకులకు ప్రముఖ స్థానాలు యివ్వాలి.

నేను పంజాబ్ వెళ్ళి ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ ఖైరాన్ ను కలుసుకుంటాను. రోజూ అరెస్టు కావడానికి దళాలు పంపవద్దని, ఆందోళనను ఆపుజేయవలసిందనీ అకాలీదళ నాయకులతో చెబుతాను."

మధ్యవర్తిగా సూచించబడిన పార్లమెంటు సభ్యులు శ్రీ బలదేవసింగ్ ను ఈ విషయం గురించి అడుగగా తనకేమీ తెలియదన్నారు.

ఈ దశలో ఉద్యమాన్ని ఆపుజేసే హక్కు ఎవరికీలేదని అకాలీ ప్రముఖుడు సర్దార్ రత్నపాల్ సింగ్ ఒక ప్రకటన చేశారు

అకాలీఉద్యమం విరమిస్తే ఆర్డినెన్సు ఉపసంహరణ

చండీఘర్, నవంబరు 21

అకాలీలు పంజాబీ సుబాకోసం జరుపే ఆందోళనను విరమిస్తే అపరాదులను గురుద్వారాలనుండి వెడలనడిపితే ఈ ఆందోళనను నిషేధిస్తూ జూలైలో జారీచేసిన ఆర్డినెన్సును ఉపసంహరిస్తానని పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ ఖైరాన్ నేడు విధానసభలో ప్రకటించారు.

ఒక స్వతంత్ర పార్టీ సభ్యుడు, ఒక అకాలీ సభ్యుడు కలిసి సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానంపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి సమాధానం యిస్తూ పైవిధంగా అన్నారు

పవిత్రమైన దేవాలయాలలో అకాలీ ఆందోళనకారులకు చోటుయివ్వవద్దనీ, హిందువులకు సిక్కులకు మధ్య అనైక్యతను తెచ్చిపెడుతున్న వారిని నిర్దాక్షిణ్యంగా తాము శిక్షించదలచుకున్నామనీ శ్రీ ఖైరాన్ తెలియజేశారు గురుద్వారాలనుండి అకాలీలు ప్రారంభించిన మతవిద్వేష ప్రచారమూ, హింసాపూరిత ప్రసంగాల వలన ఈ ఆర్డినెన్సును ప్రకటించవలసి వచ్చిందనీ ఆయన అన్నారు.

శ్రీ ఖైరాన్ ఈ ప్రసంగం చేస్తున్నప్పుడు కాంగ్రెసు సభ్యులు పదే పదే హర్షధ్వానాలు చేశారు.

శ్రీ ఖైరాన్ తమ ప్రసంగంముగిస్తూ అకాలీ ఆందోళన చల్లారి పోయిందనీ, ఈ ఉద్యమాన్ని ఏదోవిధంగా తిరిగి లేవదీయాలన్న ఉద్దేశ్యంతోనే, అకాలీ డిక్టేటర్ శ్రీ శాంత ఫతేసింగ్ నిరాహార దీక్ష ప్రారంభించారనీ అన్నారు

తీర్మానం మూజువాణీ వోటుతో తోసివేయబడింది.

ప్రభుత్వ బిల్లు ఆమోదం

జూలైలో ప్రభుత్వం ప్రకటించిన ఆర్డినెన్సు స్థానే ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్రిమినల్ లా సవరణ బిల్లును నేడు పంజాబు విధానసభ ఆమోదించింది బిల్లుపై జరిగిన చర్చకు హోంమంత్రి శ్రీ కర్నాల్ సింగ్ సమాధానం యిస్తూ పంజాబీసుబా ఉద్యమం పూర్తిగా మతతో [illegible] ఉద్యమమన్నారు.

అంతకు ముందు జరిగిన చర్చలో అకాలీసభ్యుడు సర్దార్ స్వరూప్ మాట్లాడుతూ, ప్రత్యేకసిక్కు రాజ్యం స్థాపించటానికే పంజాబీసుబా ఉద్యమం ప్రారంభించారని విదేశీయులతో తాము చెప్పలేదనీ ఈ విషయంలో శ్రీ ఖైరాన్ ఆరోపణ పూర్తిగాఅసత్యమనీ అన్నారు

పితృహత్య

కృష్ణాజిల్లా కుందేరులో

విజయవాడ, నవంబరు 21

ఎనభైఏండ్ల వృద్ధుడు శ్రీ లక్ష్మీనారాయణరెడ్డిని హత్య చేశాడనే నేరారోపణతో ఆయన కొడుకు శ్రీ కలకోటి సోమిరెడ్డిని ఇక్కడకు 19 మైళ్ళ దూరానగల కుందేరులో గత శుక్రవారంనాడు అరెస్టుచేశారు

రెండెకరాలభూమిని గురించివచ్చిన కుటుంబ తగాదాలో లక్ష్మీనారాయణ రెడ్డిని గొడ్డలితో నరికి చంపినట్లు తెలుస్తున్నది కంకిపాడుసబిన్ స్పెక్టరు శ్రీ ధర్మరాజు కేసును దర్యాప్తు చేస్తున్నారు

భర్తచే భార్య హత్య

రాజమండ్రి, నవంబరు 22

రాజమండ్రి క్వారీలో పనిచేయు బత్తిన కృష్ణదాసు, తన భార్య కృపమ్మను (20 సంలు) గొంతుపిసికి చంపినట్లు తెలుస్తున్నది

కృపమ్మ మరో వ్యక్తితో అక్రమ సంబంధం కలిగియున్నదనీ, తాను ఎంత చెప్పినా వినలేదని అందువల్ల భర్త ఈచర్యకుపూనుకున్నట్లు తెలియుచున్నది. వీరికి ఒక కుమారుడు కూడా కలడు.

పోలీసు అధికారులు కృష్ణదాసును అరెస్టు చేసి కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేయుచున్నారు. (వి వి)

గజపతిరావు నాయుడు అరెస్టు

విజయవాడ, నవంబరు 22

కమలమ్మ హత్యకేసులో ఇటీవలనే హైకోర్టుచే యావజ్జీవశిక్ష విధింపబడిన ఎలక్ట్రికల్ ఇంజనీర్ బి గజపతిరావు నాయుడును మొన్న శనివారం నాడు పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు

సెషన్స్ జడ్జి ముందు హాజరు పెట్టడానికని గజపతిరావు నాయుడని పోలీసులు బందరు తీసుకొనివెళ్ళారు.

ఏలూరులో మశూచి వ్యాధి

ఏలూరు, నవంబరు 21

గత కొలది రోజులుగా ఏలూరు పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో మశూచి వ్యాధి ప్రబలంగా వుంది ఇప్పటికి ముగ్గురు మరణించారు. 12 మందికి వ్యాధి సోకింది.

మూడువార్డులు ప్రమాదకర స్థితిలో ఉన్నట్టు జిల్లా కలెక్టరు ప్రకటించారు. వ్యాధి ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవడానికి ఈ ఉత్తర్వు మున్సిపల్ అధికారులకు తగు అధికారం యిస్తుంది

విజయవాడలో రేయాన్ ఫ్యాక్టరీ

స్థాపనకు ప్రయివేటు వ్యక్తుల సంసిద్ధత

హైద్రాబాద్ నవంబరు 22

విజయవాడలో రేయాన్ గుజ్జు ఫ్యాక్టరీనీ, కాగితం ఫ్యాక్టరీనీ నెలకొల్పుతామనీ లైసెన్సు యివ్వమనీ కోరుతూ ప్రయివేటు వ్యక్తులనుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అభ్యర్థనలు వచ్చినట్లు నేడిక్కడ తెలియవచ్చింది

విజయవాడలో పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడానికి ప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించుకొన్నది అందువలన యీ స్కీము వివరాలను తెలియపరచవలసిందిగా ప్రయివేటు వ్యక్తులను కోరింది

తమిళనాడులో వరదబీభత్సం

ఒక్క తంజావూరుజిల్లాలోనే రెండు లక్షల ఎకరాల వరి సస్యం ముంపు

మదురై, నవంబరు 21

అధిక వర్షాల ఫలితంగా ఏర్పడిన విపరీతమైన వరదవలన తంజావూరు జిల్లాలోని నాలుగు కోస్తా తాలూకాల్లో రెండులక్షల ఎకరాల వరి సస్యాలు నీట మునిగిపోయాయి సముద్రతీరంలో ఉన్న ఉప్పుమళ్లు కూడా పూర్తిగా మునిగిపోయాయి

పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ కక్కన్ రెండు రోజులు వరద ప్రాంతాలలో పర్యటించి నేడీవిషయాన్ని తెలియజేశారు

సిర్కాలీ పట్టణం పూర్తిగా నీటిలో మునిగిందనీ అక్కడి ప్రజలను తెప్పలపై సురక్షిత స్థానాలకు చేర్చారనీ కక్కన్ తెలియజేశారు

అనేక గ్రామాలు కూడా వరద ముంపుకు గురిఅయినట్లు తెలిపారు

కొంపలు కూలిపోయి నష్టపడిన వారిలో నూటికి 80 మంది హరిజనులే నన్నారు.

ఇంతవరకు తెలిసిన సమాచారాన్ని బట్టి ఒక్క చెంగల్పట్టు జిల్లాలోనే 45 చెరువులకు గండ్లు పడ్డాయని శ్రీ కక్కన్ తెలియజేశారు

మద్రాసులో

మద్రాసులో నిన్న సంభవించిన గాలివానతో దాదాపు రెండువేల టెలిఫోన్లకు తీవ్ర అవరోధాలు సంభవించాయి చెట్లుపడిపోవడంవలన టెలిఫోన్ తీగలను తిరిగి వేయడానికికూడా ఆటంకంగా ఉన్నది ఇప్పటికి వెయ్యి టెలిఫోనులను తిరిగి నెలకొల్పారు

ఉత్తర ఆర్కాట్ జిల్లా

ఉత్తర ఆర్కాట్ జిల్లాలో అన్ని చెరువుల కట్టలు తెగిపోయాయి వేరుశెనగపైరు దెబ్బతిన్నట్టు వార్తలు వచ్చాయి ఆహారధాన్యాల ధరలు కొంచం పెరిగాయి

పొగాకుప్రతినిధి వర్గ పర్యటన వాయిదా

గుంటూరు, నవంబరు 22

రష్యా, తదితర సోషలిస్టు దేశాలకు మన పొగాకు ఎగుమతులను గురించి పరిశీలించడానికై వెళ్ళదలచిన పొగాకు ప్రతినిధివర్గం తనపర్యటనను వాయిదావేసికుందని అధికారరీత్యా తెలియవచ్చింది.

ఈ దేశాల రాయబారులను భారత ప్రభుత్వం యీ పర్యటన విషయమై ఇంకా సంప్రతించలేదనీ, అందువల్ల కార్యక్రమం ఏదీ నిశ్చయంకాలేదనీ అంటున్నారు

అయితే, పొగాకు ఎగుమతి ప్రోత్సాహక సంఘం అధ్యక్షులు రాజీనామా నిచ్చినట్లు ఇక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది ఈ పరిస్థితిలో ఒక ప్రతినిధివర్గం సోషలిస్టు దేశాలలో పర్యటించడం జరిగితే, అది వచ్చే ఏడాదిలోగాని సంభవం కాదని భావిస్తున్నారు

ఉస్మానియా పరీక్షా ఫలితాలు

(2 వ పేజీ తరువాయి)

61 Z 64 E 67 C & P 69 E
77 B 81 B 84 E, B & Z 85 B
86 B & Z 87 E 91 E 92
B & Z 95 E 97 E & Z 100 E
101 E 102 B & C 105 E
106 E & B 107 C 108 B
111 SL 114 B & Z 115 E
117 E 132 E 135 C 136 SL
138 E 141 E 142 E 143 SL
147 SL 148 SL 151 SL
155 E. 159 E 164 E 167 E
168 E 169 Z 170 E 173 E
174 E 178 SL, B & Z 179 E
184 E 187 E 190 E 193 E
195 E 199 B 201 E & Z
202 B 203 E 207 E 210 E
212 E 213 E. 2 0 E 221 E
223 E. 224 E. 231 E 234 E
239 SL 240 E 247 E 248 E
252 E 257 E 259 C. 262 E
263 E, B & Z 269 E 270 E
272 M 273 M 275 C 276 M
278 E

ఈ క్రిందివారు ఆయా నెంబర్ల ఎదుట చూపిన సబ్జక్టులలో పాసైనారు.

294 B 295 B 297 D
302 B 314 C 315 C 316 B
3 8 B & D 319 B 325 B
327 B 328 B & D 332 B
333 A 336 C 339 B 340 C
341 B 342 B 354 D 358 D
363 B 368 B & D 369 C
375 D 376 A 377 B 384 A
& B 389 C 392 B 394 B
395 A & B 409 B 420 B & D
4 0 D 435 C 436 B 438
A & B 443 B 448 C 449 B
450 D 456 D 457 B 459 D
460 A & C 462 C 467 B
470 A 475 B 478 B 482 A
493 C 498 B 503 C 505 C
508 C 509 D 512 A & C
514 B 515 B 519 A & D.
520 B 521 C. 525 B 529
C & D 534 C 538 C 539 C
543 C 545 A & C 549 C
550 C 552 D 553 B 559 B
568 A & B 570 B & D.
571 D.

బి కాం మొదటి పరీక్ష

ఇంగ్లీషు, రెండవభాష

రెండవశ్రేణి . 8178 8382 8340

ప్యాస్ 8051 66 94 8109
71 8234 47 48 61 67 69 70 78 79
80 83 8330 34 37 42 43 44 46 49
54 55 57 59 62 64 66 68 80 81 82
8384

ఇంగ్లీషులో మాత్రమే

8050 52 56 58 60 69 74 76 77
86 89 92 97 8101 06 08 13 15 17
19 21 22 26 34 37 40 47 48 49 52
53 55 56 57 60 61 63 65 67 69 70
72 75 77 79 80 84 87 88 89 91 93
94 96 98 8201 05 06 09 14 15 16
17 18 21 22 24 25 26 27 29 31 32
35 36 37 40 41 44 46 51 52 54 55
57 71 72 81 84 85 86 87 89 92 99
8301 08 10 16 17 18 21 23 24 26

రెండో భాషలో మాత్రం

8070 71 73 81 93 8104 05 07 23
33 43 45 81 85 92 8210 19 33 48
50 61 62 77 82 97 98 8322 33 36
39 45 47 53 54 56 58 61 63 65 67
70 73 74 75 76 77 78 79 83 86 89
90 91

ఎ, బి - గ్రూపులలో -

8097 8102 14 20 28 36 8229 35
51 57 67 69 8312 14 20 22 23 26
40 42 49 57 61 62 64 73 82 84

గ్రూపు ఎ లో - 8053 67 68 69
84 88 96 8110 12 14 19 21 27 29

[మిగతా 8 వ పేజీలో]

మదనపల్లె సమీపంలో బస్సుప్రయాణీకుని హత్య

హైద్రాబాద్, నవంబరు 21

చిత్తూరుజిల్లా మదనపల్లి సమీపంలో కలిచర్లవద్ద అయిదుగురు వ్యక్తులు బాకులు చేతపట్టుకొని ప్రయాణీకుల బస్ ను ఆపి అందులోఉన్న ఒక ప్రయాణీకుని బైటకులాగి పొడిచి చంపారు గత గురువారంనాడు యీ దారుణ హత్య జరిగింది.

బాకులతో పొడుస్తున్నప్పుడు అడ్డగించడానికి వెళ్ళిన మరో ప్రయాణీకునికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

మిడతలదండు దాడి. శాసనసభ వాయిదా

భువనేశ్వర్, నవంబరు 21

భువనేశ్వరం దిక్కుగా తరలివస్తున్న మిడతల దండును సభ్యులు చూడడానికి వీలుగా ఒరిస్సా శాసనసభ కార్యకలాపాలను నేటి మధ్యాహ్నం అయిదు నిముషాలపాటు వాయిదా వేశారు

కానీ, శాసనసభ ప్రాంతంమీదుగా ఆ దండు పయనింపలేదు రాజధాని సమీపంలో ఉన్న ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రం వైపుగా దండు దాంటిపోయినట్లు తరువాత తెలిసింది.

బక్రీద్ పండుగకు పూర్తిసెలవు యివ్వాలి

జమాయత్ అభ్యర్థన

హైద్రాబాద్, నవంబరు 20

ముస్లిములకు అమూల్యమైన రెండు పండుగలలో ఒకటైన బక్రీద్ ను పాక్షికమైన సెలవుగాకాకుండా పూర్తి సెలవుగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ జమాయత్ ఉల్-ఉలేమా కార్యదర్శి శ్రీ అబుయూసఫ్ నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి
మచిలీపట్నం
ఎ ఎం ఐ ఇ నవంబరు కోర్సులు

కేంద్రప్రభుత్వముచే బి ఇ, డిగ్రీకు సమానముగా గుర్తింపబడిన ఎ ఎం ఐ ఇ స్టూడెంట్ షిప్ సెక్షన్ ఎ బి పరీక్షలకు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, రేడియో, కెమికల్ శాఖలలో పి యు సి, ఇంటర్, బి. ఏ, బి యస్ సి లకు ఇరవై ఐదుమంది ఇంజనీర్లచే ఎప్రెంటిస్ షిప్, ప్రాక్టికల్, వర్కుషాప్, లేబరేటరి ట్రైనింగులతో సహా శ్రేష్టమైన శిక్షణ ఇవ్వబడుచున్న కాలేజి భారతదేశమంతటిలో ఇది ఒక్కటే ప్రాస్పెక్టసు, అప్లికేషన్ ఫారం ఒకరూపాయి

ఎస్ టి జ్ఞానప్రకాశం, ఎం ఇ, ఎ ఎం ఐ ఇ ప్రిన్సిపాల్


నాణ్యమైన

బండ్ సా బ్లేడులు
అత్యుత్తమమైన విదేశ ఉక్కునుండి ఎన్నో సంవత్సరాల అనుభవమున్న నిపుణులచే తయారు చేయబడినవి
తయారు చేయువారు
గుప్తా ట్రేడింగ్ కో., ఓర్గానగర్, గ్వాలియర్

మిండిఫ్
పుష్టిగా ఉండే కోడి పిల్లలకు, పెద్ద గుడ్లులకు
మిండిఫ్ ఖనిజ సంబంధమగు క్రొత్త ఆదనపుఆహారము కోళ్ల త్వరగా పెరుగుటకు, ఎక్కువ గుడ్లులు పొందుటకు అవసరమైన కేల్షియము, ఫాస్పరస్, మేంగనీస్ మరియు యితర ఖనిజ పదార్థములు దీనిలోగలవు
ఆరోగ్య కరమైన కోడి పిల్లలు కావాలన్నా, ఎక్కువ గుడ్లులు కావాలన్నా ..మిండిఫ్ రెండింటికీ ముఖ్యమైనది.
ఇది 'బూట్స్'వారి తయారు
Boots
అన్ని దుకాణములలోను, మందుల షాపులలోను లభించును.
NATIONAL BM 160 TEL

దానిని కొరకకండి మీకెంతో ఇష్టమగును

ప్రపంచమందలి శ్రేష్టమైన కొకొవీన్సు, పాలు మరియు అతి సన్నని రేణువులుగా గుండ చేయబడిన కండ చక్కెరతో ఆకర్షణీయ సువాసన గాను, పరిపక్వ రుచిగాను తయారు చేయబడినవి అది నోట్లో వేసుకోగానే కరిగిపోవును మరియు మీకు అధిక పుష్టిదాయకమైనది
సాతే చాకొలెట్లు
సాతె బిస్కట్ అండ్ చాకొలెట్ కం. లి., పూనా-2
Heros'-121 TEL

సంపాదకవర్గం : మోటూరు హనుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు, విజయవాడ -2